ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM
11-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 39, పేజీలు : 10+4 వెల : 6.50

మూడోసారి చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్
హెచ్3 ఎన్2 వైరస్‌తో ఇద్దరు మృతి
5లో

# ఎపి ఆర్థికవృద్ధిరేటు అధికం

## ఎస్‌ఎల్‌బిసి సమావేశంలో సిఎం జగన్

### వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యసాధనా అధికమే

### విద్యా, గృహరుణాలు మరింతగా ఇవ్వాలని బ్యాంకులను కోరిన సిఎం


శుక్రవారం ఎస్‌ఎల్‌బిసి చైర్మన్ ఎ.మణిమేకలై తదితరులు సిఎం జగన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాంకింగ్ వ్యవస్థ అద్భుత విజయాలను సాధిస్తోందని, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సబంధించి మొదటి తొమ్మిది నెలల్లోనే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలకు మించి సాధించిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఇది 124.69శాతంగా ఉందని చెప్పడానికి సంతోషకరంగా ఉందన్నారు.ప్రభుత్వం చురుకైన విధానాల వలన గత ఆర్థిక సంవత్సరం రాష్ట్రం 11,43శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటును సాధించిందన్నారు.ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా అధిక వృద్ధి రేటు సాధించామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ లక్ష్యాలను అధిగమస్తామన్నారు. విద్యా, గృహ నిర్మాణాలకు బ్యాంకర్లు మరింత అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన శుక్రవారం ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో రాష్ట్రస్థాయి బ్యాంకుల సమావేశం (ఎస్ ఎల్‌బీసీ)222 జరిగింది.ఈ సమావేశంలో ఎస్ ఎల్‌బీసీ గత ఏడాది ఎంతమేర రుణ ప్రణా ళిక లక్ష్యాలను చేరుకున్నట్లు తెలిపింది. ప్రాథమిక రంగానికి ఇవాల్సిన రుణాలన్ని దాదాపు ఇచ్చామని తెలిపింది.మిగిలిన రంగాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల కన్నా ఎక్కువ రుణాలను ఇచ్చామని వెల్లడి చేసారు. ప్రాథమిక రంగానికి 2022-2రుణ ప్రణాళికలక్ష్యం రూ. 2,35, 680 కోట్లు ఇచ్చిన రుణాలు రూ. 2,34,442 కోట్లు అని తెలిపింది.99.47శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని ఎస్‌ఎల్‌బీసీ తెలిపింది. వ్యవసాయరంగానికి రుణాల లక్ష్యం రూ.1,64,740 కోట్లు నిర్దేశించినట్లు ఎస్‌ఎల్‌బీసీ తెలిపింది. అంతకన్నా ఎక్కువగా రూ.1,72,225 కోట్లు ఇచ్చామని ఎస్‌ఎల్‌బీసీ తెలిపింది. అంటే 104.54 శాతం చేరుకున్నామని ఎస్‌ఎల్‌బీసీ వివరించింది. ఎంఎస్‌ఎంఈ రంగానికి రుణాలు లక్ష్యం రూ.50,100 కోట్లు నిర్దేశించామన్నారు. అంతకన్నా ఎక్కువగా 5,149 కోట్లు ఇచ్చామని ఎస్ ఎల్‌బీసీ వెల్లడించింది. ప్రాథమికేతర రంగానికి రూ.83,800కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్య నిర్దేశితమని ఎస్‌ఎల్‌బీసీ తెలిపింది.దాదాపు రెట్టింపు స్థాయిలో రూ.1,63,903 కోట్లు అంటే 195.59శాతం మేర రుణాలు ఇచ్చామని ఎస్ ఎల్‌బీసీ సమావేశంలో స్పష్టం చేసింది. ఎస్ ఎల్ బీసీలో సీఎం జగన్ మాట్లాడుతూ కొన్ని రంగాలకు సంబంధించి పనితీరు చాలా ప్రశంసనీయంగా ఉందన్నారు. అయినప్పటికి >>2

# నిందితుడు భాస్కర్ రిమాండ్‌కు తిరస్కృతి

## స్కిల్‌డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలకపరిణామం

### సిఐడి పిటిషన్‌కు కోర్టు నిరాకరణ

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసుల్లో కీలక నిందితునిగా ఉన్న జీవీఎస్ భాస్కర్‌ను సీఐడీ ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాలో అరెస్ట్ చేసింది. ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడ సీఐడి కోర్టు తీసుకుని వచ్చారు.కోర్టు ఆయనకు రిమాండ్ పంపేందుకు నిరాకరించింది. ఆ మేరకు సిఐడి దాఖలు చేసిన పిటిషన్ కోర్టు తిరస్కరించింది.భాస్కర్‌ను సీఐడీ అధికారులు విచారించాలనుకుంటే 41-ఏ సీఆర్పీసీ ప్రకారం చేయవచ్చునని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఆ ఆదేశాలపై ఏపీ హైకోర్టును సీఐడీ ఆశ్రయించింది.హైకోర్టులో లంచమోషన్ పిటిషన్ వేసింది.ఈ పిటిషన్‌ను విచారణకు హైకోర్టు అనుమతించింది.సీమెన్ ఇండ స్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జీవీఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడీ అదుపులోకి తీసుకుంది.అనంతరం ఆయన్ని కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వచ్చారు.నిబంధనలను అనుసరించి విజయవాడలోని సీఐడీ కోర్టులో ఆయనను హాజరు పరిచారు. జీవీఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8మందిని సిఐడీ అరెస్ట్ చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజా ధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణలున్నాయి. ఈ స్కామ్‌లో జీవీఎస్ భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సీఐడీ దర్యాప్తులో వెల్లడించింది. టీడీపీ ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా >>2

# వైఎస్సార్సీ హయాంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

## మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తాం

### బహిరంగసభలో నారా లోకేష్

**మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువుగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. శుక్రవారం మదనపల్లె సమీపంలోని టికెఎం వెంచర్‌లో జరిగిన బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఏ పథం ప్రారంభించిన అందులో ఎక్కువ అవి నీతే ఉంటుందన్నారు. చంద్రబాబు పాలనలో సన్‌రైజ్ ఏపిగా ఉంటే జగన్ పాలనలో ఫినిష్ ఆంధ్రాగా ఉంటుందన్నారు. ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని, రాష్ట్రం లోనే టమోటా వ్యాపార లావాదేవీలకు పేరుపొందిన మార్కెట్‌యార్డును దత్తత తీసుకొని రైతులను అన్ని విధాల ఆదుకొంటామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నాలుగు నియోజకవర్గాలను కలిపి మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామన్నారు. ఎంతో పవిత్రభూమిగా పేరుపొందిన మదనపల్లె స్వాతంత్ర్య ఉద్యమాలకు పుట్టిన గడ్డ అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మగాంధీ మదనపల్లెకు వచ్చినపుడు భారీగా విరాళాలు ఇచ్చి గొప్ప మనసును చాటుకొన్నా రన్నారు. బ్రిటీష్‌వాళ్ళను తరిమికట్టేలా బిటి కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారన్నారు. జాతీయ గీతమైన జనగణమనను విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఇదే మదనపల్లెలోని బెంగాళి నుంచి ఆంగ్లంలోకి అనువధించారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం మదనపల్లెను నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత ప్రజలను అవమానపరుస్తున్నారన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, మంత్రి ఉండికూడా పట్టణానికి అన్యాయం చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఇసుక, మట్టి, భూకబ్జాలు, అక్రమ క్వారీల పేరుతో వేల కోట్లు దోచుకొంటున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే వక్ఫ్‌బోర్డు ఆస్థులకు సంబంధించి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాల్లో ఎంపి, ఎమ్మెల్యే, మంత్రులు భాగస్వామ్యం అని తెలిపారు. బాహుదా ప్రాజెక్టు నుంచి రోజుకు 100ట్రిప్పర్లు అక్రమంగా తరలిస్తూ లక్షలాదిరుపాయలు దండుకొంటున్నారన్నారు. బిల్డప్ బాయ్‌గా జగన్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అన్ని కొనసాగిస్తామన్నారు. వైకాపా పాలనలో ఎస్‌సి, ఎస్‌టిలతో పాటు మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. వైకాపా దాడులు అరికట్టాలంటే టిడిపిని ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైకాపా అరాచకాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో ఆడుకొం >>2


శుక్రవారం మదనపల్లెలో జరిగిన సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

# ఆందోళనలు కొనసాగిస్తాం

## షెడ్యూల్‌ను సిఎస్‌కు అందజేసిన ఉద్యోగ సంఘం నేతలు

**సచివాలయం, మార్చి 10, ప్రభాతవార్త:** ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటి అధ్యర్యంలో ఉద్యోగుల ఆందోళనా కార్యక్రమాల షెడ్యూల్‌ను సిఎస్‌కి సియస్ క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లు ఆ సంఘనాయకులు బొప్పరాజు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఏపిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,రిటైర్డు, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యధోరణికి నిరసనగా ఉద్యోగుల నుండి వస్తున్న వత్తిడి మేరకు దశల వారిగా ఆందోళనా కార్యక్రమాలను కొనసాగించాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్న విషయం తెలసిందేనన్నారు. రెండు సంవత్సరాలుగా ఉద్యోగులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడం, ఉద్యోగులకు చట్ట ప్రకారం చెల్లించాల్సిన అన్నీ రకాల ఆరియర్సు, లీవ్ ఎన్ క్యాష్మెంట్లు, మెడికల్ రీయింబర్స్ మెంటు బిల్లులు, డిఏ బకాయిలు, కొత్తగా ఇవ్వాల్సిన డిఏలు తదితర ఆర్థికపరమైన అంశాలతో పాటు ప్రభుత్వమే హామీ ఇచ్చిన >>2

# పోలీసు వలలో హవాలా దోపిడీ ముఠా

### భారీగా డబ్బును పక్కా ప్లాన్‌తో దోపిడి చేసిన కేరళ ముఠాను పట్టుకున్న అనంత పోలీసులు

### మధ్యప్రదేశ్ తుపాకుల ముఠా, నైజీరియన్ ముఠాలకు చెక్ పెట్టిన అనంత పోలీసులు

### ఆపరేషన్ అనంతతో శ్రీధరన్ ముఠాలోని నలుగురి అరెస్టు

### రూ.1.89 కోట్ల నగదు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న డబ్బును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం క్రైం, మార్చి 10 ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో మధ్యప్రదేశ్‌కు చెందిన తుపాకుల ముఠాలు, బెంగళూరు రౌడీషీటర్ల అరాచకాలు/అక్రమాల గుట్టు రట్టు తర్వాత నైజీరియన్ డ్రగ్స్ ముఠా ఆగడాలు పసిగట్టాక నటోరియస్ శ్రీధరన్ గ్యాంగుపైఆపరేషన్ అనంత చేపట్టి చాకచక్యంగా హవాలా సొమ్మును దోపిడి చేసిన కేరళ ముఠాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వారినుంచి రూ.1.89కోట్లనగదు, 2 కార్లు, 5మొబై >>2

# 13 దాకా అవినాష్‌ను అరెస్టు చేయొద్దు

## సిబిఐకి హైకోర్టు ఆదేశం




**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ తనను అకారణంగా వేధిస్తోందని కడప ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన అత్యవసర పిటిషన్ శుక్రవారం నాడు విచారణకు వచ్చింది. దీనిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అవినాష్ రెడ్డిని సోమవారం వరకు అరెస్టు చేయవద్దని సిబిఐని హైకోర్టు ఆదేశించింది. అంతకుముందు అవినాష్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పలు సిబిఐ గురించి పలు ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి విచారణలో భాగంగా తనపై సిబిఐ తీవ్రమైన చర్యలు తీసుకోకుండా చూడాలని అవినాష్ రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. ఓవైపు ఈ కేసుకు సంబంధించి అవినాష్‌రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణలో వుండగానే దీనిపై హైకోర్టులో విచారణ సాగింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి తరపున ఆయన న్యాయవాది వాదించారు. సిబిఐ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తన క్లయింట్ సమాధానాలు ఇచ్చారని, విచారణకు పూర్తిగా సహకరిస్తూనే వున్నారని తెలిపారు. అయితే విచారణలో భాగంగా అవినాష్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలాన్ని సిబిఐ యధాతథంగా నమోదు చేస్తు ందనే నమ్మకం లేదని న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ తరపున వాదించిన న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించి వీడియో రికార్డింగ్ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఎలాంటి అపనమ్మ >>2

వివేకా హత్య ఆస్తుల కోసమే
సిబిఐ విచారణ సవ్యంగా సాగడంలేదు: అవినాష్
6లో



VIJAYAWADA: VARUN MOTORS: 9885701729, MITHRA AUTO AGENCY: 8886063544 | ENIKEPADU: VARUN MOTORS: 9885104222 | KANURU: SANTOSH AUTO: 7799787944, 7799787956, 7799787967 | ELURU: NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | BHIMAVARAM: NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | GUNTUR: JAYALAKSHMI AUTOMOTIVES: 9500164999 | NELLORE: BHARGAVI AUTOMOBILES: 9248788999, VISHNU CARS: 7995088876 | ONGOLE: JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | ANDHRA PRABHA COLONY: MITHRA AUTO AGENCY: 7337540033.



శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్‌హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్

# భారతీయుల భద్రతకు ఆస్ట్రేలియా ప్రధాని హామీ

## ఆలయాలపై జరిగిన దాడులను ప్రస్తావించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 10:** ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రతపై ఆ దేశ ప్రధాని ఆంటోనీ అల్బనీస్ తనకు హామీ ఇచ్చారని ప్రధాని మోడీ తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియాలోని హిందూ ఆలయాలపై జరిగిన దాడుల విషయం ఇద్దరి మధ్యా జరిగిన చర్చల్లో ప్రస్తావనకొచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఇద్దరు ప్రధానులు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఆస్ట్రేలియాలో దేవాలయాలపై దాడులకు సంబంధించిన నివేదికలు చూశాను. ఆ అంశాన్ని ఆస్ట్రేలియా ప్రధానికి తెలియజేశాను. ఆయన ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని మాట ఇచ్చారు' అని తెలిపారు. గతవారం బ్రిస్బేన్‌లోని హిందూ ఆలయం శ్రీలక్ష్మీ నారాయణ్ ఆలయంపై ఖలిస్థాన్ మద్దతుదారులు దాడి చేశారు. ఆస్ట్రేలియాలో గత రెండు నెలల్లో హిందూ ఆలయాలపై జరిగిన దాడుల్లో ఇది నాలుగోది. అలాగే ఇరు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక అంశాలపైనా ఇరువురు ప్రధానులు చర్చించారు. 'భారత్,ఆస్ట్రేలియా క్వాడ్‌లో సభ్యదేశాలు. ఈ యేడాది మేలో జరగనున్న సమావేశం కోసం ఆస్ట్రేలియా ప్రధాని నన్ను ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే జి 20 సమావేశానికి హాజరు కావాలని ఆయనను ఆహ్వానించాను' అని ప్రధాని మోడీ తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగం, ఖనిజ తవ్వకాలులాంటి అంశాల్లో సంబంధాలు మెరుగుపరచుకోవడం లక్ష్యంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక పరిస్థితులపై నేతలు సమీక్ష జరిపారు. గురువారం ఇరువురు ప్రధానులు బోర్డర్..గావస్కర్ సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్‌లో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌ని తిలకించారు. 75 యేళ్ల ఇండో..ఆస్ట్రేలియా మైత్రి సంబరాల్లో భాగంగా మోడీ, అల్బనీస్ స్టేడియానికి వెళ్లారు.

# రిమాండ్‌కు తిరస్కృతి

≫ వ్యవహారించినట్లు అభియోగం.సీమెన్స్ ఇం డియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మక్కై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరో పణలున్నాయి. అయితే జీవీఎస్ భాస్కర్‌ను రిమాండ్‌కు పంపాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ సీఐడీ కోర్టు అంగీకరించలేదు.ఆయనను 41-ఏ సీఆర్పీసీ ప్రకారం నోటీసులు ఇచ్చి విచా రించాలని కోరింది. ప్రస్తుతం సిఐడీ కోర్టు ఆదేశాలపై సిఐడీ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన లంచమోషన్ పిటిషన్‌ను న్యాయస్థానం స్వీక రించింది.కేసు విచారణకు అనుమతించింది.

# ఎపి ఆర్థికవృద్ధిరేటు అధికం

≫ కొన్ని రంగాలకు సంబందించి గమనించిన అంశాలను బ్యాంకింగ్ రంగం దృష్టికి తీసుకువ స్తున్నానన్నారు. విద్య,గృహ నిర్మాణ రంగాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాల స్థాయి కన్నా రుణాలు తక్కువగా ఉన్నాయన్నారు. విద్యారంగానికి కేవలం 42,91శాతం, గృహ నిర్మాణ రంగానికి 33.58శాతం మాత్రమే రుణాలు ఇచ్చాయన్నారు. సామాజిక - ఆర్థిక ప్రగతిలో ఈ రెండు రంగాలు అత్యంత కీలకమన్నారు.బ్యాంకింగ్ రంగాలు విద్య,గృహ నిర్మాణం రంగాల పట్ల మరింత సానుకూల దృక్పథంతో,అనుకూల కార్యచరణత ముందడుగు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు.30.75 లక్షల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసామన్నారు. ప్రభుత్వమే ఈ ఇళ్ళ స్థలాలు సేకరించి, లబ్దిదారులకు ఉచితంగా పంపిణీ చేసిందన్నారు.ఈ ఏప్రిల్ నెలలో మరో 3లక్షల ఇళ్ళను నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వీటితో కలిపి మొత్తం 25లక్షల ఇళ్ళు నిర్మించబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందిస్తోందన్నారు.సిమెంటు, స్టీలు రాయితీ ధరలకు అందిస్తోందన్నారు. వీటికి అదనంగా ఇళ్ళ నిర్మాణ లబ్దిదారులకు రూ.35వేలు రుణం,3శాతం వడ్డీతో అందించాలని బ్యాంకులతో చర్చిచామన్నారు.గృహనిర్మాణ రంగంలో బ్యాంకులు మరింత ఊతం ఇవ్వాల న్నారు. వ్యవసాయ రంగా నికి వస్తే స్వల్పకాలిక పంట రుణాల విషయంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చూస్తే కేవలం 83.36శాతం మాత్రమే చేరుకున్నామన్నారు. ఎస్‌ఎల్‌బీసీ దీనికి సంబంధించిన కారణాలపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ కోరారు.ఇక కౌలు రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకింగ్ రంగం బాగా సహకరిం చాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలకన్నా చాలా తక్కువగా 49.37శాతం మాత్రమే రుణాలను ఇచ్చా రన్నారు.1,63,811 మంది కౌలు రైతులకు మాత్రమే వారి ఖాతాలకు క్రెడిట్ పొడిగించారన్నారు. కౌలు రైతులకు బ్యాంకులు మరింత బాసట నిలవాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ విషయంలో బ్యాంకర్లు పునర్ పరిశీలన చేయాలన్నారు.

మహిళలు దాచుకున్న డబ్బుపై నాలుగు శాతం వడ్డీని ఇస్తూ వారికి ఇచ్చే రుణాలపై అధిక వడ్డీలు సరికాదన్నారు.తక్కువ వడ్డీకి వారికి రుణాలు ఇవ్వాలన్నారు.వీరి పట్ల బ్యాంకులు ఉదారతతో ఉండాలన్నారు. సున్నా వడ్డీ,చేయూత,ఆసరా వంటి పథకాల వల్ల నేడు ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సంఘాల మహిళలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు. చిరు వ్యాపారులు సాంప్రదాయ చేతి వృత్తుల వారి అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రూ.10,000 చొప్పున రుణాలను అందిస్తూ,వీటిపై వడ్డీ బారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు.ఇప్పటి వరకు 25 లక్షల మంది రుణాలు పొందారన్నారు. వీరికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకింగ్ రంగం కుడా చక్కటి ఉత్సా హాన్ని ప్రదర్శించిందన్నారు.ఈ ఏడాది కుడా బ్యాంకర్లు అదే ఉత్సాహాన్ని కొనసాగించాలని కోరారు. జగనన్న తోడు తదుపరి దశను 2023 జూలైలో ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధమ వుతుందన్నారు.

రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం,దృఢమైన మౌలిక సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన మానవశక్తి, స్వాభావిక సహజ ప్రయోజనాల కారణంగా ఈ నెల 3,4 తేదిల్లో విశాఖ పట్టణంలో గ్లోబల్ ఇన్వస్టర్ సమ్మిట్ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించిందన్నారు.

ఈ సదస్సు వేదికగా రాష్ట్రంలో పెట్టుబడులకు తమ కృత నిశ్చయాన్ని వ్యక్తం చేసారు.352 ఎంవోయులు ఈ సదస్సులో కుదిరాయన్నారు. రూ.13,05,663 కోట్లు పెట్టుబడులు, 6,03,2234 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఎలాంటి అవంతరాలు లేకుండా ఈ పెట్టుబడులు పెట్టేందుకు రుణాలు లభ్యత అనేది చాలా ముఖ్యమన్నారు. అలాగే అనుబంధ యూనిట్లుకు అవసరమైన మద్దతుకు కుడా బ్యాంకింగ్ రంగం అందిస్తుందన్నారు.దీనికి సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు వస్తున్న పరి శ్రమలు తదితర అంశాలకు సంబంధించి సమాచారాన్ని బ్యాంకులకు అందిస్తారన్నారు.ఈ సమాచారం ఆదారంగా వారికి క్రెడిట్ సౌకర్యాన్ని కల్పించేం దుకు బ్యాంకులు ముందుకు రావాలన్నారు. ఎస్ఎల్‌బీసీ చర్చించుకున్న అంశాలన్ని లాజికల్ ఎండ్‌కు రావాలన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, గ్రామవార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, పురపాలక పట్టణాభివృద్ది స్పెషల్ సీఎస్ యర్రా శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏ,ఎండీ ఇంతియాజ్,ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, వ్యవసాయశాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఏపీఐఐసీ వీసీ అండ్ఎండీ జి.సృజన,ఇతర ఉన్నతాధికారులు, ఎస్ ఎల్‌బీసీ చైర్మన్ ఏ.మణిమేకలై,ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నవనీత్‌కుమార్, నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్, డీజీఎం ఏపీ, వికాస్ .జైస్వాల్ పలువురు బ్యాంకర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమా వేశంలో ఎస్ఎల్‌బీసీ చైర్మన్ ,యూనియన్ బ్యాంకు ఎండీ, సీఈవో ఏ.మణిమేకలై సీఎం జగన్‌ను సత్కరించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో హెల్త్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఆందోళనలు కొనసాగిస్తాం

≫ సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపుదల తదితర ఆర్థికేతర అంశాలు పరిష్కరించేలా చూడనందున ఈ ఉద్యమ కార్యచరణను కొనసాగిస్తు న్నామన్నారు. ఏపిజెఏసి అమరావతి అధ్వర్యంలో మార్చి 9 వ తేదీన నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసనలు, 17 మరియు 20 తేదీలలో ఉద్యమానికి మద్దతు కోరుతూ అన్నీ ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమాలు, 21 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఉద్యోగులు వర్కుటూరూల్, 27 వ తేదీన కారుణ్య నియామకాలు పొందని కుటుంబాల ఇండ్ల సందర్శన తదితర ఆందోళనా కార్యక్రమాలు గూర్చి ఈ నెల 9న జరిగిన రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న ఆందోళన కార్యక్రమాల షెడ్యూల్ నోటీసును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజయవాడలోని వారి క్యాంపు కార్యా లయంలో శుక్రవారం అందజేశామని ఏపిజెఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోషియట్ చైర్మన్ ఫణిపేర్రాజు, కోశాధికారి వి.వి. మురళీకృష్ణ నాయుడు, బి.కిషోర్ కుమార్, వి.అర్లయ్య, ఏ.సాంబశివరావు, యస్.మల్లీశ్వరరావు, బి. జగదీష్ తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.

# స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

≫ టున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సంపూర్ణ మద్యపానం చేస్తామని చెప్పిన జగన్ దాని ఊసే ఎత్తడం లేదన్నారు. అనంతరం లోకేష్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మార్పూరి సుధాకర్‌నాయుడు, డిఆర్ తులసీప్రసాద్, ఎస్‌ఎ.మస్తాన్, భవానిప్రసాద్, మోడెం సిద్దప్ప, ఎస్‌ఎం.రఫి, మాజీ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరెస్టు చేయొద్దు

≫ కానికి తావులేదని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకున్న హైకోర్టు అవినాష్ రెడ్డి విచారణ ఏ దశలో వుందో తెలపాలని ఆదేశించిం ది. ఈ కేసుకు సంబంధించి పూర్తి ఫైల్‌ను సోమవారం తమకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై స్పం దించిన సిబిఐ తరపు న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబం ధించిన ఆడియో, వీడియో రికార్డింగ్ హార్డ్ డిస్క్, కేసు ఫైల్ ఇప్పుడే ఇచ్చేందుకు సిద్దంగా వున్నామని తెలిపారు. అవినాష్ రెడ్డికి సిఆర్‌పిసి 160 కింద నోటీసు ఇచ్చామని, అవసరం అ యితే అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని అదు పులోకి తీసుకునే అవకాశం వుందని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు. దీనిపై స్పందించిన న్యాయ మూర్తి అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించిన వివరాలన్నీ సోమవారం నాడు సీల్డ్ కవర్‌లో తమకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. అప్పటి వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయరాదని ఆయన ఆదేశించారు.

**వివేకా హత్య కేసు విచారణ మార్చి 31కి వాయిదా**

ఇదిలావుండగా వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై విచారణ జరుపుతున్న హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టు శుక్రవారం నాడు మరోసారి విచారించింది. ఈ సందర్భంగా ఈ కేసులో నిందితులుగా జుడిషియల్ కస్టడీలో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితో పాటు బెయిలుపై వున్న గంగి రెడ్డి, దస్తగిరిలు హాజరయ్యారు. నిందితులను బందోబస్తు మధ్య పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. అనంతరం చంచల్‌గూడ జైల్లో రి మాండులో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలను జైలుకు తరలించారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:10/03/23

| DAY - SINGAM SERIES Dr No:177 | DAY - KUIL SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 253427 | 1st Prize Rs.100000/- 125286 |
| 2nd Prize Rs.7000/- 64287 | 2nd Prize Rs.7000/- 94805 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02548 06829 11396 14914 25793 | 02562 13671 29224 37755 53545 |
| 31117 77198 81532 85380 90131 | 58422 78141 78940 79630 95320 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0403 1334 1948 2992 3185 4385 4431 | 1456 1689 2043 3960 4597 4703 5061 |
| 5389 5709 9845 | 5278 5824 6389 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0088 1021 1987 3970 4789 4883 7498 | 0010 1620 2564 2926 3088 3235 3609 |
| 7681 8007 8757 | 4753 9215 9953 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 1751 2957 4240 6116 7907 9030 | 0071 1132 2419 4039 5980 8088 9151 |
| 0142 1765 2961 4466 6158 7944 9168 | 0214 1356 2477 4065 6068 8137 9248 |
| 0427 1782 3426 4538 6391 7952 9228 | 0362 1417 2549 4413 6485 8221 9275 |
| 0458 1866 3556 4571 6534 8193 9301 | 0443 1427 2617 4524 6535 8319 9306 |
| 0579 2004 3610 4594 6648 8414 9306 | 0475 1745 2656 4582 6546 8514 9394 |
| 0583 2014 3652 4607 6826 8418 9323 | 0476 1753 2697 4644 6623 8579 9517 |
| 0932 2215 3738 4619 6905 8452 9605 | 0547 1863 2911 4698 6631 8633 9676 |
| 0948 2338 3769 4699 6946 8569 9757 | 0752 1864 2912 4817 7067 8732 9748 |
| 0989 2439 3798 5247 6963 8585 9919 | 0771 1933 2942 4927 7305 8769 9804 |
| 1186 2542 3807 5398 7219 8698 9974 | 0822 2056 2992 4967 7447 8852 9834 |
| 1295 2573 4030 5534 7309 8818 | 0838 2137 3060 5201 7523 8885 |
| 1393 2843 4037 5944 7526 8864 | 0842 2193 3261 5243 7832 8921 |
| 1465 2875 4166 5984 7583 8931 | 0890 2204 3547 5473 7923 8982 |
| 1569 2883 4169 6001 7701 9003 | 0896 2341 3722 5812 7957 9004 |
| 1708 2888 4196 6084 7804 9004 | 0931 2388 3833 5847 8087 9010 |

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:10/03/23

| DAY - ROSA SERIES Dr No:177 | DAY - DEAR SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.100000/- 367149 | 1st Prize Rs.100000/- 776465 |
| 2nd Prize Rs.7000/- 17216 | 2nd Prize Rs.7000/- 62586 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00356 39359 43888 60119 62984 | 03897 09157 40546 40928 61478 |
| 66251 75691 79017 92186 97907 | 84193 90004 93338 97004 98005 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0540 0627 0687 1401 1967 3477 3884 | 0292 1088 1281 1614 1674 2320 4424 |
| 6679 6953 8423 | 4468 8823 9536 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0463 2208 2651 4096 4852 5960 6821 | 1747 2391 3632 5018 5690 5940 6203 |
| 8922 9423 9932 | 6692 7856 8631 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1825 2957 4801 6312 7497 9369 | 0026 1037 2610 3933 6154 7574 9353 |
| 0122 1838 2978 5152 6314 7528 9438 | 0232 1155 2678 4058 6307 7583 9417 |
| 0458 1878 3005 5223 6324 7651 9471 | 0298 1181 2764 4103 6320 7776 9422 |
| 0565 1928 3090 5242 6345 7878 9475 | 0307 1208 3134 4259 6377 7807 9439 |
| 0812 1957 3120 5258 6371 8494 9580 | 0319 1365 3140 4351 6518 7836 9597 |
| 0817 1973 3184 5284 6533 8508 9674 | 0458 1384 3172 4494 6606 8055 9715 |
| 0962 2058 3402 5440 6537 8539 9748 | 0531 1516 3376 4546 6635 8316 9760 |
| 0969 2072 3520 5560 6538 8694 9861 | 0568 1677 3465 4786 6645 8584 9826 |
| 0979 2179 3578 5687 6568 8796 9862 | 0639 1718 3477 4881 6672 8695 9911 |
| 1062 2417 3765 5690 6604 8809 9954 | 0756 1726 3489 5239 6681 8757 9912 |
| 1257 2654 3936 5788 6980 8859 | 0854 1819 3544 5242 6721 8894 |
| 1262 2730 4002 5949 7090 9052 | 0942 1878 3555 5250 6856 8895 |
| 1281 2774 4218 6098 7255 9144 | 0958 1933 3662 5282 6977 8912 |
| 1314 2806 4634 6119 7442 9206 | 1002 2229 3748 5754 7045 9181 |
| 1348 2953 4745 6211 7460 9267 | 1034 2243 3872 5953 7115 9282 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:10/03/23

| DAY - THANGAM SERIES Dr No:177 | DAY - VAIRAM SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.100000/- 535598 | 1st Prize Rs.50000/- 921932 |
| 2nd Prize Rs.7000/- 07250 | 2nd Prize Rs.7000/- 45839 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25311 31085 31253 43940 45923 | 01400 02099 03107 03926 07495 |
| 46642 55263 92983 96277 98937 | 17407 54029 76408 79893 90810 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1099 1268 1388 1465 1560 5118 6158 | 0456 1048 1499 3847 4512 5491 8300 |
| 6623 8533 9361 | 8578 8641 9001 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0015 0151 2371 3951 4023 5634 6141 | 0080 0473 0713 1154 4433 5955 7211 |
| 6487 7802 7976 | 8053 8535 9190 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0049 1757 3570 4755 6721 7892 9325 | 0024 1825 3628 4646 6147 7105 8828 |
| 0148 1836 3585 4821 6726 7909 9401 | 0033 1854 3671 4787 6286 7147 9118 |
| 0553 1979 3635 5008 6867 8029 9449 | 0139 2188 3758 4906 6314 7415 9228 |
| 0586 2151 3801 5058 6896 8110 9516 | 0172 2457 3821 5105 6442 7554 9248 |
| 0753 2492 3815 5248 6947 8451 9652 | 0245 2469 3901 5255 6448 7556 9316 |
| 0851 2501 3894 5403 7127 8612 9726 | 0704 2561 3910 5295 6454 7575 9334 |
| 0890 2543 3910 5435 7140 8666 9762 | 0813 2576 3925 5385 6477 7875 9377 |
| 1143 2809 4130 5459 7174 8703 9803 | 0885 2902 3947 5517 6575 7956 9669 |
| 1190 2961 4144 5478 7237 8780 9919 | 0920 2978 3960 5627 6646 8106 9735 |
| 1219 2964 4161 5498 7380 8784 9987 | 1262 3364 4078 5666 6696 8258 9937 |
| 1350 3169 4238 5808 7459 8939 | 1405 3373 4131 5777 6734 8314 |
| 1473 3181 4494 5840 7578 8951 | 1534 3380 4189 5876 6821 8523 |
| 1500 3331 4669 5951 7581 9107 | 1631 3581 4217 6040 6839 8599 |
| 1646 3439 4704 6014 7616 9275 | 1706 3611 4352 6074 6980 8614 |
| 1675 3534 4739 6384 7721 9307 | 1720 3621 4537 6141 7067 8683 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:10/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:177 | DAY - MANI SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 147478 | 1st Prize Rs.50000/- 253649 |
| 2nd Prize Rs.7000/- 50459 | 2nd Prize Rs.7000/- 22698 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15374 15508 15849 16971 29810 | 02997 38572 48574 62786 63124 |
| 40426 49242 69124 70020 97426 | 67233 74442 75425 92698 94370 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0801 1099 1543 4064 4885 5261 5843 | 1168 2031 2359 3304 4278 5365 5499 |
| 6706 7537 7886 | 6381 7704 8002 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1493 1637 3696 4238 4486 6206 6325 | 1983 2755 3491 3883 5599 6143 6234 |
| 6465 8191 9919 | 8242 9559 9596 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0118 1245 2669 4397 5662 7528 8741 | 0012 1630 3321 4931 6496 8321 9462 |
| 0185 1320 2911 4479 5669 7643 8839 | 0213 1817 3327 5047 6553 8429 9522 |
| 0285 1454 2977 4517 5838 7653 9059 | 0236 2294 3602 5136 6625 8490 9567 |
| 0391 1489 3093 4696 6029 7805 9066 | 0319 2309 3616 5170 6653 8579 9597 |
| 0427 1491 3170 4747 6065 7841 9142 | 0514 2396 3819 5309 6775 8586 9654 |
| 0442 1510 3376 4782 6126 7893 9344 | 0527 2454 3846 5432 7074 8619 9676 |
| 0457 1511 3608 4850 6263 8038 9413 | 0569 2483 3878 5433 7169 8630 9739 |
| 0486 1516 3792 4919 6416 8067 9448 | 0624 2511 3885 5539 7181 8857 9746 |
| 0642 1781 3821 5115 6647 8122 9883 | 0900 2600 3911 5745 7242 8888 9861 |
| 0896 1962 3831 5133 6753 8201 9896 | 1231 2608 3990 5818 7477 8918 9935 |
| 0940 2067 3974 5174 6768 8244 | 1414 2656 4117 5862 7505 9145 |
| 0969 2189 4078 5296 6837 8339 | 1459 2798 4256 6055 7924 9213 |
| 0987 2405 4079 5485 7381 8396 | 1507 3073 4280 6192 7986 9286 |
| 1215 2443 4288 5518 7436 8499 | 1579 3223 4581 6360 8100 9317 |
| 1240 2494 4388 5654 7454 8581 | 1597 3239 4664 6400 8301 9394 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:10/03/23

| DAY - KUMARAN SERIES Dr No:177 | DAY - VISHNU SERIES Dr No:177 |
|---|---|
| 1st Prize Rs.50000/- 963974 | 1st Prize Rs.50000/- 558501 |
| 2nd Prize Rs.7000/- 44301 | 2nd Prize Rs.7000/- 37689 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00869 01630 08277 09126 29395 | 05685 09199 40814 57931 60880 |
| 33806 46311 67433 67796 85012 | 70669 72846 80860 87420 99986 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0274 0504 1527 3761 4952 5475 5478 | 0196 1461 1914 2056 2138 3350 3449 |
| 9052 9261 9622 | 3614 4658 7648 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1601 2501 3398 3513 4913 5736 6502 | 0169 1640 1680 1787 6167 6648 7253 |
| 7964 8495 9015 | 7840 8778 8967 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0146 1269 2542 4552 5925 6958 8828 | 0114 1283 3086 4511 5675 7450 8763 |
| 0270 1316 2786 4618 5971 7106 9070 | 0139 1421 3122 4724 5746 7547 8792 |
| 0363 1431 3027 5035 6133 7453 9162 | 0167 1432 3238 4747 5815 7814 9196 |
| 0383 1432 3095 5150 6195 7599 9171 | 0298 1434 3239 4773 5871 7828 9283 |
| 0402 1571 3192 5194 6262 7786 9400 | 0319 1481 3459 4814 6122 7833 9428 |
| 0411 1861 3508 5212 6366 7923 9731 | 0348 1556 3516 4935 6226 7880 9432 |
| 0658 2076 3535 5396 6437 7981 9876 | 0490 1659 3528 5108 6590 7883 9589 |
| 0725 2080 4081 5555 6631 8013 9935 | 0506 1721 3557 5142 6913 7949 9859 |
| 0777 2126 4114 5568 6648 8193 9970 | 0651 1796 3567 5235 6993 8081 9918 |
| 0878 2281 4134 5606 6653 8261 9988 | 0875 2243 3647 5277 7041 8109 9963 |
| 0899 2360 4140 5637 6748 8342 | 0952 2399 3658 5294 7066 8193 |
| 0936 2365 4143 5683 6760 8385 | 0958 2519 3711 5343 7096 8390 |
| 0951 2366 4263 5737 6851 8500 | 1062 2605 4184 5539 7379 8432 |
| 0979 2400 4466 5814 6854 8515 | 1179 2709 4385 5554 7380 8546 |
| 1078 2411 4526 5871 6882 8760 | 1201 3077 4408 5639 7393 8561 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:10/03/23

| SWARNALAXMI SERIES Dr No:177 | DAY - LION SERIES Dr No:36 |
|---|---|
| 1st Prize Rs.50000/- 396217 | 1st Prize Rs.50000/- 527776 |
| 2nd Prize Rs.7000/- 96841 | 2nd Prize Rs.7000/- 49151 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17926 28979 39530 39954 41821 | 16901 27116 38528 49603 51933 |
| 52958 63372 63801 74716 85618 | 62404 62712 73598 84320 95310 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0372 1853 3112 4575 5158 5356 5669 | 0668 1263 1459 2024 3010 4527 4843 |
| 5747 7178 7201 | 6625 7303 9972 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0583 1257 2533 2552 3698 7252 8079 | 0822 1782 2549 3121 4343 4565 5352 |
| 8401 9434 9733 | 5364 6299 8249 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0055 1259 2482 3938 5312 7310 8916 | 0155 1628 3508 4882 6187 7320 8632 |
| 0106 1292 2504 4137 5392 7319 8919 | 0193 1721 3633 4891 6234 7402 8743 |
| 0311 1319 2556 4156 5404 7396 9079 | 0262 1988 3702 4965 6242 7482 8906 |
| 0427 1394 2736 4182 5676 7411 9149 | 0304 2059 3726 4974 6467 7602 8975 |
| 0555 1433 2914 4218 5990 7428 9331 | 0385 2072 3827 4976 6491 7682 9205 |
| 0563 1453 2964 4302 6250 7879 9396 | 0583 2386 3999 5115 6608 7703 9340 |
| 0596 1564 2972 4370 6264 8111 9579 | 0750 2502 4023 5133 6747 7731 9401 |
| 0623 1738 3091 4507 6363 8329 9661 | 0860 2703 4255 5225 6853 7786 9698 |
| 0743 1819 3344 4529 6751 8544 9684 | 0875 2785 4283 5280 6872 7900 9800 |
| 0817 1823 3396 4714 6910 8555 9934 | 1029 2810 4301 5502 6908 8097 9814 |
| 0877 2016 3486 4840 7022 8567 | 1131 3123 4366 5561 6962 8156 |
| 0903 2028 3554 4970 7085 8675 | 1228 3357 4571 5585 6999 8165 |
| 0912 2029 3732 5021 7172 8724 | 1346 3438 4816 5688 7001 8401 |
| 1014 2038 3798 5190 7234 8880 | 1443 3478 4838 5734 7107 8489 |
| 1222 2202 3811 5226 7240 8896 | 1580 3490 4858 5947 7275 8536 |

# పోలీసు వలలో హావాలా దోపిడీ ముఠా

≫ ల్స్,13 నెంబరు ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాఎ స్పీ డాక్టర్ కె.పక్కీరప్ప వెల్లడించారు.

**అరెస్టు చేసిన ముఠా సభ్యుల వివరాలు :** కొలపురంబిల్ నిషాద్ (40) ఆలువ వెస్ట్ గ్రామం, ఎర్నాకులం జిల్లా, కేరళ రాష్ట్రం, జాక్సన్ ఫిలిప్ (29) చెంగానచేరి కొట్టాయం జిల్లా కేరళ రాష్ట్రం, కన్నన్ రియాగు (25) వేలం కులంగర, హరిపాడు పోస్టు, అలప్పుజా జిల్లా కేరళ రాష్ట్రం, ఓతవాత్ షమీమ్(38) కేజాల్‌పోస్టు, వడకర గ్రామం కాలికట్ జిల్లా కేరళ రాష్ట్రం.

హవలా దోపిడిలో పేరు మోసిన కేరళ శ్రీధరన్ ఆధ్వర్యంలో పలు గ్యాంగులు ఈ తరహా దోపిడిలు చేస్తున్నట్లు అనంతపురం పోలీసులకు సమాచారం, కేరళ శ్రీధరన్ ముఠా సభ్యులను పట్టుకోవడంలో అనంత పోలీసులు సేవలు శ్లాఘనీయం, 400 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వందలాది సిసి కెమెరాలను పరిశీలించిన అనంత పోలీసులు 40 టోల్ గేట్ల నుంచి వేలాది హావాలా నెంబర్ ప్లేట్లు, వాహనాల రాకపోకలు సమాచారం సేకరించినట్లు తెలిపారు. 5 రాష్ట్రాలలో 25 పోలీసు బృందాలు సంచరించి సమాచారం రాబట్టిన అనంత పోలీసులు జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా ఎస్పీ డాపక్కీరప్ప కాగినెల్లి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, డిఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.శ్రీనివా సులు, ఎస్.మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో 100 మ ందికిపైగా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రాప్తాడు పోలీసు స్టేషణ్ పరిధిలో గత నెల 23న జరిగిన దారి దోపిడి ఈ ముఠానే పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. హావాలా సొమ్ము ఇంకా రికవరీ కావాల్సి ఉంది. (సిఆర్ నెం.49/2023 యు/ఎస్ 363, 395 ఐపిసి అండ్ సిఆర్ నెం.58/2023 యు/ఎస్ 395 ఐపిసి ఆఫ్ రాప్తాడు పిఎస్) హావాలా దోపిడి ముఠాల నేతలను అరెస్టు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కేరళ శ్రీధర్ ముఠా ఆగడాలపై మరింత నిఘా పెట్టి ఆపరేషన్ కొనసాగింపు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హావాలా సొమ్మును కార్ (కెఎ 02 ఎంపి 6658)లో తరలిస్తున్న భరత్, రామచంద్రలను అదుపులోకి తీసుకుని హావాలా సొమ్ము మూలాల గురించి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హావాలా డబ్బు దోపిడిల ఘటనల్లో పేరు మోసిన నటోరియన్ కేరళ శ్రీధర్ ముఠా సభ్యులను పట్టుకుని భారీగా రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, తదితరాలు స్వాధీనం చేసుకున్న అనంత పోలీసులను రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్ర నాథ్‌రెడ్డి ఆపరేషన్‌లో పోలీసులకు సహకరించిన తమిళనాడు, కర్ణాటక పోలీసులకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, ప్రస్తుతం రికవరీ చేసిన ఈ హావాలా డబ్బును తదుపరి చర్యల్లో భాగంగా ఇనఖం ట్యాక్స్ శాఖకు పంపనున్నాట్లు తెలిపారు.

**పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డులు :** అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఇటుకలపల్లి సిఐ మోహన్, అనంతపురం నాల్గవ పట్టణం సిఐ జాకీర్ హుస్సేన్, కళ్యాణదుర్గం సిఐ టౌన్ తేజోమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ సిఐ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, అనంతపురం మూడవ పట్టణం కత్తి శ్రీనివాసులు, పామిడి సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డిలకు రివార్డులను ప్రకటించారు.

**సబ్ ఇన్స్‌పెక్టర్లు :** రాప్తాడు ఆంజినేయులు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్‌ఎస్ఐ రాజశే ఖర్‌రెడ్డి, అనంతపురం వన్‌టౌన్‌ఎస్ఐ జయపాల్‌రెడ్డి, అనంతపురం రూరల్ ఎస్సై నభిరసూల్, అనం తపురం 3 టౌన్ ఎస్ః వలి బాషా, కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్, శెట్టూరు ఎస్సై యువరాజ్, కణేకల్లు ఎస్సై దుగ్గిరెడ్డి, బొమ్మనహాళ్ ఎస్సై శివ, ముదిగుబ్బ ఎస్సై హేమంత్‌కుమార్, బత్తలపల్లి ఎస్సై వెంకట శ్రీహర్షవర్దన్, పెద్దవడుగూరు ఎస్సై ఎం.రాజశేఖర్‌రెడ్డి, గుత్తి ఎస్సై వెంకటరామిరెడ్డి, ఆత్మకూరు ఎస్సై రంగడు యాదవ్, స్పెషల్ పార్టీ, టెక్నికల్ విభాగం బృంద సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.



అరెస్టు అయిన వారిని, స్వాధీనం చేసుకున్న నెంబర్‌ప్లేట్లను చూపుతున్న జిల్లా ఎస్పీ, పక్కన డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది

## వారం - వర్జ్యం

**11-3-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
చవితి రా.08-12; స్వాతి తె.06-19
వర్జ్యం ఉ.11-41 ల 01-18
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలు వస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** వ్యవసాయదారులకు చిన్న చిన్న సమస్యలు ఉంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. సామాన్య ధన లాభం.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**వృశ్చికం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ముఖ్య నిర్ణయం అమలు.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తి కరం. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమి స్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** గృహ సౌఖ్యం. శారీరక మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

*- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# ప్రజావ్యతిరేక విధానాలతో అధికార పార్టీకి గడ్డు పరిస్థితులే

## రాష్ట్రంలో టిడిపి విజయకేతనం తథ్యం: అచ్చెన్నాయుడు

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితులు దాపురించాయని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చంనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి సమీపంలో బ్రాహ్మణపల్లి వద్ద ఓ ఫంక్షన్ హాలులో జరిగిన జిల్లా టిడిపి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 160అసెంబ్లీ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం తథ్యమన్నారు. భగవాన్ సత్యసాయి బాబా నడయాడినీ ప్రదేశం నుండి చెప్తున్నా ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విజయదుందుభి మోగిస్తుం దన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని, అన్ని వర్గాలలోనూ అధికార పార్టీపై వ్యతిరేకత చోటు చేసుకున్నదన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ముఖ్యమంత్రి జగన్ చేస్తున్నారని, ప్రజల నుండి వివిధ రూపాలలో గుమ్మడికాయంత దోచుకుంటూ, ఆవగింజంత ప్రయోజనాన్ని చేకూరుస్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత చిన్నాననే చంపుకున్న ఘనత జగన్‌ది అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. డ్రగ్స్ విక్రయంలోను దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తుందని, జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నేటి వరకు దాదాపు 10 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతున్నటువంటి ఘనుడన్నారు. ఈయన చేసే అరాచకాలతో రాష్ట్రానికి కొత్తపరిశ్రమలు రాకపోగా, ఉన్నటువంటివి సైతం పక్కరాష్ట్రాలకు తరలిపోవడం విచారకరమన్నారు. కల్లిబొల్లి మాటలతో నిరుద్యోగ యువతను నమ్మించి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ నేడు వారికి మొండి చెయ్యి చూపడం రాష్ట్రంలో అభివృద్ధిని అటకెక్కించడం, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం తదతర అనేక అంశాలతో ప్రజలు విసిగి వేసారుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. నేతల మధ్య చిన్నపాటి విభేదాలు వీడి సమైక్యంగా పనిచేసి ప్రస్తుతం జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అక్రమ కేసులు బనాయించిన అధికారులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం దగ్గరలో ఉందన్నారు. ప్రస్తుతం అధికారపార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుకు 5 నుండి 10 వేలు పంపిణీ చేసి విజయం సాధించేందుకు తహతహలాడుతున్నదన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బీదర్ రవీంద్ర, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, ప్రధాన కార్యదర్శి అంబిక లక్ష్మి నారాయణ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అత్తర్ చాంద్‌బాషా, ఈరన్న, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, స్థానిక నేతలు కన్వీనర్ రామాంజినేయులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.


శుక్రవారం బ్రాహ్మణపల్లిలో జరిగిన టిడిపి ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

## పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ కోసం జరగాల్సిన ఫిజికల్ ఈవెంట్స్‌టెస్ట్ వాయిదా

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 6100 పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీకోసం ఈ నెల 14వ తేదీ నుంచి జరగాల్సిన ఫిజికల్ ఈవెంట్స్(పీఎంటీ/పీఈటీ) టెస్ట్‌వాయిదా పడ్డాయి.పోలీసురిక్రూట్‌మెంట్ బోర్డు ఈ విషయాన్ని ప్రకటించింది. అసెంబ్లీ సమావేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఈ ఈవెంట్స్‌ను వాయిదా వేస్తున్నట్లు బోర్డు తెలిపింది.ఈ పరీక్షలను నిర్వహించే కొత్త తేదీలను తరువాత ప్రకటించనున్నట్లు వెల్లడించింది.అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి బోర్డు చింతిస్తున్నట్లు పేర్కొంది.ఈ పరీక్షలకు సంబంధించి ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం తమ వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ మనీష్ కుమార్ సిన్హా విజ్ఞప్తి చేసారు.ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించిన ఫేజ్-2 పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఫిజికల్ ఈవెంట్స్‌కు హాజరవ్వాల్సి ఉంది. ఇటీవలే హాల్ టిక్కెట్లను వెబ్‌సైట్‌లో ఉంచారు.జనవరి22 (ప్రాథమిక పరీక్ష(ప్రిలిమ్స్) జరిగాయి.4,59,182 మంది హాజరయ్యారు.వారిలో 95,20 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు,ఈ పరీక్షలో అర్హత సాధించిన 95,209 మందికి త్వరలో ఫిజికల్ ఈవెంట్స్‌లో టెస్ట్ జరుగుతుంది.ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారంతా స్టేజ్-2 పరీక్షల కోసం ఫిబ్రవరి 13 నుంచి 20 వరకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆ సమయంలో అభ్యర్థుల అర్హత ధృవపత్రాలు పరిశీలన కూడా ఉంటుంది. ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన వారిలో 77,876 మంది పురుషులున్నారు.17,332 మంది మహిళలు ఉన్నారు.


# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్త కౌంటర్లు ప్రారంభం

**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆలయంలో నూతనంగా నిర్మించిన కౌంటర్లను చైర్మెన్ శ్రీనివాసులు పూజలు జరిపి భక్తులకు అంకితం చేసారు.ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి భక్తులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. వచ్చిన భక్తుడు సుదర్శనం, సత్వర దర్శనానికి పలు



ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో పరిపాలనకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ముఖ్యంగా కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 5వ తేదీ వార్త దినపత్రికలో 'అనధికారిక కౌంటర్ల అడ్డులేదు: దేవస్థానం కౌంటర్లకు దిక్కులేదు' అనే వార్తకు స్పందించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను పరుగులు తీయించారు.సిద్ధం చేసి ప్రారంభించారు.

**దేవస్థానం భవనాల ప్రారంభోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల సామగ్రిని ప్యాక్ చేసే మండపం రాహుకేతుదోష నివారణ పూజలు రూ.750లు నిర్వహించే మండపం పక్కన ఉంది. అలాగే రాహుకేతుదోష నివారణ పూజాల టిక్కెట్లు (రూ.500లు, రూ.750ల)విక్రయించే కౌంటర్లు ఇక్కడే ఉన్నాయి. ఈ పూజా సామగ్రి స్టోర్స్‌కు పంపటానికి రూ.750ల పూజల మండపం ఎదురుగా ఉన్న క్యూలైన్లను దాటుకొని రావాల్సి ఉంది. దాంతో ఈ సమస్యలను గుర్తించిన దేవస్థానం అధికారులు,ఇంజనీరింగ్‌శాఖ మంచినిర్ణయం తీసుకున్నారు. పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రూ.8.5లక్షలతో ఓ భవనం నిర్మించారు. అలాగే మరో రూ.2.7 లక్షలతో రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు విక్రయించే కౌంటర్లను ఏర్పాటు చేసారు. వాటిని శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి ప్రారంభోత్సవం చేసారు.ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు పసల సుమతి, రమాప్రభా,లక్ష్మీపతి,ఎఇఒసతీష్‌మాలిక్, సూపరింటెండెంట్ నాగ భూషణం యాదవ్,హరి,ప్రతాప్,సుదర్శనం రెడ్డి,వేదపండితులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లాలోనే 7 వేల దొంగ ఓట్లు

## ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు తెలుగుదేశం నాయకుల ఫిర్యాదు

**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** ఒక్క తిరుపతి జిల్లాలోనే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వైకాపానాయకులు 7వేల దొంగ ఓట్లను నమోదు చేశారని దీనిపై విచారించి చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగుదేశం నాయకులు నిమ్మల రామానాయుడు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల నమోదుపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తోందని, ఈ విషయంపై ఇప్పటికే తిరుపతి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో 18 పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సైతం ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు హక్కు పొందడానికి అర్హులని అయితే తిరుపతి జిల్లాలో టెన్త్ ఫెయిల్ అయిన వారిని సైతం డిగ్రీ పూర్తి చేసినట్లు చూపి ఓటర్లుగా నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

## వారసుడితో సినీనిర్మాత దిల్‌రాజు వెంకన్న దర్శనం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** తన వారసుడితోబాటు కుటుంబంతో కలసి సినీనిర్మాత దిల్‌రాజు శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టునుదర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్వీ జూ పార్కుకు చేరుకున్న పులి పిల్లలు

### అందులో ఒక పులి పిల్ల పరిస్థితి విషమం

### 24 గంటలు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాం

### ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్ నాగభూషణం వెల్లడి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం,పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలోని అడవిలో తల్లి నుండి విడిపోయి దారి తప్పి గ్రామంలోకి వచ్చిన నాలుగు పులి పిల్లలను తిరుపతి ఎస్వీ జూ పార్కుకు సురక్షితంగా తీసుకొచ్చామని ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్(ఎసిఎఫ్) నాగభూషణం తెలిపారు.శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శన శాల నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జూ పార్కు వెటరినరీ వైద్యుడు అరుణ్‌కుమార్,ఫారెస్ట్ రేంజర్ మాధవరావులతో కలిసి మాట్లాడుతూ..ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ కొత్తపల్లి అటవీ ప్రాంతంతలో గత నాలుగు రోజుల క్రితం నాలుగు పులి పిల్లలు దారి తప్పి సమీప గ్రామంలోకి రావడం,ఆ విషయం అక్కడి ప్రజలు అటవీ అధికారులకు తెలపడం,ఆ తల్లి పులి వద్దకు పులి పిల్లలను చేర్చాలనే ప్రయత్నం విఫలం కావడం అన్న విషయం అందరికీ విధితమేనన్నారు.తల్లి పులి కోసం వందల మంది అటవీ సిబ్బంది చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎస్వీ జూకు వాటిని ప్రత్యేక వాహనంలో తీసుకురావడం జరిగిందన్నారు.తీసుకొచ్చిన పులి కూనలను జూలోని వెటరినరీ ఆసుపత్రిలో ఓ ప్రత్యేక గదిలో ఉంచి వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.పులి కూనల వయసు సుమారు 50 రోజులు ఉంటుందన్నారు.అయితే అవి ప్రస్తుతం డీహైడ్రేషన్‌లో ఉన్నాయని,ఒక పులి పిల్ల మాత్రం చాలా నీరసంగా ఉందన్నారు.వాటికి ఆహారంగా రాయల్ కెనాన్ పౌడర్‌లో 100 గ్రాముల చికెన్ లివర్ కలిపి అందిస్తున్నామన్నారు.అలాగే ఎస్వీ వెటరినరీ డాక్టర్ల పర్యవేక్షణలో వాటిని ఉంచి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.వాటికి సంపూర్ణ ఆరోగ్యం వచ్చే వరకు 24 గంటల పాటు అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స అందిస్తామన్నారు.వాటికి స్వతహాగా తమ ఆహారాన్ని తామే వేటాడి తినే శక్తి వచ్చే వరకు తమ ఆధీనంలో ఒక ఎన్‌క్లోజర్‌లో ఉంచి సంరక్షిస్తామన్నారు.తమ ఆహారం కోసం జంతువులను వేటాడడానికి ముందుగా 50 సార్లు పరీక్షించి,అందులో అవి నైపుణ్యం కనబరిస్తే..అప్పుడు వాటిని అధికారుల నిర్ణయం మేరకు అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలి పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిఎఫ్ నాగభూషణం

# 2024 ఎన్నికల్లో పోటీ చేస్తాం! త్వరలో పార్టీ పేరు ప్రకటిస్తాం

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో నాటి నుండి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి.అయితే తమకంటూ ఏ రంగంలోను సముచిత స్థానం కల్పించలేదు కాబట్టే రాష్ట్రంలోని బిసిలకు,ఎస్సీ ఎస్టీ,మైనారిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 2024 ఎన్నికల్లో పోటీ చేస్తామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కపిలతీర్థం సమీపంలోని ఓ ప్రైవేట్ హోటల్లో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగరాజు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేశన శంకర్రావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై గత ఏడాది కాలంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలోని బిసిలందరినీ ఐక్యం చేసే విషయంలో,అలాగే సోదర బహుజనులను సమైక్యం చేసే విషయంలో ఏపి బిసి సంక్షేమ సంఘం కృషి చేస్తోందన్నారు.నూటికి 80 శాతం బహుజనులకు గత 70 ఏళ్లుగా సరైన ప్రాతినిధ్యం లేకుండా పోతోందన్నారు.ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం లభించడం లేదని వాపోయారు. చట్టసభల్లో బిసిలకు రాజకీ రిజర్వేషన్లు లేని కారణంగా రాజ్యాంగం ప్రకారం 50 శాతం రావాల్సి ఉన్నా 25 శాతం కూడా స్థానాలు దక్కడం లేదన్నారు. రాజ్యాధికారం లేని కారణంగా విద్య,ఉద్యోగ రంగాల్లో బహుజనులు చాలా నష్టపోతున్నారని అన్నారు.ఆధిపత్య కుల రాజకీయ పార్టీల ద్వారా బహుజనులకు సామాజిక న్యాయం లభిస్తుందని ఇంకా గుడ్డిగా నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు.అందుకే ఎస్సీ ఎస్టీ మైనారిటీలతో కలిసి ఏపి బిసి సంక్షేమ సంఘం ద్వారా కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఇప్పటికే కార్యకర్తలు,నాయకులను ఏర్పాటు చేసుకుని పటిష్టమైన పార్టీ నిర్మాణ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనారిటాలను కలుపుకుని 175 అసెంబ్లీ,25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయాలనే గట్టి సంకల్పంతో ఉన్నామని,దీనికి అందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.రాబోవు ఎన్నికల్లో ఆధిపత్య కుల శక్తులు వేసే ఎత్తులను చిత్తు చేసి,బహుజనుల సత్తా ఏంటో చూపించాలని నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆయన నాయకులతో కలిసి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సోమశేఖరాచారి, రాష్ట్ర నాయకులు కుమ్మరి క్రాంతికుమార్, రఘుపతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్,సురేంద్ర,రాష్ట్ర అధికార ప్రతినిధి సి.శంకర్,తిరుపతి పట్టణ అధ్యక్షుడు కె.సెంథిల్,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్,యువజన నాయకులు కిషోర్,వాసు,జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలు రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి సాధ్యం

## జాతీయ సదస్సులో విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి10, ప్రభాతవార్త:** సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి నెరవేరుతుందని వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ గతంలో కుల వర్గం ప్రాతిపదికగా అణచివేతకు గురౌతున్న ప్రజల కోసం పూలే జరిపిన నిరంతర పోరాటాలతోనే డా॥అంబేద్కర్ లాంటి గొప్ప నాయకులు కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడేందుకు స్ఫూర్తి లభించిందన్నారు. సమాజంలో కులం అనేది మనిషి పుట్టుక నుంచి శాసిస్తుందన్నారు. కులాన్ని సమాజం నుంచి తరిమేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మన మెదళ్ళ నుంచి కులం, వర్గం అనే ఆలోచనా భావాన్ని తీసివేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉచిత, ఖచ్చితమైన విద్య అందరికి


జాతీయ సదస్సు సావనీర్ ఆవిష్కరించిన విసి ప్రొఫెసర్ రాజశేఖర్, తదితరులు

అందాలని పాఠశాలలు స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన ఘనత విద్యావేత్తగా పూలేకు దక్కుతుందన్నారు. పూలే స్ఫూర్తితో నేటి సమాజం చైతన్యవంతమైన సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ దేశ చరిత్రలో లింగ సమానత్వం గురించి పోరాడిన గొప్ప నాయకుడు పూలే అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి మాట్లాడుతూ దేశంలోని బ్రాహ్మణ ఆధిపత్య వ్యవస్థ సూద్ర, అతిశూద్ర కులాలుగా అంటరాని కులాలుగా విభజించి బహుజనులను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని ఉస్మానియా వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సత్యన్నారాయణ, ఆలిండియా రేడియో వార్తా విభాగాధిపతి డా॥కొండలరావు, ఆచార్య రెహమాన్‌లు మాట్లాడుతూ సోషల్ డెమోక్రసీని ఒక సిద్ధాంతంగా పూలే ప్రతిపాదించాలరు. సంఘ సంస్కర్తలు ఎవరు చెప్పని మహిళా విద్య ద్వారా మాత్రమే సామాజిక చైతన్యం వస్తుందనే విషయాన్ని పూలే పేర్కొన్నారన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు విద్యావంతులు అయిన ప్పుడే సామాజిక సమా నత్వం, నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లన్నారు. పరాయిపా లనలోని పోరపాట్లను విమర్శిస్తూనే సమాజంలో సానుకూల అంశాలను పూలే సమర్ధించారని వివరించారు. సదస్సుకు పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు సదస్సు ఉద్దేశాలను వివ రించారు. ఈ సదస్సులో ఆచార్య సర్వతీ రాజు అయ్యర్, సిద్దార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌బాబు, ఆచార్య అశోక్‌కుమార్, ఓఎస్‌డి సునీత, మహిళా అధ్యయన కేం ద్రం డైరెక్టర్ డా॥ కె.వి.శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్న సిఎం జగన్

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ



**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తు న్నారని ఏపీపీసీసీ వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ ఆరోపించారు. ఆయన పూర్తిగా ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై ఆధారపడుతున్నారన్నారు. ఆయనను బాగా నమ్ముతున్నారన్నారన్నారు.ఆయనేమో నెల,నెల ముందుగా తన జీతం తీసుకోవడానికి ఏర్పాటు చేసుకుని భవిష్యత్తులో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని కల్పిస్తున్నారన్నారు.అందుకే ముందు జాగ్రత్తగా తన జీతం కోసం డబ్బు ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి జీతాలు వచ్చినా రాకపోయిన బుగ్గన అందరికన్నా ముందుగా టంచన్‌గా జీతం తీసుకుంటున్నారని వ్యంగ్యాస్త్రం విసిరారు. అప్పుల కోసం తిరిగి తిరిగి తీసుకు వచ్చిన అప్పుల్లో ఎందుకైనా మంచిదని ఆర్థిక మంత్రి తన జీతం తీసేసుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో అత్యంత నిరుపేదలు ఎవ్వరైనా ఉన్నారంటే ఆర్థికమంత్రి బుగ్గన మాత్రమేనని సుంకర పద్మ ఆరోపించారు.రాష్ట్రంలో ప్రజలు,ఉద్యోగులు ఏమైపోయినా పర్వాలేదు ముందు తన కడుపు నిండిందా లేదా అని చూసుకునే వ్యక్తి బుగ్గన అని అన్నారు.తమకు జీతాలు ఇవ్వండి మహా ప్రభతో అని ఉద్యోగులు మొరపెట్టుకున్నా ఆర్థిక మంత్రిగారికి చలనంలేదని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న కరోనా ఆర్థిక కష్టాలు ప్రజలకు,ఉద్యోగులకేనా అని ప్రశ్నించారు.ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యేలు, మంత్రులకు మాత్రం మొదటి తేదినే జీతాలు చెల్లింపులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.జీతం సమయానికి రాకపోవడంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడు తున్నారన్నారు.దేశ చరిత్రలో ఒక ప్రభుత్వంపై ఉద్యోగులు గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఘటన ఎక్కడా లేదన్నారు.ఒక్క ఏపీలోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.సీఎం జగన్ ఇకనైనా ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు.



## తిరుపతి కోదండరామునికి వెండి చామరాలు విరాళం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయానికి దాత వెండి చామరాలు(విసనకర్రలు)విరాళంగా అందజేశారు. శుక్రవారం ఉదయం తిరుపతికి చెందిన దాత వెంకటేశ్వరయ్య, ఉదయలక్ష్మీ దంపతులు 1.20లక్షలు రూపాయలువిలువైన రెండు వెండి విసనకర్రలను కోదండరామునికి విరాళాల రూపంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ రమేష్‌కు అందజేశారు. త్వరలో జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో వీటిని వినియోగించనున్నారు.


**KAKINADA MUNICIPAL CORPORATION**

**'e' PROCUREMENT NOTIFICATION**

Roc No. E.1614/2023/E3. Dated: 10-03-2023

Tenders invited through ap e procurement platform for 36 works with an estimated contract value of Rs. 5,49,78,206/- from the eligible contractors in the following manner.

**Twenty Seven Works for an amount of Rs. 1,92,42,026/-**

Last date and time for downloading bid documents :20.03.2023 upto 10-00 AM

Last date and time for submission of bids: 20.03.2023 upto 10-30 AM

**Nine for an amount of Rs. 3,57,32,180/-**

Last date and time for downloading bid documents: 29.03.2023 upto 10-00 AM

Last date and time for submission of bids: 29.03.2023 upto 10-30 AM

Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada. Mail: kkd mplcorp@yahoo.com

Call Centre Phone:0884-2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Yours faithfully,

Sd.. **K.Ramesh,** Commissioner, Municipal Corporation, Kakinada



Ref: B1/49/2023, date: 07-03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

**ఫారం - సి**

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రెవెన్యూ (ఎల్.ఎ) శాఖ

ఆర్.ఒ.సి.నెం.28/2022/బి2 తేది.06.03.2023

క్రింద చూపిన విధముగా, ప్రజా ప్రయోజనం అంటే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన పోలవరం మండలం ములకలగూడెం గ్రామము ముంపునకు గురిఅగుచున్నందన నిర్వాసితులకు శ్మశానవాటికి మంజూరు చేయుట కోసం రెడ్డి గణపవరం గ్రామం బుట్టాయిగూడెం మండలం లోని ఎ. 0.06 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టరు(భూ సేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: బుట్టాయగూడెం — షెడ్యూల్ — గ్రామం: రెడ్డిగణపవరం

| వ. సం ఖ్య | సర్వే నెం. | మొత్తం విస్తీర్ణం | భూసేకరణ క్రింద విస్తీర్ణం | వివరం | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 437/3B | 4.00 | 0.06 | స. పుంజ | కట్టం కృష్ణ తండ్రి భీముడు | 437/2C | 447 | 436 | 437/3A | ఖాళీ భూమి |
| మొత్తం | | | 0.06 | | | | | | | |

ఏదైనా పని రోజున పని గంటల (సమయంలో) స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఆర్.ఎమ్.సి యూనిట్-1, కొవ్వూరు మరియు వారి సిబ్బందికి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయడానికి ఏదైనా భూమి పట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింది పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన ఇతర చర్యలు చేయడానికి స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరగషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరగషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి ఓం లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే అమ్మకం / కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన రుణభారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లైములను, ఈ ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి 15 (పది హేను రోజులు) లోపు భూమిపై లోపల ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం


# వారాంతంలో టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం బారులు

**తిరుమల,మార్చి10 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ముందే తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం భక్తులు భారీగా చేరుకున్నారు. నాలుగునెలల తరువాత మళ్ళీ తిరుపతిలో విపరీతంగా భక్తుల రద్దీ కనిపించింది. వరుససెలవులు కావడం, వారాంతం రెండవశని,ఆదివారాలు కలసి రావ డంతో శనివారం ఉదయం 5గంటలకే అటు తిరుమలలో ఇటు తిరుపతిలోనూ భక్తులు పోటెత్తారు. 30వేల మం దికి పైగా భక్తులు తమిళనాడు,కర్నాటకతో బాటు తెలుగురాష్ట్రాలనుంచి తరలివచ్చారు. ఉదయం 5గంట లకే తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపంలోని శ్రీనివాసం వసతి సముదాయం, రైల్వేస్టేషన్‌కు వెనుకవైపు ఉన్న టిటిడి ఉచిత సత్రాలు,అలిపిరి భూదేవికాం ప్లెక్స్‌లోని టోకెన్ జారీ కౌంటర్ల వద్ద కిలోమీటర్ల దూరం భక్తులు బారులు తీరినిలబడ్డారు. 25వేల టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం 30వేలమంది వరకు చేరుకోవడంతో రద్దీగా మారింది. మరోవైపు తిరుమలలోనూ 90వేలవరకు భక్తులు ఉన్నారు.ఇటు తిరుపతిలో అటు తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనంలో టోకెన్ లేని భక్తులను కూడా తిరుమలకు అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి వైకుంఠమ్ 2లో 16కంపార్టుమెంట్లలో భక్తులు నిరీక్షిస్తూ, స్వామివారి సర్వ దర్శనానికి 15గంటలు వేచివుండాల్సి వస్తోంది.

తిరుమలలోనూ మరో 20వేలమంది వరకు భక్తులు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం నిరీక్షిస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి, టైమ్‌స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులకు దర్శనానికి నాలుగైదుగం టలపైగానే సమయం పడుతుంది. శుక్రవారం సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయిం చారు.

ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శ నం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

సాధారణంగా వారాంతం శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్య మైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టిం పు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో గదుల కోసం సామాన్యభక్తులు నిరీక్షిస్తున్నారు.

వార్త


ఉపదేశం కన్నా ఉదాహరణ గొప్ప ప్రతిభాశాలిగా కన్పిస్తుంది.

-శామ్యూల్ జాన్సన్

# చట్టం అందరికి సమానమేనా?


'దొరతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందేమోకానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారుచెప్పింది నిజమేమోననిపిస్తున్నది. మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేవీ దృష్టిలో పెట్టుకోకుండా కుల,మత,వర్గ, లింగ, భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు.అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను, బ్యాంకులను వేలాది కోట్ల రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వంసిద్ధం చేసిన తరుణంలో పాలకులే ఏకంగా మోకాలొడ్డుతున్నట్లు వస్తున్న ఆరోపణలను కొట్టివేయలేం.అలాంటి చర్యలు సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారులలో నిరాశానిస్పృహ పెంచుతుంది. దీనికి తోడు ఆనాటిపరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసీ,ఐపీసీ నిబంధనలను కాలానుగుణంగా సవరించాలని పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను,చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న.ధనిక,పేద తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం.ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనాశైలిలో మార్పులు తీసుకురావాలని దశాబ్దాల తరబడి ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన మేరకు ఫలితాలు చేకూరలేదనే చెప్పొచ్చు. మనదేశంలో బ్యాంకులను మోసం చేసి వేలాది కోట్లరూపాయలు ముంచి విదేశాలకు పారిపోయిన ఘరానా మోసగాళ్లను మెడలువంచి ఇప్పటికీ దేశానికి తీసుకువచ్చి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఇక దేశంలో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇందులో రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపైకూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించవు.ఇలా ప్రజలను నిలువున ముంచిన ఘరానా పెద్దలు ఎలాంటి భయం, సిగ్గులేకుండా బాహాటం గానే తిరుగుతున్నారు. ఇరవైఐదు లక్షల రూపాయల నుంచి ఐదారువందల కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో జరుగుతున్న మోసాలు అన్నీ ఇన్నీకావు.ఒకే ఫ్లాట్‌ను ఇద్దరు,ముగ్గురికి అమ్ముతున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు పొందకుండానే పొందినట్టు నకిలీ రికార్డులతోప్లాట్లు అమ్ముకుంటున్న పెద్దలుకూడా ఎందరో ఉన్నారు.చాలావరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇలా దగాచేసి సంపాదించిన దాంట్లో పదిశాతం ఖర్చుచేస్తే కేసుల నుంచి బయట పడవచ్చుననే నమ్మకం కూడా బలపడుతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వరులు అయిపోతున్నారు.మొన్న ఈమధ్య హైదరాబాద్‌నగరంలో పేరుమోసిన పెద్ద వ్యాపారిని ముంబాయి పోలీసులు అరెస్టు చేసి తీసుకు వెళ్లారు. ఈ విషయాల్లో సామాన్య బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదు.మమ్మల్ని అడిగి ఇచ్చావా?ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మావద్దకువచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షంకురిపించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసులు వేరేపనిచేయలేరనే వాదన కూడా వాస్తవమేకావచ్చు. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు.ముఖ్యంగా విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు.ఆయాప్రాంతాల్లో దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గు చూపుతున్నారు. అందుకే ఇలాంటి మోసాల కేసులు సాధ్యమైనంతవరకు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా మోసాలు పెరిగిపోతున్నాయి. ఇందులో నష్టపోతున్నది, నలిగిపోతున్నది సామాన్యులే. పాలకపెద్దలు ఈ విషయంలో పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పదునుపెట్టాలి.

బోధకులు ఎప్పుడూ తాము చెప్పింది చేయమంటారే కాని, తాము చేసినట్లుగా చేయమని చెప్పరు.



జాన్ సెల్డన్

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

## ప్రజావాక్కు

### మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలి

కొత్తగా బి.ఎడ్,డి.ఎడ్ రెండోవ సంవత్సరం పూర్తిచేసిన వాళ్ల టెట్ పరీక్ష కోసం దాదాపు నాలుగు లక్షలమంది టెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మళ్లీ తెలంగాణ టెట్ పరీక్ష కోసం గతంలో నిర్వహించిన తెలంగాణటెట్‌కి ఇతరేతర కారణాల వల్ల హాజరు కాలేకపోయారు. దాదాపు రెండు లక్షల మందివరకు విద్యార్థులు అర్హత సాధించలేకపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 టెట్ వేశారు. మళ్లీ 2012లో టెట్ వేసిన తరువాత 2012లో డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2016లో టెట్ జరిగింది. తరువాత 2017లో టెట్‌పరీక్ష పెట్టి టీఆర్టీనోటిఫికేషన్ ఇచ్చారు.ఐదు సంవత్సరాల తరువాత 2022మార్చి 10 టెట్ నోటిఫికేషన్ ఇచ్చారు. జూన్ 12న పరీక్ష జరిగింది. పేపర్ 1కి 3,18,044 మంది అప్లై చేసుకుంటే 1,04,078 మందికి కేవలం 32 శాతం మాత్రమే అర్హత సాధించారు. పేపర్ 2కి 2,50,897 మంది అప్లై చేసుకుంటే 1,24,535 మందికి కేవలం 49.5శాతం మంది అర్హత సాధించారు. ఈ మధ్య గురుకుల, డిఎస్సీ లాంటి నోటిఫికేషన్లు ఇస్తారని సమాచారం. ఈ నోటిఫికేషన్ల కంటే ముందు మరోసారి టెట్ నిర్వహించాలి.

-ఎన్.వారీష్, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీ కావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీలభర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాడి రైతుల దుస్థితిని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బాల్యవివాహాలను అరికట్టాలి

ఈ మధ్య జరిగే బాల్యవివాహాలను అరికట్టేందుకు తహసిల్దార్, పోలీసు సిబ్బంది వయసు నిబంధనల కోసం జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌రికార్డులు కూడా చూసి కల్యాణ లక్ష్మి సర్టిఫికెట్ ధ్రువీకరించాలి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, మహిళా సంఘాలు యువజన సంఘాలు బాల్య వివాహాలను అరికట్టాలి.వరుడు, వధువుమధ్య వయసు తేడాలు కూడా చాలా ఎక్కువగా ఉంటున్నాయి.

-రాపాక రవీందర్, జనగాం

### కుక్కలు, కోతుల నుండి రక్షించండి!

రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ప్రజలపై నిత్యం వీధి కుక్కలుదాడులు ప్రమాదకరంగా మారాయి. ఇకదేశంలో యేటా లక్షల మంది గాయాలపాలవుతూ రేబిస్‌తో వేలాది మంది చనిపోతున్నారు.ముఖ్యంగా ఆలనాపాలనా లేని పేదల పిల్లలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు, స్కూల్‌పిల్లలు వాటి బారిన పడుతున్నారు.కార్లు,విమానాల్లో తిరిగేమంత్రులకు,ఈ సమస్య తీవ్రత తెలియడం లేదు. కుక్కలసంఖ్య విపరీతంగా నాలుగైదు రెట్లు పైగా పెరుగుదలకి కారణం వాటి కాన్పులో నాలుగైదు పిల్లలుపుట్టడం.గతంలో వీధికుక్కల నిర్మూలనకు ఒక న్యాయస్థానం తప్పుపట్టిందని ఇప్పుడు వాటికివేసక్టమీ చేసి యధేచ్ఛగా వదిలేస్తున్నారు. అయితే వేసక్టమీ లెక్కలు కూడా కాకుల లెక్కలవలె ఉంటాయి. నేడు వీధికొక మాంసపు దుకాణం వెలిసింది. అక్కడ మిగిలిపోయిన వ్యర్థాలతో ఈ వీధికుక్కలు కూడామాంసాహారానికి అలవాటుపడుతూ ఆహారం దొరకనివేళ పసిపిల్లలనేతమ ఆహారమని వేటకుక్కల్లా పీకి పెడుతున్నాయి. ఒకపక్క అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంటే కోతులువూళ్లలోకి వచ్చి ప్రజలను గాయపరుస్తున్నాయి. ముందు పౌరులప్రాణరక్షణ ప్రభుత్వ బాధ్యత. ఆ తరువాతే జీవకారుణ్యం.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### భూముల అమ్మకం కోర్టు ధిక్కారం కాదా?

రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో భూములు అమ్మకానికి పెట్టడం కోర్టుతీర్పు ఉల్లంఘన అవుతుంది. ఇప్పటికే ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇలా అమ్మకాలకు చర్యలు చేపట్టడం సరికాదు. సుప్రీంకోర్టు కూడా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వని నేపథ్యంలో భూముల కొనుగోలు చేసిన వారు న్యాయపరమైన చిక్కుల్లో పడటం ఖాయం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పట్టభద్రులకు పరాభవం!

రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో కనీసం 10వ తరగతి కూడా పాస్ కాని వారిని ఓటర్లుగా నమోదు చేయించడంసిగ్గుచేటు. దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ. ఇలాంటివెకిలి, చట్ట వ్యతిరేక చేష్టలకు సహకరించిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.అసలైనఓటర్లుగానమోదైన పట్టభద్రులు తమ ఓటు ద్వారా ఇటువంటి నీతిబాహ్య చర్యలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చి ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న దుష్ట శక్తులకు గుణపాఠం చెప్పాలి.

-భారతీదేవి, కర్నూలు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

**రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోడు ప్రశ్నాపత్రాల లీక్‌లు,కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం, చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వెలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.**

దామెర్ల సాయిబాబా

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి'ని రానురాను అంగడి బొమ్మగా మార్చేస్తున్నారు. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను ఏకంగా అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. కాలేజీలకు కాలేజీలే మూకుమ్మడిగా అమ్మకాల వ్యాపారం జరుగుతున్నది.ఈ రాష్ట్రం,ఆరాష్ట్రం అనికాదు. దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందులో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. విద్యాశాఖ అసమర్థతకు, పాలకుల నిర్లక్ష్యానికి, అవినీతికి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యానికి నిదర్శనంగా విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ ప్రైవేట్‌బడులు లేవు.ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు నడిచేవి. తెలంగాణలో 'కానిగ' బడులు అనేవారు.వాటిలో ఎలాంటి వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధంలేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం తలెత్తలేదు. మారిన పరిస్థితుల్లో పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, కొందరు అధికారుల అవినీతి, వీటన్నింటిని మించికొందరు నేతలు నీతులు వల్లిస్తున్నా విద్యావిధానంలో నానాటికీ రాజకీయ జోక్యం పెరగడంతో అందుకు రెట్టింపు స్థాయిలో ప్రభుత్వ విద్యలో నాణ్యత దిగజారిపోయింది, దిగజారిపోతున్నది. దీనికితోడు మమ్మీ,డాడీ చదువులపై మోజు పెరగడంతో దాన్ని ఆసరాగా తీసుకొని లాభసాటి వ్యాపారంగా మార్చుకున్నారు.బీదాబిక్కి జనం సైతం ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతులు లేక మరో దారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గత రెండు,మూడు దశాబ్దాలుగా మండల కేంద్రాలకు, ఆ తర్వాత మారుమూల గ్రామాలకు సైతం విద్యావ్యాపారం విస్తరించింది. మరొక పక్క తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని మిగిలినవన్నీ పక్కకు పెట్టి ఆకోణంలో అడుగులు వేస్తున్నారు. తమ పిల్లలను చదివించుకోవడమే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తున్నది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలసవచ్చి వాచ్‌మెన్లుగానో, లేక రోజువారీ కూలీలుగానో మరో ఏదైన చిన్నాచితక జీవనోపాధి చూసుకొని ఆ వచ్చే కొద్దిపాటి జీతంలోనే జాగ్రత్తగా పొదుపుచేసుకొని ఫీజులు కడుతున్నారు.అన్నింటికంటే ముఖ్యంగా చదువు అంటే ఇంజినీరింగ్, మెడిసిన్ అనే ధ్యేయంగా ఏడెనిమిది తరగతుల నుంచే అధికశాతం విద్యార్థులు ఈ చదువుల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు,ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతాయి.

ప్రాథమిక విద్యపరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య మరింత ఆందోళనకరంగా తయారైంది.విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఈ దశలోనే. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు పునాది లాంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలకదశ ఇదే. అందుకే ఈ స్థాయిలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు,ఒళ్లు పట్టించుకోకుండా ఒక తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికిమించిన శ్రమ చేస్తున్నారు. ఆ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరోఉన్నారు.అటు యాజమాన్యాలు పెట్టేఇబ్బందులు, ఇటు తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూడలేక మధ్యలో అడకత్తెరలాగా నలిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు వందల సంఖ్యలో ఉంటు న్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో మనోధైర్యాన్ని నింపాల్సిన గురువులే సూటిపోటి మాటలతో వేధించి అవమానపరచడంతో బంగారు భవిష్యత్ ఉన్నసాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నది వివరంగా లేఖరాసి,

## ఒక్క మాట

ఎవరు బాధ్యులో స్పష్టంగా వివరించి తనువు చాలించాడు. ఆ లేఖ పోలీసులకు లభించడంతో ఆ అధ్యాపకులపై కేసు నమోదు చేసి అరెస్టుచేసి జైలుకు పంపారు. ఆ తర్వాత మొన్న నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న బాలిక తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. చదువుల్లో వెనుక బడిందని ఉపాధ్యాయులు వేధించడం వల్లనే మనస్తాపంతో తమ కుమార్తె బలవన్మరణానికి పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు.తమకోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు,మరోకపక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా ఇలా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆ మధ్య కేంద్ర హోంశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2011 నుండి 2016 వరకు నలభైతొమ్మిదివేల రెండువందల ఇరవై తొమ్మిది మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలో ప్రతి గంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నారని జాతీయ నేరగణాంకాల విభాగం ఇటీవల పార్లమెంటుకు వెల్లడించింది. పరీక్షల ఒత్తిడి, యాజమాన్యాల వ్యవహారశైలితోపాటు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ వ్యవహారాలు లాంటివి కూడా తోడవుతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు ప్రధాని నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షల ఒత్తిడి ఎలా తట్టుకొని బయటపడాలనే విషయాన్ని తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాశారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి ఎలా జయించాలో అనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ప్రధానేకాదు ఎందరో మేధావులు, విద్యార్థులను ఈ ఒత్తిడి నుంచి బయటపడేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.అయినా ఏ మాత్రం తగ్గడం లేదు. పోటీ పెరిగే కొద్దీ ఆ స్థాయిలో ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. మరోకపక్క ప్రభుత్వ కళాశాలల్లో దేశవ్యాప్తంగా వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమేమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం కుంటుపడేస్తున్నారేమోననే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. ఇంటర్ విద్యాబోధనను, పరీక్ష నిర్వహణను పర్యవేక్షించాల్సిన ఇంటర్‌బోర్డు నిర్వాకంతో విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు నమ్మించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇంటర్మీడియేట్ రెండేళ్లకు పది నుంచి పదిహేను లక్షలరూపాయలు వసూలు చేసే యాజమాన్యాలు పుట్టుకొచ్చాయి. ఒక ఇంటర్‌స్థాయిలోనే తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార అంచనా.ప్రభుత్వ నిబంధనలను కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్నికార్పొరేట్ యాజమాన్యాలు అయితే విద్యాశాఖనే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. నిర్దిష్టమైన ఫీజులు వసూలుచేయాలని చట్టవిరుద్ధంగా ఏరూపంలో ఫీజులు పెంచి వసూలుచేసినా చర్యలు తప్పవని పాలకుల హెచ్చరికలను పట్టించుకునే పరిస్థితుల్లో కొన్ని యాజమాన్యాలు లేవు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు,సైన్స్‌ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలి, ఉండేలా నిబంధనలను రూపొందించారు.వీటిని పాటించేవారికే అనుమతులివ్వాలన్నారు. కానీ ఎన్నో జూనియర్ కాలేజీలు గాలి, వెలుతురు లేని గదుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా లెక్కకు మించి కుక్కుతున్నారు. ఆటస్థలాల సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం లేని ఎన్నో కాలేజీలు ఉన్నాయి. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోడు ప్రశ్నాపత్రాల లీక్‌లు, కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువుల తల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వెలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ●

# పనిగంటల పెంపు సమర్థనీయమేనా!

ఆళవందార్ వేణు మాధవ్

నాలుగు లేబర్ కోడ్‌లను బలవంతంగా అమలులోకి తెచ్చేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను దేశవ్యాప్తంగా కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. అదే సమయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు వివిధ చట్టాలను సవరిస్తున్నాయి. 22 ఫిబ్రవరి 2023న కర్ణాటక ప్రభుత్వం ఫ్యాక్టరీల చట్టం (కర్ణాటక సవరణ) బిల్లు 2023 అనే అటువంటి సవరణ బిల్లును ఆమోదించింది. మనదేశంలో నిత్యం శ్రామికుల పట్ల జరుగుతున్న దాడికి ఇది ఉదాహరణ. పాలకపక్షం లేదా సంకీర్ణం కొన్ని బిల్లులను ఆమోదించాలని నిర్ణయించిన తర్వాత, కొంతమంది ఎన్నికైన సభ్యులు వ్యతిరేకించినా, వ్యతిరేకించకపోయినా అది ఆమోదించబడుతుంది. ఈ కొత్త చట్టం పూర్తిగా కార్మిక వ్యతిరేక, పెట్టుబడిదారీ అనుకూల స్వభావాన్ని తెలియచేస్తుంది. రోజువారీ పని గంటలను తొమ్మిది నుండి పన్నెండు గంటలకు పెంచాలని, గరిష్టంగా వారానికి 48గంటలు పని చేయాలని ఈ బిల్లునుసమర్థిస్తూ కర్ణాటక లా, పార్లమెంటరీ మంత్రి శాసనసభలో మాట్లాడుతూ రోజుకు 12 గంటలు పని చేయడం తప్పనిసరి కాదు. అయితే యజమాని, ఉద్యోగి పరస్పరం అంగీకరించాలి. ఏ కార్మికుడైనా పని చేస్తే మొత్తం 48 గంటల పాటు వరుసగా నాలుగు రోజులు, అప్పుడు కార్మికులు మూడు రోజుల జీతం వీక్లీ ఆఫ్ పొందుతారని వెల్లడించడం జరిగింది. కార్మికుల, యాజమాన్యం పరస్పర అంగీకారం వాస్తవానికి ఉనికిలో లేదని కార్మికులందరికీ బాగా తెలుసు. చట్టం నిజమైన ఉద్దేశం చాలా స్పష్టంగా, కార్మికులను రోజుకు 12 గంటలు పని చేయమని చట్టబద్ధంగా బలవంతం చేయడానికి కంపెనీలు రేటు కంటే రెట్టింపు వేతనాలు చెల్లించాలి. కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇప్పుడు కార్మికుల ఓవర్‌టైమ్ వేతనాలు తగ్గించబడతాయి. కర్మాగారాలు, కార్యాలయాలలో రాత్రిషిఫ్టులలో పనిచేసేందుకు కూడా చట్టం మహిళలను అనుమతిస్తుంది. సాధారణంగా మహిళా ఉద్యోగుల



ప్రయోజనాలకు, తమ పరిరక్షణకు సంబంధించి లా చూపించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని హైకోర్టు కూడా ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వం ఈ సవరణను కోరడానికి అసలు కారణాలను చట్టం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెల్లడించారు. మహిళలకు పనిగంటలపై పరిమితులు ఉన్నాయి. దీన్ని సడలించాలని సాఫ్ట్‌వేర్ పరిశ్రమతోసహా ప్రతిచోటా ప్రభుత్వంపై చాలా ఒత్తిడి వచ్చింది. మహిళల భద్రతపై కర్ణాటక ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ప్రదర్శించేందుకు చట్టంలో కొన్ని నిబంధనలు చేశారు. దానిప్రకారం యజమానులు ఉంచాల్సిన భద్రతా చర్యల సుదీర్ఘ జాబితాకు లోబడి మహిళలు రాత్రి 7నుండి ఉదయం ఆరు గంటల మధ్య పనిచేయవచ్చు. లైంగిక వేధింపు చర్యలను నిరోధించడం లేదా పని ప్రదేశాలలో యజమాని లేదా ఇతర బాధ్యతగల వ్యక్తుల విధి అని చట్టం నిర్దేశిస్తుంది. రాత్రి షిఫ్టులలో మహిళా కార్మికులకు వారి ఇళ్ల నుండి, తిరిగి రావడానికి యజమానులు రవాణా సౌకర్యాన్ని అందించాలి, ప్రతి రవాణా వాహనంలో సిసిటివి, జిపిఎస్ అమర్చాలని చెప్పారు. మహిళలపై హింసపెరుగుతున్న నేపథ్యంలో ఈ నిబంధనలన్నీ కేవలం మాటలకు పరిమితం. పగటిపూట కూడా మహిళలు తమ పని ప్రదేశాలలో సురక్షితంగా లేరన్నది వాస్తవం. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా, ఇతర అధికారిక నివేదికల ప్రకారం, కర్ణాటకలో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2019లో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన మొత్తం కేసుల సంఖ్య 13,828 కాగా, 2021 నాటికి 14,468కి పెరిగింది. కొత్త చట్టం మొత్తం కార్మికుల ప్రయోజనాలకు గాని, మహిళా కార్మికులకు గాని ప్రయోజనం చేకూర్చేది కాదని చాలా స్పష్టంగా అర్థమైంది.నాలుగు అపఖ్యాతి పాలైన లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూనే వివిధ రాష్ట్రప్రభుత్వాలు తీసుకుం టున్న కార్మికవ్యతిరేక చర్యలపట్ల కార్మికులు జాగ్రత్త వహించాలి. ●

# అవినీతి నేతలు జవాబు ఇవ్వాల్సిందే!

సభావాట్ కళ్యాణ్

దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికార దర్పం వెళ్లదీస్తున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకేతాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలుంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే.సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా కోడై కూస్తోంది. ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదుర్కోవాలి. కడిగిన ముత్యంలా బయటపడాలి. అంతేగానీ ఇడి, సిబిఐ, ఐటిలను తిడుతూ అధికార పార్టీ బిజెపిపై దండెత్తి తమ అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కుదరదు. మొన్నటికి మొన్న కర్ణాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారా బట్టింది.అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తనతండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకొని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చారు. ఆ కేసులేమీ తొలగిపోలేదు.ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. లాలూప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రుల, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదనలో దొరికిన వారే. లిక్కర్‌స్కామ్ ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను గతంలో ఓమారు విచారించారు.మరోమారు విచారించేందుకు రంగం సిద్ధం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై సిఎం కెసిఆర్‌ను, బిఆర్ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బిజెపి తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె హుందాతనాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తుతాం. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచబోదని ఢిల్లీలో ఉన్న అధికార కాంక్షపరులకు గుర్తుచేస్తున్నాను. ప్రజల హక్కులకోసం ధైర్యంగా పోరాటం చేస్తామని కవిత చెప్పడంలో అర్థంలేదు. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అర్థంలేదు. యావత్తు తెలంగాణకు కవిత ప్రతినిధి ఏమీకాదు. అందువల్ల తమాయించుకుని మాట్లాడాలి. తెలంగాణ తలవంచదు కనుకనే పోరాటం చేసింది. అందుకే కేసులు ఎదుర్కోవడం వేరు, అధికార బిజెపిని నిలదీయడంవేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి.అవినీతి కేసులో విచారణ వేరు, రాజకీయ పోరాటం వేరు. నిజానికి ఉమెన్స్ డే రోజు కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు రావడంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే అంశంపై ఇప్పుడు సర్వత్రా చర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా ఇదే అంశంపై మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే లిక్కర్ స్కామ్ బయటకు వచ్చినప్పుడే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. ఈ క్రమంలో ఒకవేళ అరెస్ట్ చేస్తే పరిస్థితి ఏంటనేదానిపై ఇప్పుడు జనం చర్చించుకుంటున్నారు. అంతేకాదు బిఆర్ఎస్ నాయకులు కేంద్రప్రభుత్వంతో పాటు దర్యాప్తు సంస్థల తీరును తప్పుపడుతున్నారు. మోడీకి మూడిందని కొందరు అంటున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు తెలంగాణ ఆడబిడ్డ, ఎమ్మెల్సీ కవితకు నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రులు మండిపడుతున్నారు. కేంద్రప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారని అంటున్నారు. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు విమర్శకు పొంతనలేదు. ఈ విషయం మంత్రులు కూడా తెలుసుకోవాలి. కొంతమంది బిఆర్ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని దీమా వ్యక్తం చేస్తున్నారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ మరికొందరు నాయకులు చెబుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధంలేదని,కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు. ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢిల్లీ లిక్కర్‌స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలలోనే కాదు యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఎపికి చెందిన వైఎస్ఆర్‌సిపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయ్యారు.దీంతో ఎపిలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసిఆర్‌సిపి సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఎపి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఇప్పటివరకు ఈ అంశంపై స్పందించలేదు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పేరు తెరపైకి వచ్చిన దగ్గర నుంచి బిజెపితోపాటు కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతోంది. రేపో మాపో కవిత అరెస్ట్ తప్పదనే ప్రచారం జరిగింది. ఇదే అంశంపై బిఆర్ఎస్, బిజెపి మధ్య మాటల యుద్ధం కూడాకొనసాగుతోంది. లిక్కర్ స్కామ్ కేసులో తన పేరు రావడంతోనే కవితకు, మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకురావడం హాస్యాస్పదంగా ఉందంటూ సెటైర్లు వేస్తోంది. దీనికి బిఆర్ఎస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. ప్రస్తుతం మెజార్టీసభ్యులు పార్లమెంటులో బిజెపికి ఉన్నందున ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేలా చూడాలని మోడీసర్కారుపై ఒత్తిడి తెస్తోంది. మహిళ రిజర్వేషన్లపై పోరాటం చేస్తే తప్పులేదు. కవితను అంతా అభినందిస్తారు. కానీ లిక్కర్ స్కామ్‌లో వస్తున్న ఆరోపణలపై ఇప్పటి వరకు కవిత ఎక్కడా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియందికాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్నవారితో వివరాలను రాబట్టిన తరువాత ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఎందుకంటే కవితను గతంలోనే ఓమారు ఇడి విచారించింది. ఆ విషయం మరచిపోరాదు. ●

# ప్రకృతి వైపరీత్యాలను కట్టడిచేసేందుకు భావితరం టెక్నాలజీ వినియోగం ఎంతో మేలు

## ఎన్డీడిఆర్ఆర్ సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రకృతి వైపరీత్యా లనష్టాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని భవిష్యత్ టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలని ప్రధానిమోడీ సూచించారు. ప్రకృతి భీభత్సాల్లో జరిగే నష్టాలనునివారించేందుకు భావితరం టెక్నాలజీలను మూలవనరులుగా వినియోగిస్తే నష్టం సాధ్యమైనంతగా తగ్గించు కోవచ్చని, సానుకూలదృక్పథంతో వ్యవ హరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నష్టం తగ్గింపుపై టెక్నాలజీ వినియోగం అన్న అంశంపైనిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలపై తక్షణ స్పందనతోపాటు సానుకూల ధృక్పథం ఎంతో అవసరమని అన్నారు. స్వాతం త్ర్యం వచ్చిన ఐదు దశాబ్దాల తర్వాత కూడా ప్రకృతి ఉపద్రవాలను అధిగమించేందుకు సరైన చట్టం లేదని ఆయన ఆందోలన వ్యక్తంచేసారు. గుజరాత్‌లోని కచ్‌లో 2001లో భారీ భూకంపం సంభవించిందని అప్పుడే రాష్ట్రంలో ఉపద్రవ నివారణ చట్టం ఇచ్చిందని అన్నారు. ఈ చట్టంపరిగణనలోనికి తీసుకుని కేంద్రం జాతీయ ఉపద్రవ నివారణ పర్యవేక్షణ చట్టాన్ని 2005లో అమలుకు తెచ్చిందని మోడీ గుర్తుచేసారు. ఆ తర్వాత జాతీయ ఉపద్రవ నివారణ ప్రాధికారసంస్థను కూడా ఏర్పాటుచేసామని ప్రధాని అన్నారు. ఇలాంటి ఉపద్రవాలను ఎదుర్కొనేందుకువీలుగా భావితరం టెక్నాలజీ అత్యంతమేలుచేస్తుందని స్థానిక మౌలికవనరులను కూడా అవసరానికి తగినట్లు వినియోగించు కోగలుగుతామన్నారు. టర్కీ, సిరియాల్లో జరిగిన భారీ భూకంపాల తర్వాత భారత్ అందించిన సేవలను యావత్తు ప్రపంచం ప్రశంసించిందని ఆయన అన్నారు. ఇదే సదస్సులో హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ టర్కీ సిరియాల్లో భారత ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు అందించిన సేవలను ప్రశంసించారు. గత నెలలో సంభవించిన భారీ భూకంపంలో 50వేల మంది కిపైగా చనిపోయారని, అనేక మంది ఈ రెండుదేశాల్లోను తీవ్ర గాయాల పాలయ్యారన్నారు. ఈసదస్సులోనే ప్రధాని సుభాష్‌చంద్రబోస్ అపద ప్రబంధన్ పురస్కార్ 2023 అవార్డులను బహూకరించారు. ఒడిశా రాష్ట్ర మేనేజ్‌మెంట్ అథారిటీ, మిజోరమ్‌లోని లుంగ్లీఫైర్‌స్టేషన్‌లకు ఈ అవార్డులు దక్కాయి.

# రూ.1.96 లక్షలకోట్లతో పంజాబ్ ఆమ్ ఆద్మీ బడ్జెట్

**అమృత్‌సర్, మార్చి 10:** వ్యవసాయం, విద్య, ఆరోగ్యరంగాలకు ఎక్కువప్రాధాన్యతకల్పించి కేటాయింపులు పెంచి పంజాబ్‌ప్రభుత్వం కొత్త బడ్జెట్‌ను అసెంబ్లీలోప్రవేశపెట్టింది. 2023:24 సంవత్సరానికిగాను పంజాబ్ ఆర్థిక మంత్రి హార్‌పాల్‌సింగ్ చీమా కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గత బడ్జెట్‌కంటే కొత్త బడ్జెట్ 26శాతం ఎక్కువ అని 1,96,462 కోట్ల రూపాయలుగా ఉందని ఆర్థిక మంత్రి వివరించారు. ఆప్ ప్రభుత్వం మొదటిపూర్తిస్థాయి



బడ్జెట్‌నుప్రవేశపెట్టినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్‌ప్రభుత్వం మొదట ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను జూన్‌లో ప్రవేశ పెట్టింది. ఆ తర్వాత పూర్తి స్థాయి తొలిబడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. 13,888 కోట్లరూపాయలు వ్యవ సాయం అనుబంధ రంగాలకు కేటాయించారు. గత ఏడాదికంటే 20శాతం కేటాయింపులు పెంచారు. చకొత్త వ్యవసాయ విధానం అమలుకు తెస్తామని, నిపుణులతో కూడిన కమిటీని నియమించనున్నట్లు తెలిపారు. అలాగే విభిన్న పంటల సాగుకోసం ప్రత్యేకించి వెయ్యికోట్లు కేటాయించారు. బాస్మతి పంట కొనుగోళ్లకోసం ప్రత్యేకనిధిని ఏర్పాటుచేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. ప్రభుత్వం ప్రకృతివైపరీత్యాలనుంచి ఆదుకునేందుకు వీలుగా పంటలబీమా పథకం భావ్ అంతర్ భుగ్తన్ యోజన పథకాన్ని అమలుకు తెచ్చింది. నేరుగా వరిసాగుకోసం 125 కోట్లు కేటాయించారు. అలాగే పప్పుదినుసులు, అవసరమైన విత్తనాల కొనుగోలుకు కూడా ఈ మొత్తం వినియోగిస్తారు. ఇక వరిదుబ్బులదగ్ధం కేసులకు సంబంధించి చీమా మాట్లాడుతూ ఈ సంఘటనలు దాదాపుగా 30శాతం తగ్గించామన్నారు. ఉచిత విద్యుత్ సబ్సిడీకి 9331 కోట్లు కేటాయించామని, కొత్త బడ్జెట్‌లో ఈమొత్తంకేవలం వ్యవసాయ రంగానికి మాత్రమే అమలుచేస్తామని వివరించారు. ఇక ఆరోగ్యరంగపరంగా 10.50 లక్షలమందికి ఆమ్ ఆద్మీ క్లినిక్‌లద్వారా చికిత్సలు అందించామని చెప్పారు. 26,797 కొలువులు ఇప్పటివరకూ తమ ప్రభుత్వంలో కల్పించినట్లు తెలిపారు. స్థూల దేశీయోత్పత్తిలో రాబడి లోటును 3.32శాతం, ఆర్థికలోటు 4.98శాతానికి కట్టడిచేసినట్లు చీమా వివరించారు. ప్రభుత్వ వ్యయం కింద 74,620 కోట్లరూపాయలు కేటాయించామని, గత ఏడాది బడ్జెట్‌కంటే ఈసారి ప్రభుత్వ వ్యయం 12శాతంపెరిగిందని ఆర్థిక మంత్రి అసెంబ్లీలో వివరించారు. ఇక మూలధన వ్యయం కింద 11,782 కోట్లుగా ఉందని, గత ప్రభుత్వ బడ్జెట్‌కంటే 22శాతం అధికంగా ప్రతిపాదించామన్నారు.

# ఇమ్రాన్ నాన్‌బెయిల్‌బుల్ వారంట్ రద్దు ప్రభుత్వసంస్థలకు సమన్లు జారీచేసిన కోర్టు

ఇస్లామాబాద్, మార్చి 10: పాకిస్థాన్‌లోని ఉన్నతన్యాయస్థానం మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జారీచేసిన నాన్‌బెలయిబుల్ అరెస్టు వారంట్‌ను సస్పెండ్‌చేసింది. ప్రభుత్వ సంస్థలపై ఇటీవల చేసిన ఆవేశ పూరిత ప్రసంగాలపై బెలూచిస్తాన్ ప్రాంతంలో ఆయనపై కేసులునమోదయ్యాయి. దీనితో న్యాయస్థానానికి హాజరుకాకపోవడంతో నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఒకపౌరుడు దాఖలుచేసిన పిటిషన్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారంట్ జారీ అయింది. ప్రభుత్వసంస్థలు, ఇతర రాజ్యాంగబద్ధ సంస్థలపై విద్వేషపూరిత ప్రచారంచేయడంపై ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. క్వెట్టాలోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జారీచేసిన ఈ ఉత్తర్వులపై పిటిఐ బెలూచిస్తాన్ స్పెషల్ కోర్టులో అప్పీలుచేసింది. క్వెట్టాపోలీస్‌స్టేషన్‌లో నమోదయిన ఎఫ్ఐఆర్‌ను రద్దుచేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది.



హైకోర్టు న్యాయమూర్తి జహీర్ ఉద్ దిన్ కకర్ అరెస్టు వారంట్‌ను సస్పెండ్‌చేసి విచారణను రెండువారాలపాటు వాయిదా వేసారు. అంతేకాకుండా బెలూచిస్తాన్ ఐజి, ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్; ఎస్ఎస్‌పి లీగల్, ఎస్‌హెచ్‌ఒలకు నోటీసులు జారీచేసారు. 70 ఏళ్ల ఖాన్‌ను అరెస్టుచేయాలని క్వెట్టా జ్యుడిషియల్‌మేజిస్ట్రేట్ ఆదేశించి కోర్టుకు హాజరుపరచాలని సూచించారు. గత ఏడాది ఏప్రిల్‌లో పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత ఇమ్రాన్‌ఖాన్‌పై మొత్తం 76 కేసులునమోదయ్యాయి. తోషాఖానా కేసుకు సంబంధించి జమన్‌పార్క్ నివాసంలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ప్రభుత్వంపై తీవ్ర విమర్శలుచేసారు.

## రెండు మగ ఎలుకలకు ఉమ్మడి సంతానాన్ని సృష్టించిన జపాన్ శాస్త్రవేత్తలు

**టోక్యో, మార్చి 10:** జంతువుల ప్రత్యుత్పత్తి ప్రక్రియలో జపాన్ శాస్త్రవేత్తలు వినూత్న ప్రయోగాన్ని విజయవంతం చేశారు. రెండు మగ ఎలుకలకు ఉమ్మడి సంతానాన్ని సృష్టించారు. తాజా పరిశోధనను జపాన్‌లోని క్యుషు, ఒసాకా విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు నిర్వహించారు. వీరు తమ ప్రయోగం కోసం తొలుత ఓ మగ ఎలుక చర్మ కణాలను తీసుకున్నారు. ఆ చర్మ కణాలను మూలకణాలుగా మార్చారు. వాటి నుంచి వై క్రోమోజోమ్‌లను తొలగించారు. ఆ స్థానంలో ఎక్స్ క్రోమోజోమ్‌లను ప్రవేశపెట్టారు. ఆ కణాలు అండాలుగా తయారయ్యేలా చేశారు. ఆ తర్వాత ఆ అండాలను మరో ఎలుక వీర్యంతో ఫలదీకరణ జరిపించారు. ఈ విధానంలో మొత్తం 600 పిండాలు తయారయ్యాయి. వాటిని సరోగేట్ ఎలుకలో ప్రవేశపెట్టగా..అది ఏడు ఎలుకలకు జన్మనిచ్చింది. అవి ఆరోగ్యంగా ఉన్నాయి. ఈ ఎలుక పిల్లలకు జీవశాస్త్రపరంగా రెండు తండ్రి ఎలుకలు(బయోలాజికల్ ఫాదర్స్) ఉన్నట్లు లెక్క. మానవవులపైనా ఇలాంటి ప్రయోగాలు మరో పదేళ్లలో సాధ్యం కావొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.


## సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ రంగాల్లో మహిళలు

**అమెరికాకంటే భారత్‌లోనే ఎక్కువ బడ్జెట్ అనంతర వెబినార్‌లోప్రధానిమోడీ**

**న్యూఢిల్లీ, మార్చి 10:** ఇంజనీరింగ్, సైన్స్ టెక్నాలజీ రంగాల్లో మహిళల ఎన్‌రోల్‌మెంట్ రాను రాను పెరుగుతున్నదని, అమెరికా, బ్రిటన్ ఇతర అభివృద్ధి చెందిన దేశాలకంటే భారత్‌లో వీరిశాతం పెరుగుతున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. బడ్జెట్ అనంతర వెబినార్‌లో మాట్లాడుతూ ఈరంగాల్లో మహిళలు 42శాతం పెరిగారని అమెరికాకంటే భారత్‌లోనే వీరి చేరికలు పెరుగుతున్నాయని ఇదొక మంచిపరిణామంగా ఆయన చెప్పారు. మహిళాభివృద్ధితో పాటు మహిళల నేతృత్వంలో అభివృద్ధిస్థాయికి భారత్ చేరిందని మోడీ అన్నారు. ముద్రా రుణాలపై మాట్లాడుతూ 70శాతం లబ్దిదారులు ముద్రారుణాల్లో మహిళలే ఉన్నారని, వీటివల్ల వారి కుటుంబాలకు రుణభారం తగ్గడంతోపాటు వారికి ఆదాయ వనరులు పెరుగుతు న్నాయ న్నారు. స్వయం సహాయక బృందాలు వీటిలో క్రియాశీలకంగా ఉన్నారన్నారు. ఈ బృందాల్లో కూడా యూనికార్న్‌లను సృష్టించేస్థాయి ఉందని ఆయన అన్నారు. నారిశక్తి ఇపుడు కీలకపాత్ర పోషిస్తోందని, విభిన్నరంగాల్లో మహిళలు అద్వితీయంగా రాణిస్తున్నారన్నారు. ప్రనతి రంగంలోను మహిళల ప్రమేయం భారత్‌లోపెరిగిందని, భారత ప్రగతి, అభివృద్ధి వేగవంతం చేయడంలో మహిళలు కూడా ఇపుడు అగ్రశ్రేణిపాత్ర పోషిస్తున్నారన్నారు. జి20 సదస్సులో కూడా మహిళాధారిత అభివృద్ధికూడా ఒక చర్చనీయాంశం అవుతున్నదని అన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో భారత్ ఈదిశగానే ముందుకు పోతున్నదని, ఇపుడు ప్రపంచ వేదికలపైకి ఈ అంశాన్ని తీసుకువస్తున్నదన్నారు. జి20 సదస్సులో మహిళల ఆధారిత అభివృద్ధి అన్న అంశంపైనా ఒక చర్చ నిర్వహించనున్నట్లు అజెండాలో కూడా చేరిందని ప్రధానిపేర్కొన్నారు.

# పుల్వామా అమర జవాన్ల భార్యల అరెస్ట్

**జైపూర్, మార్చి 10:** పుల్వామా ఉగ్ర దాడిలో మరణించిన అమరవీర జవాన్‌ల భార్యలను రాజస్థాన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలు డిమాండ్లతో ముగ్గురు సిఆర్‌పిఎఫ్ జవాన్ల భార్యలు జైపూర్‌లోని సచిన్ పైలట్ ఇంటి ఎదుట అమరణ దీక్ష చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం దీక్షను భగ్నం చేసి, స్థానిక స్టేషన్‌కు తరలించారు పోలీసులు. కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ నివాసం ఎదుట ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఈ ముగ్గురు మహిళలు నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ క్రమంలో సచిన్ పైలట్ ఆ ముగ్గురితో మాట్లాడినా కూడా స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారు. దీంతో తమ దీక్షను అమరణ దీక్షగా మార్చుకున్నారు వాళ్లు. అయితే శుక్రవారం ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి స్థానిక పిఎస్‌కు తరలించారు. అరెస్ట్ క్రమంలో పోలీసులు ఆ మహిళలతో దురుసుగా ప్రవర్తించగా, సచిన్ పైలట్ పోలీసుల తీరును తప్పుబట్టారు. మరోవైపు ఈ ఉదంతంపై జాతీయ మహిళా కమిషన్ మండిపడింది. వితంతువులపై భౌతిక దాడి జరిగిందంటూ రాజస్థాన్ డిజిపి లేఖ రాసి, ఘటనపై వివరణ కోరింది.



అయితే రాత పూర్వకంగా స్పష్టమైన హామీ ఇస్తేనే దీక్ష విరమిస్తామని చెబుతూ, దీక్షను కొనసాగించారు వాళ్లు. మరోవైపు బిజపి ఈ పరిణామాల ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతోంది. అయితే దీనిని రాజకీయం చేయడం సరికాదని అంటున్నారు సిఎం గెహ్లాట్. జమ్మూ కశ్మీర్ పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14వ తేదీన శ్రీనగర్ జాతీయ రహదారిపై పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది కాన్వాయ్ మీద ఆత్మాహుతి దాడికి ఉగ్రవాదులు తెగబడ్డారు. ఈ దాడిలో 40మంది జవాన్లు అమరులు కాగా, దేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

# మూడోసారి చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్

**బీజింగ్, మార్చి 10:** చైనా అధ్యక్షుడిగా షీ జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. ముచ్చటగా మూడోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టారు. మరో ఐదేళ్ల పాటు జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ చైనా పార్లమెంట్ శుక్రవారం ఆమోదముద్ర వేసింది. దీంతో చైనా దేశానికి ఆయన జీవితకాల అధినాయకుడిగా ఉండేందుకు మార్గం లభించినట్లయింది. గతేడాది అక్టోబరులో జరిగిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సిపిసి) కాంగ్రెస్ సమావేశాల్లో 69యేళ్ల జిన్‌పింగ్‌ను మరోసారి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న విషయం విదితమే. దీంతో సిపిసి వ్యవస్థాపకుడు మావో తర్వాత మడోసారి పార్టీ పగ్గాలు అందుకున్న తొలి నేతగా జిన్‌పింగ్ ఘనత సాధించారు. సిపిసిలో



ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగించడంతో మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. సాధారణంగా సిపిసి నిర్ణయాలనే యాంత్రికంగా అమలు చేస్తూ రబ్బర్ స్టాంప్ పార్లమెంట్‌గా పేర్కొందిన నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ జిన్‌పింగ్‌ను మూడోసారి అధ్యక్షుడిగా శుక్రవారం ఎన్నుకుంది. మొత్తం 2,950 మందికిపైగా సభ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక తర్వాత జిన్‌పింగ్ రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఇక జిన్‌పింగ్ అత్యంత సన్నిహితుడు హాన్ ఝెంగ్‌ను దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మరోవైపు ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యంగా గుర్తింపు తెచ్చుకున్న చైనా సాయుధ దళాలకు అధిష్ఠానమైన కేంద్ర మిలిటరీ కమిషన్ చైర్మన్‌గానూ జిన్‌పింగ్‌నే ఎన్నుకుంటే నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ శుక్రవారం తీర్మానించింది. దీంతో అధికారాల్నీ మళ్లీ జిన్‌పింగ్ చేతుల్లోకే వెళ్లాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశాధ్యక్షుడిగా, మిలిటరీ కమిషన్ చైర్మన్‌గా చైనాలోని మూడు అధికార కేంద్రాలకు ఆయన నాయకుడిగా కొనసాగనున్నారు. దీంతో ఇక జిన్‌పింగ్ జీవితకాలం అధికారంలో ఉండనున్నట్లు తెలుస్తోంది. 2012లో చైనా కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జిన్‌పింగ్ తొలిసారి నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పదేళ్ల పదవీకాలంలో ఆయన, చైనా కమ్యూనిస్టు అధినాయకుడు మావో జెడాంగ్ తర్వాత అంతటి శక్తిమంతమైన నేతగా ఆవిర్భవించారు. సాధారణంగా చైనాలో ఉన్నత నాయకులెవరూ రెండుసార్లకు మించి పదవిలో కొనసాగకూడదనీ, 68 యేళ్లు నిండిన తర్వాత రిటైరైపోవాల్సిందేనని మావో తర్వాత పగ్గాలు చేపట్టిన డెంగ్ జియావోపింగ్ నిర్దేశించారు. అయితే ఈ నిబంధనను మారుస్తూ 2018లో జిన్‌పింగ్ ప్రభుత్వం రాజ్యాంగంలో కీలక సవరణ చేసింది. దీంతో రెండు పర్యాయాల పదవీకాల పరిమితి నుంచి దేశాధ్యక్షుడికి మినహాయింపు కల్పించింది. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ మూడోసారి పగ్గాలు చేపట్టేందుకు ఆ సవరణ మార్గం కల్పించింది. ఇక జిన్‌పింగ్ చైనాకు ముచ్చటగా మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

## బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ నివాసం, లాలూ అల్లుడి ఇళ్లలో ఇడి సోదాలు

**న్యూఢిల్లీ, మార్చి 10:** ల్యాండ్స్ ఫర్ జాబ్స్ స్కాంలో బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌కు చెందిన ఢిల్లీలోని నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) శుక్రవారం సోదాలు నిర్వహించింది. బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, ముంబయిలోని ఆయన కుటుంబానికి చెందిన పలు చోట్ల ఈ సోదాలు జరిగాయి. బీహార్ మాజీ సిఎం లాలూ ప్రసాద్‌యాదవ్ సన్నిహితుడైన ఎమ్మెల్యే అబుదొజానాకు చెందిన పాట్నాలోని ఇంట్లో



కూడా ఇడి సోదాలు జరిపింది. ఇదే కేసులో ఇడి అధికారులు ఉత్తర్‌ప్రదేశ్ ఘజియాబాద్‌లోని సమాజ్‌వాదీ పార్టీ నేత జితేంద్రయాదవ్ నివాసంలోనూ సోదాలు జరిపింది. జితేంద్ర లాలూయాదవ్ కుమార్తె రాగిణి భర్త అన్నది గమనార్హం. కొద్దిరోజుల క్రితం లాలూతోపాటు ఆయన భార్య రబ్రీదేవిని సిబిఐ ప్రశ్నించింది. సిబిఐ నివేదిక ఆధారంగా మనీలాండరింగ్ కేసులో ఇడి తనిఖీలు చేపట్టింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో లాలూ రైల్వేమంత్రిగా పని చేశారు. 2008..2009 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి లంచంగా లాలూ కుటుంబ సభ్యులు భూములు, ఇతర ఆస్తులను తీసుకున్నట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఇదే కేసులో నిందితులపై మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉండటంతో ఇడి తనిఖీలు చేపట్టింది.

## కాంగోలోని ఓ గ్రామంపై విరుచుకుపడ్డ ఐఎస్ ఉగ్రసంస్థ, 36మంది మృతి

**గోమా, మార్చి 10:** ఆఫ్రికా దేశం డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో(డిఆర్‌సి)లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థకు చెందిన అలైడ్ డెమొక్రటిక్ ఫోర్సెస్(ఎడిఎఫ్) జరిపిన హత్యాకాండలో 36మంది పౌరులు మృతి చెందినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. నార్త్ కివు ప్రావిన్స్‌లోని ముకొండి గ్రామంలోకి కత్తులు, తుపాకులతో ప్రవేశించిన ఉగ్రవాదులు ఇళ్లకు నిప్పుపెట్టి, విధ్వంసం సృష్టించారు. స్థానిక పౌరులపై తుపాకులు, కత్తులతో దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 36మంది చనిపోగా, పలువురు గాయపడ్డారు. కొందరు మహిళలను ఉగ్రవాదులు ఎత్తుకుపోయినట్లు తెలుస్తోంది. తూర్పు కాంగోపై ఆధిపత్యం కోసం దాదాపు 120 సాయుధ ముఠాలు పని చేస్తున్నాయి. వాటిలో ఎడిఎఫ్ నార్త్ కివులో చురుగ్గా ఉంది. ఈ ఉగ్రసంస్థ గురించి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. మహిళలు, బాలికల్ని అపహరించి అత్యాచారాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.



## రేప్‌కేసు నిందితుడి ఇంటిని కూల్చివేసిన పోలీస్‌సిబ్బంది!

**భోపాల్, మార్చి 10:** మధ్యప్రదేశ్‌లోని ఒక అత్యాచారంకేసునిందితుడి ఇంటిని మహిళా కానిస్టేబుళ్లు స్వయంగా బుల్‌డోజర్‌సాయంతో కూల్చివేసారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతున్న బుల్‌డోజర్‌న్యాయం ఇపుడు ఇండోర్‌కు సైతం ఎగబాకింది. అత్యాచారం అనేది ఎంతో హేయకరమైన చర్య అని పోలీసులు మంచి పనిచేసారని ఇలాంటి నిందితులకు ఇదే సరైన శిక్ష అని పేర్కొన్నారు. భోపాల్‌కు 250 కిలోమీటర్ల దూరంలోని దామోహ్‌లో ఒకమైనర్ బాలికను సామూహిక అత్యాచారంచేసినట్లు కేసు నమోదయింది. ముగ్గురు వ్యక్తులను ఈకేసులో అరెస్టుచేసారు. నాలుగో నిందితుడు కౌశల్‌కిషోర్ చౌబే పరారీలో ఉన్నాడు. ఆక్రమిత స్థలంలో ఆతడు అక్రమంగా ఇంటినినిర్మించినట్లుపోలీసులు గుర్తించారు. వెంటనే ఆ ఇంటిని బుల్‌డోజర్‌తో కూల్చివేసారు. బుల్‌డోజర్‌ను ఒక మహిళా పోలీస్ అధికారుల బృందం కొనసాగించింది. రాణే స్టేషన్ అధికారి ప్రశితా కుర్మి మాట్లాడుతూ తమ అధికారులు మంచి పనిచేసారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు చోటులేకుండా కఠిన చర్యలు ఇలాగే ఉండాలని అభిప్రాయపడింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 440, మృతి ముగ్గురు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,89,512

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 440 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,512కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,439 మంది కోలుకోగా 3294 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,779కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,129కి చేరగా,79,89,286 మంది వరకు కోలుకున్నారు.1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,358కి చేరింది. అందులో 67,58,303మంది కోలుకున్నారు.

## ప్రపంచదేశాల్లో 68.12 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

### 68.10 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.12 కోట్లమందికికరోనాసోకి 68.10 లక్షలమంది చనిపోయారు. మరో 40,372 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.68 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 20.21 లక్షలమంది చనిపోయారు. మరో 6485 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.14 లక్షలమంది చనిపోయారు. మరో 7555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.25 లక్షలమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో ఇప్పటివరకూ 21.46 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.38 లక్షలమంది చనిపోయారు. మరో 15,547 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు.మరో 10,182 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.05 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,760 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.


## మంటల్లో చిక్కుకున్న బస్సు, కండక్టర్ మృతి

**బెంగళూరు, మార్చి 10:** బస్టాప్ వద్ద పార్క్ చేసి ఉన్న ఓ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అదే సమయంలో బస్సులో కండక్టర్ నిద్రించగా, బస్టాప్‌లోని రెస్ట్‌రూంలో డ్రైవర్ నిద్రించడానికి వెళ్లాడు. దీంతో కండక్టర్ ఈ ప్రమాదం బారినపడి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఈ ఘటన బెంగళూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బెంగళూరులోని లింగధీరహల్లిలో బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎంటిసి) బస్టాండ్‌లో ఆగి ఉన్న బస్సులో అగ్నిప్రమాదం జరిగింది. బిఎంటిసి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అదే సమయంలో ఆ బస్సులో కండక్టర్ నిద్రపోతు న్నాడు. దీంతో అతను మంటల్లో చిక్కుకుని 80శాతం కాలిన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే బస్సు డ్రైవర్ ప్రకాశ్ ఆ సమయంలో బస్టాప్‌లోని



రెస్ట్ రూంలో నిద్ర పోవడంతో అతను సురక్షితంగా ఉన్నాడు. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని ఆర్‌టిసి డిసిపి పేర్కొన్నారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు అధికారులు.

## జర్మనీలో కాల్పులు, 8మంది మృతి బైబిల్ పఠనం జరుగుతుండగా ఘటన



**హాంబర్గ్, మార్చి 10:** జర్మనీలోని హాంబర్గ్ నగరంలో కాల్పులు కలకలం సృష్టించాయి. జెహోవా విట్‌నెస్ సెంటర్‌లో జరిగిన కాల్పుల ఘటనలో 8మంది చనిపోగా, పలువురు గాయపడ్డారని శుక్రవారం స్థానిక పోలీసులు వెల్లడించారు. గురువారం రాత్రి 9 గంటలకు ఈ కాల్పుల ఘటన జరిగిందని వారు తెలిపారు. మృతుల్లో కాల్పులకు పాల్పడిన నిందితుడు కూడా ఉన్నాడు. విట్‌నెస్ సెంటర్‌లో దుండగుడు కాల్పులు జరుగుతుండగా..అప్రమత్తమైన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు స్థానిక ప్రజలు బయటకు రాకుండా అలారం మ్రోగించారు. అందరూ ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ఈ కాల్పుల వెనుక దుండగుడి ఉద్దేశమేమిటన్నది తెలియదని స్థానిక అధికారి తెలిపారు. ప్రతివారం విట్‌నెస్ సెంటర్‌లో నిర్వహించే బైబిల్ పఠనానికి హాజరు కావడంలో భాగంగా జనం అక్కడికి చేరుకున్న సమయంలో ఈ కాల్పుల ఘటన జరిగింది. క్రిస్టియన్ మతానికి చెందిన జెహోవా విట్‌నెస్ సెంటర్‌కు చెందినవారు అహింస గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం సాగిస్తారు. జర్మనీలో ఈ మతానికి చెందినవారు 1,75,000మంది ఉన్నారు. హాంబర్గ్‌లో వీరి సంఖ్య 3800 అని స్థానిక మీడియా పేర్కొంది.

# రామన్నపాలెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులు ఎంపీడీవో



మొగల్తూరు మార్చి 10 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమృత సరోవర్ లో గ్రాంటైన రూ 3,12,517, రూపాయలు మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధి ఉప్పు చెరువు పూడిక తీత పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ ఆర్సీ ఆనంద్ కుమార్ శుక్రవారం పనులను క్షేత్రస్థాయిలో జరుగుచున్న పనులను పరిశీలించారు అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పని నాణ్యత ప్రమాణాలు కలిగి ఉంటే కొలతలు ఇచ్చి పని చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు వేతన దారులతో మాట్లాడుతూ త్రవిన మట్టిని గట్టు పై భాగములో సక్రంగా వేయాలని సూచించారు వారు పనిచేసిన కొలతలు బట్టి కూల్ రేటు ఎంతో తెలుస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బందెల ఎలీషా ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# అన్ని విద్యాసంస్థల్లో నూలు పురుగుల టాబ్లెట్స్ పంపిణీ ఎంపీడీవో



మొగల్తూరు మార్చి 10 ప్రభాతవార్త : అన్ని విద్యాసంస్థల్లోనూ నూలు పురుగు ట్యాబ్లెట్లు పంపిణీ మొగల్తూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలోనూ, ప్రభుత్వ కాలేజీల్లోనూ ప్రైవేట్ పాఠశాలలోనూ విద్యార్థిని విద్యార్థులకు నూలు పురుగుల టాబ్లెట్స్ ను స్థానిక ఉపాధ్యాయుల చేత శుక్రవారం పంపిణీ నిర్వహించారు కొన్ని పాఠశాలల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ ఆర్ సి ఆనంద్ కుమార్, మరియు ప్రభుత్వం వైద్యాధికారి చేతుల మీదగా పంపిణీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ డీ వార్మింగ్ డే లో భాగంగా బాల బాలికలకు అందరికీ మధ్యాహ్నం భోజనం అనంతరం టాబ్లెట్లు వేయవలసిందిగా ఆయా ప్రధానోపాధ్యాయులను కోరారు అదేవిధంగా ఈ నూలి పురుగుల టాబ్లెట్లు ముందుగా అసెంబ్లీ లోను పేరెంట్స్ కమిటీ లోను తల్లుల కమిటీల్లోను వాటి గురించి తెలియజేయవలసిందిగా ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు కాలేజీల ఉపాధ్యాయులు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జనసేన "ఛలో మచిలీపట్నం" విజయవంతం చేయండి



పెనుమంట్ర, మార్చి-10, ప్రభాతవార్త: మచిలీపట్నంలో ఈనెల 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుక "ఛలో మచిలీపట్నం" కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ఆచంట నియోజకవర్గం ఇంచార్జ్ చేగొండి సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు. మార్టేరు లో వరాహ నరసింహ స్వామి గుడి మండపంలో నిర్వహించిన ఆచంట నియోజకవర్గం జనసేన పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలతో చలో మచిలీపట్నం కార్యక్రమం పై చర్చించి వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం "చలో మచిలీపట్నం" పోస్టర్ ను సూర్య ప్రకాష్ , జిల్లా నాయకులు మండల అధ్యక్షులు జనసేన కార్యకర్తలు సమక్షంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండలం అధ్యక్షులు కొండవీటి శ్రీనివాస్, ఆచంట మండల అధ్యక్షులు, జవ్వాది బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు వెంగలదాసు దానయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ ముంతాజ్ బేగం ఆలీ, జిల్లా సంయుక్త కార్యదర్శి రావి హరీష్, ఆచంట మండల వైస్ ఎంపీపీ ఎర్రగొప్పుల నాగరాజు, కార్యనిర్వహణ కమిటీ సభ్యుడు తోట సురేంద్ర, జనసేన సీనియర్ నాయకులు మరియు గ్రామ అధ్యక్షులు ఎంపీటీసీలు, జనసేన నాయకులు, క్రియాశీలక వాలంటీర్స్, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ ఆలయానికి శంకుస్థాపన



జీలుగుమిల్లి, మార్చి-10, ప్రభాతవార్త: మండలంలోని పి అంకంపాలెం రామాలయం ప్రాంగణంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు యాదవ్ సునీత దంపతుల చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ దేవాలయం నిర్మాణానికి హైదరాబాదుకు చెందిన పెరవలి లక్ష్మీ నరసింహ శాస్త్రి ముందుకు వచ్చినట్లు అర్చకులు తనికెళ్ళ రామకృష్ణ శర్మ, వాసు దేవ దత్తాశర్మ విలేకరులకు తెలిపారు. సుమారు రూ. 10.00 లక్షల వ్యయంతో ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుడి శంకుస్థాపన లో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధన, వాస్తు పూజ, మండపారాధన, భూమి పూజ, శంకుస్థాపన, మహా సుదర్శన యాగం, పూర్ణాహుతి పూజలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరాజు, జంపన మోహన్ రాజు, ఈడ వెంకటేశ్వర్లు, పత్తి సుబ్బారావు, దాకారపు లక్ష్మయ్య, పెద్ద గొల్ల మొలకాల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యక్రాంతమవుతుంది కాపాడండి - యాండ్ర రఘుబాబు




జీలుగుమిల్లి, మార్చి-10, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఓ ప్రభుత్వ భూమిని (సర్వే నెంబర్ 103) గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి అన్యాక్రాంతం చేస్తున్నాడని, దయచేసి ఆ భూమిని అతని నుండి కాపాడాలని జీలుగుమిల్లికి చెందిన యాండ్ర రఘు బాబు శుక్రవారం ప్రభాత వార్త ముందు వాపోయాడు. వివరాల్లోకి వెళితే జీలుగుమిల్లిలో గత కొన్ని సంవత్సరములుగా శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ఈ భూమిలో ఉత్సవ కమిటీ నిర్వహిస్తూ వస్తుంది. రెండు ఎకరాల 30 సెంట్లు ఉన్న ఈ భూమిని ఇప్పటికే ఎక్కువ మొత్తంలో ఆక్రమణకు గురైందని ఆయన ఆరోపించాడు. ఈ భూమి పది మందికి అవసరం అయిందని, ఉత్సవాలు నిర్వహణకు అనుకూలంగా ఉందని, ఈ భూమి అన్యక్రాంతం కాకూడదని ఉద్దేశంతో ఇదివరకే రెవెన్యూ అధికారులకు, శాసనసభ్యులకు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ భూమిని అన్యాక్రాంతం చేసేందుకు గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి కన్నేసాడని అన్నారు. ఉన్న ఊరు కాబట్టి ఆ పెద్దమనిషికి చెప్పలేక పోతున్నామని, గత కొంతకాలంగా ఆ పెద్దమనిషి స్థలం మాది అంటూ కొద్ది కొద్దిగా అమ్ముకుంటూ ముందుకు వచ్చేస్తున్నాడని రఘు ఆరోపిస్తున్నాడు. ఈ భూమి ఉత్సవాల నిర్వహణకు చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ భూమిని దేవాదాయ శాఖకు కేటాయిస్తే ఉత్సవాల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన కోరారు. దయచేసి ఈ భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు వేయాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

**వి ఆర్ ఓ వివరణ:**

అన్యక్రాంతం అవుతుందని భావిస్తున్న భూమి గురించి జీలుగుమిల్లి వీఆర్వో మాధురిని ప్రభాతవార్త వివరణ కోరగా ఈ భూమిని సర్వే చేయమని తమకు దరఖాస్తు అందిందని, మరో రెండు రోజుల్లోఈ భూమిని సర్వే చేసి అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని వివరణ ఇచ్చారు.

## వివాహ వేడుకల్లో జనసేన ఇన్‌ఛార్జ్ ధర్మరాజు



నిడమర్రు, మార్చి 10, ప్రభాతవార్త : నిడమర్రు గ్రామానికి చెందిన సత్తినీడి నాని కుమారుడు సాయి అప్పాజీ రిసెప్షన్ వేడుకలో శుక్రవారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. అలాగే, ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ కన్నా సాహెబ్ కుమారుడు నాగూర్ సాహెబ్ రిసెప్షన్‌లోనూ ధర్మరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జనసైనికులు వంగా రఘు, చింతలపాటి బాసిరాజు, ఉంగుటూరు నియోజకవర్గ ఐటీ వింగ్ కోఆర్డినేటర్ అయితం ప్రసాద్, సూరత్తుల అయ్యప్ప ఉన్నారు.

## 12న కబేళా పాటలు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కార్యాలయానికి చెందిన కబేళాలో ఏప్రియల్ 1వ తేది నుంచి మార్చి 31వ తేదిన 2024 వరకు ఒక సంవత్సరానికి ఆశీలు వసూలు చేసుకుని హక్కులను గుత్తకివ్వడానికి ఈ నెల 14వ తేదిన ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి. భవానీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వైసీపీకి గుడ్‌బై చెప్పిన మాజీ ఎమ్మెల్యే రామారావు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : వైసీపీ పార్టీకి శుక్రవారం కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే టివి. రామారావు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైసీపీ తనని గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితమే రామారావు జనసేన ముఖ్య నేతలతో సమావేశమైనట్లు ఆయన త్వరలోనే జనసేన పార్టీలో చేరనున్నారని ఊహాగానాలు వచ్చాయి. భవిష్యత్‌లో ఆయన ఏ పార్టీలో చేరనున్నారో...?

# గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు



నిడమర్రు, మార్చి 10, ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెదనింద్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 42 మంది గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. వీరిలో 12మంది హైరిస్క్ గర్భవతులను గుర్తించి, వారికి ఆరోగ్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యురాలు కె.భాగ్యశ్రీ మాట్లాడుతూ గర్భం దాల్చిన నాటి నుంచి మహిళలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆకు కూరలు వంటి వాటిని వినియోగించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పాలు, గుడ్లు వంటి వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ జె.మరియమ్మ, సీహెచ్‌వో డి.సంజీవ, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# జాతర ముగిసింది జమ ఖర్చులు మాటేంటి?

## భక్తుల నుండి సర్వత్ర విమర్శలు



జీలుగుమిల్లి, మార్చి-09, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసియున్న శ్రీ జగదంబ అమ్మవారి ఉత్సవాలు ఈనెల మూడవ తేదీతో అంగరంగ వైభవంగా ముగిసాయి. అయితే ఈ ఉత్సవాల జమా ఖర్చులపై దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటివరకు వెల్లడించకపోవడంపై ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఉత్సవాల నిర్వహణపై గత కొన్ని సంవత్సరముల నుండి అవినీతి ఆరోపణల వ్యక్తంం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండోమెంట్ అధికారులు లెక్కలు బహిరంగంగా వెల్లడించకపోవడం దారుణమని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి చీరలు, నగదు, వెండి బంగారం మొదలైనవి భక్తులు కానుకలుగా ఇస్తుంటారు. అయితే అమ్మవారికి ఎన్ని చీరలు వచ్చాయి? భక్తుల నుండి కానుకల రూపంలో వచ్చిన నగదు, వెండి, బంగారం గురించి నేటికీ భక్తులకు సమాచారం లేదు. ఇదిలా ఉంటే అమ్మవారికి కానుకగా వచ్చే కొన్ని విలువైన చీరలు ఉత్సవ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఓ పెద్దమనిషి తనకు ఇష్టమైన వారికి గుట్టు చప్పుడు కాకుండా దారి మళ్లించినట్లు ఆరోపణల వినిపిస్తున్నాయి. అమ్మవారికి కానుకగా వచ్చే వెండి బంగారం ఎంత వచ్చింది? అసలు వచ్చిందా రాలేదా? అనేది అనుమానంగా మారిందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ హుండీ ద్వారా కానుకలు ఎంత వచ్చాయో? స్పష్టత కరువైందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కాక భక్తులు ఇచ్చిన విరాళాలకు రసీదులపై ఇంతవరకు ఎలాంటి స్పష్టత లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉత్సవాల నిర్వహణలో దేవాదాయ శాఖ అధికారులు కనీస పర్యవేక్షణ లేకపోవడం శోచనీయం అని భక్తులు వాపోతున్నారు. తక్షణం దేవాదాయ శాఖ అధికారులు ఉత్సవాల నిర్వహణపై జమా ఖర్చులు బహిరంగం చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. అమ్మవారికి స్వంతంగా ఎంత బంగారం? ఎంత వెండి ఇతరత్రా వివరాలు గురించి దశబ్దాల్ను దాటుతున్న ఇంతవరకు సమాచారం భక్తులకు తెలియడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాలపై కూడాఎండోమెంట్ అధికారులు వాస్తవాలు తెలియజేయాలని భక్తుల కోరుతున్నారు. ఉత్సవాల జమా ఖర్చులపై ఎండోమెంట్ శాఖ ఉద్యోగి రామారావును ప్రభాత వార్త ఫోన్ ద్వారా వివరణ కోరగా ఆయన స్పందించలేదు.

# చలో మచిలీపట్నం విజయవంతం చేయండి - చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి, మార్చి-10, ప్రభాతవార్త: మచిలీపట్నం లో ఈ నెల14వ తేదీన జరుగు జనసేన ఆవిర్భావ సభ చలో మచిలీపట్నం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం జనసేన సమావేశం ఆ పార్టీ నాయకులు జి రవికుమార్ ఇంటి వద్ద జరిగింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ చలో మచిలీపట్నం కార్యక్రమం గురించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావ సభకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సభకు సుమారు 5 లక్షల మందితో ఏర్పాటు చేశారని 14వ తేదీన జనాసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ ని ఉద్దేశించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. 2024లో జనసేన అధికారం లోకి రావడం ఖాయం అని చిర్రి బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గడ్డమనుగు రవి కుమార్, పసుపులేటి రము, చిన్ని, అడపా నాగరాజు, తోట రవి, తెల్లం రవి ప్రసాద్, ఆది నారాయణ, వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# 'అధికారంలోకి రాగానే మీటర్లు పీకేస్తాం'



గోపాలపురం మార్చి 10, ప్రభాతవార్త: : రైతుల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందని గోపాలపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. గోపాలపురంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న కాంటీను శుక్రవారం వెంకట్రాజు సందర్శించారు. రాజంపాలెంకు చెందిన నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామతులసి, జగదీశ్ దంపతుల ఆర్థిక సహకారంతో అన్న కాంటీన్లో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాజు కార్యక్రమంలో నాయకులతో కలిసి వడ్డింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు 9 గంటల వ్యవసాయ విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వాల్సి ఉండగా ఈ ప్రభుత్వం కరెంటు లేకుండా చేసి రైతుల నానా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. మోటర్లకు మీటర్లు బిగించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మీటర్లు పీకి పారవేస్తామని రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని చెప్పారు. పేదలకు పట్టేడన్నం పెట్టే తెలుగుదేశం పార్టీ ఆలోచనను గోపాలపురం మండల నాయకులు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని వెంకట్రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చదాలవాడ ప్రసాద్, జ్యేష్ఠ సత్యనారాయణ, జ్యేష్ఠ సత్యనారాయణ, బూరెడ్డి వాసు, జ్యేష్ఠ శ్రీధర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంటీన్లో సేవలందించారు.

# డ్రై డే ఫ్రై డేను అడ్డుకున్న గ్రామస్థులు



గోపాలపురం మార్చి 10, ప్రభాతవార్త: గోపాలపురంలోని పెద్దగూడెంలో పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహనా కల్పించేందుకు ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పెద్దగూడెం గ్రామస్థులు అడ్డుకున్నారు. అయితే ఆదిలోనే హంస పాదు అంటూ పంచాయితీ పనితీరు పట్ల గుర్రుమంటున్న సిబ్బందిని నిలదీశారు. వారు చేతబట్టి తిరుగుతున్న ఫ్లెక్సీను గ్రామస్థులు లాగివేసారు. పారిశుధ్యం పట్టించుకోరు గాని డ్రై డే ఫ్రై డేలు ఎందుకని అగ్రహం వ్యక్తం చేసారు. పురుగులు పట్టిన డ్రైనేజీలో నుంచి దుర్గంధం వెదజల్లుతుందని, భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు. దింతో చేసెందేమి లేక ఆశవర్కర్లు, ఆరోగ్య సిబ్బంది వేనుదిరిగారు.

# నిడదవోలులో సావిత్రిబాయి పూలే కు ఘన నివాళి



నిడదవోలు మార్చి 10 ప్రభాతవార్త : తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువు ప్రాధాన్యతని వివరించిన గొప్ప సంఘ సేవకురాలు మహిళా హక్కుల కోసం ఉద్యమించిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆమె చూపిన బాటలోనే ప్రతి ఒక్కరూ పయనించాలన్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వైయస్సార్సీపి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించిన పలువురు నాయకులు, కార్యకర్తలు.

**వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో**

వాకర్స్ క్లబ్ నిడదవోలు అధ్యక్షులు భాస్కర్ల రాజా రామ్మోహన్ రాయ్ ఆధ్వర్యంలో స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం తొలి అడుగు వేసిన సావిత్రిబాయి పూలే మహిళలు అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సానెపు వెంకట సుబ్బారావు ఆరు గుళ్ళు వెంకటేశ్వరరావు, విష్ణు, గూడూరి గోవిందరాజులు, గంగుల గోపి యాదవ్ ,సరిపల్లి రమణ, గంటా వెంకటస్వామి, కే రాజేష్, ఏ నాని ,కాళ్ళ రాంబాబు, వనిత వాకర్స్ క్లబ్ తరఫున మల్లవరపు చంద్రకళ, మద్దిపాటి అన్నపూర్ణ ,దుర్గ, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

**ఎన్ వి డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో**

స్థానిక వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి అధ్యాపకులు విద్యార్థినీలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ డాక్టర్ డి రుద్ర మాట్లాడుతూ మహిళలు విద్యా ప్రాధాన్యతను వివరిస్తూ సావిత్రిబాయి పూలే చేసిన తొలినాటి పోరాటమే స్ఫూర్తిగా మహిళలందరూ ముందుకు సాగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కేఎస్ రత్నకుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి ఉషారాణి అధ్యాపకులు డాక్టర్ ఎన్ బాపిరెడ్డి పి ఎల్ నారాయణ ఎం శ్రీలక్ష్మి డాక్టర్ లలిత తారకుమారి ఇందిరా కుమారి శోభారాణి శ్రీ లక్ష్మి భ్రమరాంబ లావణ్య సరోజినీ శ్రీదేవి కృష్ణవేణి చంద్రశేఖర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు




నిడదవోలు మార్చి 10 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్ర ప్రజల జీవన స్థితిగతులను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. నిడదవోలు నియోజకవర్గ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణ 15వ వార్డ్ లొ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలొ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్మించిన టిట్కో గృహాలను సైతం లబ్ధిదారులకు పంపిణీ చేయలేదని అన్నారు. నిడదవోలు పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన నేటికీ పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రజలందరూ ఈ విధానాలను పరిశీలించి రానున్న ఎన్నికలలో జగన్ ప్రభుత్వానికి చమర గీతం పాడి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ టిడిపి కౌన్సిలర్ కారంకి నాగేశ్వరరావు యూనిట్ ఇంచార్జు షేక్ కరీం సింగంపల్లి బాబురావు, వరసల రామకృష్ణ ఇస్మాయిల్ ఖాన్ రామదాసు షాజహాన్ , దొడ్డి రామారావు కేదార శెట్టి వెంకటేశ్వరరావు సాల్మన్ రాజు మైనార్టీ సెల్ అజీజ్ భాష విజయ్ కుమార్ గారపాటి ఆలపాటి రామారావు కనుమూరి సీతారామయ్య ముప్పిడి సత్యనారాయణ భోజనాగేశ్వరరావు వరప్రసాద్ మస్తాన్ సునీల్ టైలర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇరగవరం మండలంలో నీటి ఎద్దడిని నివారించండి

తణుకు – ప్రభాత వార్త :ఇరగవరం మండలం లో సాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లాఅధ్యక్షులు కే సుబ్బరాజు ఆవేదన వ్యక్తం చేశారు .ఇరగవరం మండలం లోపర్యటించిన సందర్భంలో ఆయన మాట్లాడారు. నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించి సమస్యని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్య ను మండల తహసిల్దార్ తో ఫోన్లో మాట్లాడగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం అని చెప్పారు. కౌలు రైతులు సుమారు ఎకరానికి 20 వేలు పైన పెట్టుబడి పెట్టారని వరి చేలు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయని, నీరు అత్యవసరం అని అధికారులు గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## అత్తిలి లో స్థానికసంస్థల స్వతంత్ర అభ్యర్థి ప్రచారం



.అత్తిలి – ప్రభాత వార్త :స్థానిక సంస్థల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరవల్లి చంద్రశేఖర్ అత్తిలి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . అత్తిలి వచ్చిన అయన స్థానిక సమస్యలు పరిష్కారం కోసం , స్థానిక సంస్థలు నిధులు , విధులు కల్పించటానికి కృషి చేస్తానని చంద్ర శేఖర్ తెలిపారు .ప్రస్తుతం స్థానిక సంస్థల ప్రతినిధులు ఉత్సవ విగ్రహాలులా మారిపోయారని , వారికీ తగిన గౌరవం లభించటం లేదన్నారు .మండల టీడీపీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యన్నారాయణ ఏఎంసీ మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి , పోలిశెట్టి చందు , పూతినీడి శ్రీనివాస్, పోలిశెట్టి రంగారావు , కొరిపల్లి హరి తదితరులు పాల్గొన్నారు .

## అత్తిలి అన్న కాంటీన్ లో అన్నసమారాధన



అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీవ్ 178వ రోజు కొనసాగింది. ఏ.ఎం.సి మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి పేదలకు అన్నదానం నిర్వహించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాలఆధినారాయణరావు, ,ఆల్తిసత్యనారాయణ,పూతినిడి శ్రీను, కాసగానిహనుమంతరావు, మంగిన గణేష్,మారిశెట్టి శ్రీను, కొరిపల్లి హరి, వర్రీ శ్రీను,దాసరి నాగరాజు, పోలిశెట్టిరంగారావు, బోడపాటి సూర్యచంద్రరావు, కొరిపల్లిప్రసాద్, బలుసువెంకటేశ్వరావు,చేకూరి రవి,షేక్ మస్తాన్, చల్లా వెంకట రమణ,కాసా వీర భద్రుడు తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే వర్ధంతి



.అత్తిలి – ప్రభాత వార్త : బడుగు బలహీన వర్గాలవారి కోసం పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అత్తిలి ఎంపిపి మక్కా సూర్యనారాయణ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా అత్తిలి కాలువగట్టున ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఎంపిపి మక్కా మాట్లాడారు .మహిళ చదువుకోసం పూలే ఎంతో కష్టపడ్డారన్నారు .మండల బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయురాలిగా పూలే చేసిన సేవలను గుర్తించి ఆదర్శంగా తీసుకోవాలన్నారు .ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణిప్రసాద్ , మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ కంకటాల సతీష్ , చిటికన వెంకట్రావు దిరిశాల నాగబాబు తదితరులు పాల్గొన్నారు .

## తణుకు లో ఫ్రైడే డ్రై డే



తణుకు – ప్రభాత వార్త :తణుకు మునిసిపాలిటీ పరిధిలోని వాసాబత్తులవారి వీధి , గంధంవారి వీధి ఏరియాలలో ఫ్రైడే డ్రై డే ,వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాలను సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విచక్షణారహితంగా డ్రైన్ లలో చెత్త వేస్తున్నంత కాలం,ఇండ్ల ఆవరణలో చిన్న చిన్న నీటి నిల్వలు ఉండడానికి అవకాశం ఉన్న నిరుపయోగ సామగ్రి ను తొలగించు కోనంత కాలం దోమల పుట్టుక నివారణ అసాధ్యమని అన్నారు. తడి చెత్త పొడి చేతను వేరు వేరు డబ్బాలలో వేసి మునిసిపల్ చెత్త సేకరణ వాహనాలకు,అందచేయాలని,ఫ్రైడే డ్రై డే పాటించాలని కోరారు. జ్వరం ఉంటే అర్బన్ హెల్త్ సెంటర్స్,ప్రభుత్వ ఆసుపత్రి కు వచ్చి డాక్టర్స్ ను సంప్రదించాలన కోరారు.వార్డ్ హెల్త్ సెక్రెటరీలు షేక్ ఖాసిం బీ,ఎం.వెంకటేశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,తాతాజీ,ఆశా కార్యకర్త లలిత,వాలంటీర్లు విజయదుర్గ,సుధా రాణి,ఖలీద్,ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

## తణుకు లో సావిత్రిబాయి పూలే వర్ధంతి

తణుకు – ప్రభాత వార్త: సమాజంలో ఉన్న అసమానతల పై అలుపెరగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రి బాయి పూలే ను నేటియూవత ఆదర్శంగా తీసుకోవాలని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం షెడ్యూల్డ్ తెగల , వెనుకబడిన తరగతుల , మైనార్టీల సేవాస్తంబ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొడ్డు విక్టర్ బాబు అన్నారు. సేవాస్తంబ్ కార్యాలయంలో సావిత్రి బాయిపూలే 126 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. విక్టర్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి యం ఎస్ సుకుమార్,జిల్లా కార్యదర్శి గన్నవరపు స్వరూప్ దత్తు ,జిల్లా కోశాధికారి బండి ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు నేలపూడి జయరాజు, రమణ,గుబ్బల శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## విర్డ్ ఆసుపత్రిలో నేటి నుండి 14వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు

ద్వారకాతిరుమల ప్రభాతవార్త : మండలంలోని తిమ్మాపురం విర్డ్ ఆసుపత్రిలో చారిటబుల్ ఆర్థోపెడిక్ శిబిరంలో భుజం, మోచేయ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఈ నెల 11, 12,13,14, తేదీలలో ప్రముఖ వైద్యుడు శ్రీనాథ్ కామినేని శాస్త్రవేత్తలు చేయనున్నట్లు చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. ఆయా తేదీలలో ఓపి కూడా చేస్తారన్నారు. అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ ఈ హెచ్ ఎస్ ద్వారా ఆపరేషన్ లో చేనున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్థిక సాయం చేస్తున్న గొల్లగూడెం టీడీపీ యువనేత పోతులూరి ప్రసాద్


ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం లోని దొరసానిపాడు గ్రామం లో గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ సత్తిపండు ఆదేశానుసారం మేరకు గొల్లగూడెం తెలుగుదేశం పార్టీ యువనేత పోతునూరు ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న దొరసానిపాడు గ్రామానికి చెందిన దిర్శిపాం నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆ కుటుంబానికి పార్టీ తరపున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు అలాగే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త లక్కాబత్తుల రమేష్ ను కలిసి తన స్థితిగతులను అడిగి తెలుసుకుని వ్యక్తిగతంగా నీకు అన్నలా తోడుంటాను అధైర్యపడవద్దు అని పూర్తి ఆర్థికపరమైన ధైర్యాన్ని చెప్పటం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కారు ప్రమాదంలో మహిళ మృతి



పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల గ్రామంలో కొబ్బరిచెట్టును కారు ఢీకొట్టడంతో పాలకొల్లు పట్టణానికి చెందిన బుద్ధ చంద్రావతి(76) మృతి చెందారు. ఈమె గతం లో తెలుగుదేశం పార్టీ 7వార్డు కౌన్సిలర్ గా పని చేసారు , ఈమె మృతి పట్ల పాలకొల్లు శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రామ్మోహన్ , జీవి , కర్నేని గౌరీ నాయుడు , పెచేట్టి బాబు , రోజా రమణి , రాయణమూర్తి బాబు, మాజీ కౌన్సిలర్స్ పోట్నూరి శ్రీనివాస్ , ధనాని సూర్య ప్రకాష్ , బేరం శ్రీరామ చంద్ర మూర్తి , వరదా శేషు , తదితరులు తీవ్రమైన విచారం వ్యక్తం చేసారు

## అన్న క్యాంటీన్ కు 810 రోజులు



పాలకొల్లు ప్రభాతవార్త : 810వ రోజు అన్నకాంటీన్ వద్ద పొట్నూరి సత్యనారాయణ శ్రీమతి ప్రసన్న 5వ వివాహ వార్షికోత్సవం, పొట్నూరి కిరణ్ కుమార్ పుట్టినరోజు కృష్ణ శ్రీమతి పల్లవి వివాహం సందర్భంగా ఈరోజు వారి తల్లిదండ్రులు అప్పన్న శ్రీమతి భవాని (28వ వార్డు మాజీ కౌన్సిలర్) కొరకు ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దాతలకు సహకరించిన వారికి చేసినందుకు వారికీ కృత్ఞతలు తెలిపారు.

## పనుల్లో నాణ్యత ముఖ్యం



నరసాపురం ప్రభాతవార్త : మునిసిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు మరియు 10.వార్డు కౌన్సిలర్ చిట్టూరి వెంకటపద్మ కృష్ణ నరసాపురం పురపాలక సంఘం పరిధిలోని 10.వ వార్డు రాయజీవారి వీధిలో 14 ఆర్థిక నిధులను నుండి .13.20 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీలు పనులన్నీ నాణ్యత ప్రమాణాలు ననుసరించి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది. సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ పనులను నాణ్యతగా చేయాలని త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## మహిళలకు ఉచితంగా న్యాయ సహాయం




నర్సాపురం ప్రభాతవార్త : మహిళలు న్యాయ సహాయానికి, న్యాయపరమైన సలహాలకు కోర్టు ఆవరణలో ఉన్న మండల న్యాయ సేవా సంస్థను సంప్రదిస్తే ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం జరుగుతుందని, అవసరమైతే వారి తరపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తారని న్యాయవాదులు యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, గన్నాబత్తుల శివాజీ చక్రవర్తి, ఇంజేటి జాన్ కెనడి, నక్కా ఆనందబాబు, బళ్ళా శ్రీహరి, D. చాముండేశ్వరి అన్నారు. మండల న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలోని సచివాలయంలో మహిళా చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఉచిత న్యాయవాదులు పాల్గొని వారి హక్కుల గురించి, వారి రక్షణకు ఉన్న చట్టాలు గురించి అవగాహన కల్పించారు.

## ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా ఏడోసారి ఎన్నికైన మద్దా శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మార్చి10,ప్రభాతవార్త : శ్రీ దుర్గామాతా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా మద్దా శ్రీనివాస్ వరుసగా ఏడో సారి ఎన్నికయ్యారు. గత ఏడేళ్లుగా ప్రతీ ఏటా ఓటింగ్ జరగడం, శ్రీనివాస్ అధ్యక్షుడుగా విజయం సాధిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే రీతిన జరిగిన ఓటింగ్‌లో ఏడోసారి శ్రీనివాస్ 69 ఓట్లు భారీ మెజారిటీతో అధ్యక్షుడుగా విజయం సాధించడం విశేషం. శ్రీనివాస్ ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కర్రి శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులుగా పెనిమిజ్జు శివ, కార్యదర్శిగా బాసంశెట్టి రామచంద్రుడు, జాయింట్ సెక్రటరీగా పొన్నగంటి శ్రీను, కోశాధికారిగా నాగ ఉమాశంకర్, కమిటీ సభ్యులుగా ఆబోతుల శ్రీను, నిర్ర నర్సియ్య, మీసాల ప్రసాద్, వలివేు ఏసు, అయ్యప్ప, ఏడుకొండలు, పుల్లయ్య, నరసింహామూర్తి ఎన్నికయ్యారు.

## తెల్ల దోమ నివారణకు సామూహిక నిర్మూలన కార్యక్రమం పై

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని ఎం. నాగులపల్లి వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం వల్ల ప్రయోజనం ఏమీ లేదని శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అధ్యయనం చేసిన ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ నివేదిక తేల్చిచెప్పిన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలం లోని ఎం.నాగులపల్లి సెంటర్ లోని పాల కేంద్రం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. మండలంలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె. శ్రీనివాస్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ ఆదా అవ్వకపోగా ప్రజాధనం వృథా అవుతోందని ప్రయాస్ రిపోర్టు పేర్కొందని చెప్పారు.ప్రయాస్ గ్రూప్ పూర్తి నివేదిక ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెల్లడించాలని కోరారు. రూ6,500 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రజాధనాన్ని స్మార్ట్ మీటర్లు తయారీదార్లకు,సాఫ్ట్ వేర్ సర్వీసులు అందించే కార్పొరేట్లకు కట్టబెట్టడం తగదన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యాన పంటలకు తెల్ల దోమ ఆశించి తీవ్ర నష్టం జరుగుతున్నదని తెల్ల దోమ నివారణకు సామూహిక నిర్మూలన చర్యలు చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులు పూర్తి చేయకుండా వదిలేయడం తగదన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులు పూర్తి చేసి మండలంలోని రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.కూరగాయల రైతులకు సబ్సిడీ పథకం అమలు చేయాలన్నారు.దొండ పందిళ్ళ సబ్సిడీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై దశల వారి ఆందోళన చేపడతామని రైతులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో తూంపాటి మురళీ,యలమర్తి రాంబాబు, పడమట పుల్లం రాజు, తూంపాటి శ్రీనివాసరావు,పోలు కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల చిరునవ్వే రోగులకు సగం ఉపశమనం



కైకలూరు మార్చి 10 (ప్రభాతవార్త): డాక్టర్ల చిరునవ్వే రోగులకు సగం ఉపశమనమని,వచ్చిన రోగులకు చక్కని వైద్యం అందించి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్నార్ ) అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి స్థాయి 30 నుండి 50 పడకలకు పెరిగిన దరిమిలా స్పెషలిస్ట్ వైద్యుల నియామకం జరిగి,రోగులకు మంచి సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రోజువారీ ఓపి సంఖ్య పెరిగిందని సి హెచ్ సి లో మంచి వైద్యం జరుగుతుందని సర్వత్రా వినిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది అందరినీ అభినందిస్తున్నానని అన్నారు. ముఖ్యంగా ప్రసవాల సంఖ్య మరింత పెరగవలసిన అవసరం ఉందన్నారు. త్వరలోనే 5 పడకల డయాలిసిస్ సెంటర్ అందుబాటులోకి రానున్నదన్నారు. ఆ దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాంబాబు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 74 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు..



పెనుగొండ మార్చి 10 ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్ధాంతం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ బి పావని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న ఉచిత వైద్య పరీక్షలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు సిద్ధాంతం ప్రభుత్వ ఆసుపత్రిలో 74 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారంతో పాటు, ఆరోగ్య విషయంలో కూడా శ్రద్ధ తీసుకోవాలని, నెలలు నిండేకొద్దీ జాగ్రత్త వహించాలని డాక్టర్ బి పావని ఈ సందర్భంగా గర్భిణీలకు సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఓ బృందేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని పరిపూర్ణమైన విద్యార్థిగా తీర్చిదిద్దాలి

### డీఈవో వెంకటరమణ



కాళ్ళ, మార్చి 10(ప్రభాతవార్త) : ప్రతి విద్యార్థిని పరిపూర్ణమైన విద్యార్థులుగా తీర్చిదిద్దాలని డీఈవో వెంకటరమణ అన్నారు. స్థానిక మండల రిసోర్స్ సెంటర్లో నిర్వహించిన ప్రధానోపా ధ్యాయుల సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకంలో పాఠం పూర్తయిన తర్వాత వర్క్ బుక్ లో ఆ పాఠానికి సంబంధించిన సమాచారం కూడా పూర్తి చేసే విధంగా విద్యార్థిని తీర్చిదిద్దాలన్నారు. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తుంటే మరికొన్నిచోట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యత కలిగి ఉండాలన్నారు. సిడి గ్రేడ్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కొన్నిచోట్ల 20 శాతం కూడా సిలబస్ పూర్తి కాలేదన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న ఉపాధ్యాయులను ఎవరు కాపాడలేరన్నారు. ఫేషియల్ అటెండెన్స్, నాడు నేడు, రికార్డులు రిజిస్టర్ల నిర్వహణ వివరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంఈఓ రవీంద్ర మాట్లాడుతూ ఎండిఎం నిర్వహణ, నాడు నేడు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరుల గురించి వివరించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందించిన టిడిపి యువ నాయకులు సొంగా రోషన్ కుమార్.



లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 10.... మండలంలోని అయ్యప్పరాజుగూడెం గ్రామానికి చెందిన నందిగాం వెంకట సుబ్బారావు భార్య వరలక్ష్మి ఏలూరులోని నళిని ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు అని తెలిసి మన టీడీపీ యువ నాయకులు చింతలపూడి నియోజకవర్గ ఆశ జ్యోతి శ్రీ సొంగ రోషన్ కుమార్ ఆసుపత్రిని సందర్శించి ఆమె ఆరోగ్యం, బాగోగులను అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందించారు రోషన్ కుమార్ సందర్శన పట్ల వెంకట సుబ్బారావు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### .సి.పి.ఎస్ .ను రద్దు చేసి ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలి ..

ఉండి. మార్చి 10.ప్రభాతవార్త : సి. పీ .ఎస్. ను రద్దు చేసి ఒకటో తేదీ కల్లా వివిధ శాఖల ఉద్యోగస్తులు అందరికీ జీతభత్యాలు చెల్లించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ ,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ,ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విరామ సమయంలో వివిధ శాఖల ,ఉద్యోగ, ఉపాధ్యాయ ,కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ,సిబ్బంది శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు .సిపిఎస్ ను రద్దు చేసి ,ఒకటో తేదీ కల్లా జీతభత్యాలు వేయాలని ,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ,కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని పెద్ద ఎత్తున నినదించారు . ఈ సందర్భంగా ఏ.ఓ. వై .దుర్గా కిషోర్ ,ఆఫీస్ సీనియర్ సహాయకులు వర్ధినిడి వెంకట పెద్దిరాజు ,మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు .జగన్మోహన్ రెడ్డి ఉద్యోగస్తులను చిన్నచూపు చూడటం తగదని హితవు పలికారు .సిపిఎస్ ను రద్దు చేస్తానన్న హామీని అమలు చేయకపోవడం దారుణం అన్నారు .

## సిద్ధాంతంలో పలువురిని గాయపరిచిన కోతిని పట్టివేత..





పెనుగొండ, మార్చి 10 ప్రభాత వార్త: పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామంలో ఒక కోతి స్వైర విహారం చేసింది. వినాయకుడి గుడి, అగ్నికుల క్షత్రియుల వీధి, రజకుల వీధి పరిసర ప్రాంతాలలో కోతి స్వైర విహారం చేస్తూ పలువురిని తీవ్రగా గాయపరిచింది. మండవల్లి రమణయ్య అనే వ్యక్తి ఇంటి వద్ద ఉండగా ఒక్కసారిగా కోతి మీద పడి చేతి పై తీవ్ర గాయాలు చేయడంతో మెరుగైన వైద్యం నిమిత్తం తణుకు తీసుకెళ్లి వైద్యం చేయించామని బంధువులు తెలిపారు. ఆ ప్రాంతంలోనే నివాసముంటున్న చింతపల్లి రవీంద్ర గురువారం అర్ధరాత్రి బయటికి వెళ్లి వస్తుండగా అదే కోతి ఒక్కసారిగా నడుము పై దూకి తీవ్రంగా గాయపరిచిందని ,దీంతో ప్రజలు భయాందోళనలు చెంది పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయగా గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు (చంటి), కార్యదర్శి ఎస్. వి. వి. నరసింహమూర్తి కోతిని పట్టే వాళ్లను రప్పించి కోతిని బంధించగలిగారు. దీంతో సిద్ధాంతం ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు వెంటనే స్పందించి కోతిని పట్టుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణా తరగతులను పరిశీలించిన కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శుక్రవారం ఏలూరు ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించే సమయంలో బ్యాలెట్ బాక్స్ ల సీళ్లను అధికారులు, ఏజెంట్ల సమక్షంలో తీయాలని, సీళ్లు తీసే ప్రక్రియను వీడియో కవరేజ్ చేయాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. ఓట్లు చెల్లుబాటు ఏ విధంగా పరిశీలించాలని విషయంపై ఎన్నికల సంఘం జారీచేసిన నియమ, నిబంధనలను శిక్షణా తరగతులలో అధికారులు తెలియజేస్తారని, శిక్షణా తరగతులలో తెలియజేసిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు విధులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఓట్ల లెక్కింపు నకు ఏర్పాటుచేసిన టేబుళ్లు, బారికేడ్ల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి పి.అరుణ్ బాబు, జిల్లా పరిషత్ సీఈఓ కె.రవికుమార్, డ్వామా పీడీ రాంబాబు, సంక్షేమ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూధనరావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వై.రామకృష్ణ, డిఆర్డిఏ పీడీ విజయరాజు, ఆర్డీఓ లు కె. పెంచల్ కిషోర్, మల్లిబాబు, ఏలూరు తహసీల్దార్ సోమశేఖర్, ఎంపిడిఓ, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలతో 11,12,13 తేదీల్లో

### మద్యం దుకాణాలు, బార్లు మూసివేత

ప్రభాతవార్త–ఏలూరు : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఏలూరు జిల్లాలోని 20 మండలాల్లో ఉన్న మద్యం విక్రయ కేంద్రాలు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మూసివేస్తున్నట్లు జిల్లా మద్యనిషేధ మరియు అబ్కారి అధికారి ఎన్. బాలకృష్ణన్ తెలిపారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు వీటిని మూసివేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఆగిరిపల్లి, ముసునూరు, నూజివీడు, చాట్రాయి, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మినహాయించి ఏలూరు జిల్లాలో మిగిలిన 20 మండలాల్లో ఉన్న ఎపిఎస్ బిసిఎల్ రిటైల్ అవుట్ లెట్స్, 2బి బార్స్, సి1 క్లబ్స్, టిడి-1, లెసెన్స్ కలిగిన దుకాణాలు, కల్లు దుకాణాలను మూసివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దృష్ట్యా ఎపిఎస్ బిసిఎల్ ఏలూరు, చాగల్లు, భీమవరం డిపో మేనేజర్లు, మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఓఎంఓఎస్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఎఆర్ఓఎంఓఎస్ ఎపిఎస్ బిసిఎల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు తక్షణం ఈ విషయంపై దృష్టి పెట్టాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మార్చి 13వ తేదీ పోలింగ్ ముగిసే ముందు 48 గంటలు అంటే మార్చి 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి మార్చి, 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు పూర్వం కృష్ణా జిల్లాలోని మండవల్లి, ముదినేపల్లి, ఆగిరిపల్లి, ముసునూరు, నూజివీడు, చాట్రాయి, కైకలూరు, కలిదిండి మండలాలు మినహాయించి ఏలూరు జిల్లాలో మిగిలిన 20 మండలాల్లో "డ్రై డేస్" నిర్వహించబడుతుందని ప్రకటించడం జరిగిందన్నారు. అదే విధంగా ఓట్ల లెక్కింపు రోజైన మార్చి 16వ తేదీ ఉదయం 6 గంటల నుండి కౌంటింగ్ ముగిసే వరకు ఓట్ల లెక్కింపు కేంద్రం పరిధిలోని ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్‌లో మద్యం దుకాణాలు, బార్లను మూసి ఉంచడం జరుగుతుందన్నారు.

వార్త

**విలేఖర్లు కావలెను**

ప్రముఖ జాతీయస్థాయి తెలుగు దినపత్రికలో ప్రభాత వార్త విలేఖర్లుగా పనిచేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో యీ దిగువ సెంటర్లులో పనిచేయుటకు ఆశక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

**డివిజన్ స్థాయి విలేఖర్లు**

ఏలూరు డివిజన్, భీమవరం డివిజన్,తాడేపల్లిగూడెం డివిజన్, నూజువీడు డివిజన్

**అర్బన్ విలేఖర్లు**

ఏలూరు, భీమవరం, పాలకొల్లు, తణుకు, ఆకివీడు

**మండలస్థాయి విలేఖర్లు**

ఏలూరు రూరల్, నూజివీడు రూరల్, దెందులూరు,ఉంగుటూరు, ఇరగవరం, పాలకోడేరు, యలమంచిలి, ఆకివీడు, ఆచంట, భీమడోలు, పెదవేగి, చింతలపూడి, కుక్కునూరు, వేలేరుపాడు, బుట్టాయిగూడెం.

కాంటాక్ట్ సెల్ నెం. 9440374577



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

రీజనల్ ఆఫీసు, విజయవాడ

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/ వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (RBI నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (KYC) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు **తేది: 27-03-2023, మ॥3.00 గం॥లకు వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా** పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకి పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

| వ. నెం | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు | ఎన్‌పిఏ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|---|
| **వేలం తేది & సమయం: 27.03.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: జీలుగుమిల్లి బ్రాంచ్, ఏలూరు జిల్లా, ఫోన్: 9985115209** | | | | | |
| 1 | 82410600005656 | కె. మంగరాజు | 24-12-2022 | 79,000/-+వడ్డీ | 25.00 |
| 2 | 82410600005657 | కె. మంగరాజు | 24-12-2022 | 41,000/-+వడ్డీ | 13.00 |
| 3 | 82410600005632 | కె. శ్రీనివాస్ | 13-10-2022 | 21,000/-+వడ్డీ | 7.00 |
| 4 | 82410600005419 | కె. మురళీధర్ | 28-10-2022 | 29,000/-+వడ్డీ | 10.00 |
| **వేలం తేది & సమయం: 27.03.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: భీమడోలు బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా., ఫోన్: 9985586630** | | | | | |
| 1 | 59470600006384 | జి. కృష్ణ ప్రసాదరావు | 23-12-2022 | 3,00,000/-+వడ్డీ | 95.40 |

తేది: 10-03-2023 సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా





# ఉద్యోగాలు ఇచ్చేలా యువత ఎదగాలి - నారా చంద్రబాబు.



భీమవరం మార్చి 10 ప్రభాతవార్త : దేశంలోనూ రాష్ట్రంలోనూ ఉద్యోగాలు అడిగేలా కాకుండా ఉద్యోగాలు ఇచ్చేలాగా యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలిపారు. భీమవరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గ తెలుగుయువత న్యాయవాదులు, డాక్టర్లు,ఉపాధ్యాయులు నిరుద్యోగ యువకులతో సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు.జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉద్యోగ ఉపాధి రంగాలలో రాణించాలని ఉపాధ్యాయులు, న్యాయవాదులు, డాక్టర్లు పేదవారికి ఉచిత సేవలు అందజేయాలని కోరారు. ఈసమీక్షా సమావేశంలో అంగన్వాడి నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు చెల్లబోయిన కిరణ్ కుమార్ టిడిపి నాయకులు మైలబత్తుల ఐసాక్ బాబు చల్లబోయిన సుబ్బారావు గంటా త్రిమూర్తులు చల్లబోయిన గోవింద్ మద్దుల రాము చిరికూరి రామకృష్ణచౌదరి కటికల పల్లారావు పంతం వెంకటసతీష్ పాల శ్రీరామదాసు గూడూరి సుబ్బారావు బొక్క శ్రీనివాస్ బండి రాజేష్ తమ్మినిడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల కడుపులో నులిపురుగులు ఉంటే ఎదుగుదల ఉండదు

పోలవరం10 ప్రభాతవార్త పిల్లలు కడుపులో నులి పురుగులు ఉండడం వల్ల ఆకలి ఉండదు, బరువు కూడా తగ్గిపోతారని పోలవరం ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల కార్యక్రమంలో భాగంగా ఆర్డబ్ల్యూఎస్, వైద్య, అంగన్వాడి, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల వయసుగల విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా ఆహారం తిన్న 30 నిమిషాల నుండి 45 తర్వాత ఆర్బిండ జోల్ టాబ్లెట్లు వేసుకోవాలన్నారు. 1 నుండి 3 సంవత్సరాల పిల్లలకు 1/2 టేబుల్ స్పూన్ తో పొడి చేసి నీటిలో కలిపి ఇవ్వాలి,3 నుండి9 సంవత్సరాల విద్యార్థిని, విద్యార్థులకు 1 టాబ్లెట్ పొడిచేసి నీటిలో కలపాలి,9 నుండి19 వయసుగల వారికి 1 టాబ్లెట్ ఏ విధంగా ప్రతి పంచాయతీలోనూ ఒక్కొక్క పాఠశాలకు సచివాలయం సిబ్బంది నియమించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి అంగన్వాడి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలకు కాలేజీలకు శుక్రవారం సాయంత్రం అందజేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

## ఘనంగా హాలో రోజు వేడుక



భీమవరం మార్చి 10 ప్రభాతవార్త : టెలిఫోన్ సృష్టికర్త అలెగ్జాండర్ గ్రాహం బెల్ టెలిఫోన్ కనుగొని హలో మొదలు పెట్టిన రోజు సందర్భంగా భీమవరం టెలిఫోన్ ఏక్సైంజ్ కార్యాలయంలో హలో రోజు వేడుకను జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. భీమవరం టెలిఫోన్ డిఈటి డి చైతన్య కుమార్ వర్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ క్రితం బాధిరుల కోసం అలెగ్జాండర్ గ్రాహం బెల్ వినికిడి యంత్రానికి ప్రయత్నించారని, ప్రసార సాధనంగా టెలిఫోన్ ను కనుగొన్నారని, 1876 మార్చి 10న హాల్లో అంటూ టెలిఫోన్ ప్రారంభించారని, హాల్లో గ్రాహం బెల్ భార్య అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అలెగ్జాండర్ గ్రాహం బెల్ కనుగొన్న టెలిఫోన్ దశాబ్దాల కాలంగా రకరకాల మార్పులతో సమాజంలో ఉన్నాయని, నేడు ఆధునిక యుగంలో సెల్ ఫోన్ లేని వ్యక్తి లేరన్నారు. అనుక్షణం ప్రపంచమంతా హాల్లో హాల్లో అంటున్నారు అంటే అలెగ్జాండర్ గ్రాహం బెల్ సృష్టే అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ డివోటి డి వెంకటరత్నం, జేటివి వి సుబ్బలక్ష్మి, తపాలా ప్రధాన కార్యాలయం హెడ్ పోస్ట్ మాస్టర్ కె అషిబాబు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, గంటా సుందర కుమార్, ఉండపల్లి రమేష్ నాయుడు, ఎండి సరోజినీ పాల్గొన్నారు.

## ప్రాధాన్యత రంగాలకు నిర్దేశిత రుణ లక్ష్యాలు పూర్తి చేయండి



**ప్రభాతవార్త-ఏలూరు :** జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను పూర్తిస్థాయిలో లక్ష్యసాధన చేయాలనీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గౌతమి సమావేశపు హాలులో శుక్రవారం జరిగిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రుణ ప్రణాళికలో రుణ లక్ష్యం 12 వేల 807 కోట్ల రూపాయలు రుణ లక్ష్యానికి గాను ప్రాధాన్యత రంగాలకు నిర్దేశించిన 10 వేల 257 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాలకు 2550 కోట్ల రూపాయలు రుణాల మంజూరు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. రైతాంగానికి స్వల్పకాలిక వ్యవసాయ రుణాల కింద 5 వేల 423 కోట్ల రూపాయలకు గాను, 4 వేల 514 కోట్ల రూపాయలు 83 శాతం మేర రుణాల మంజూరు చేయడం జరిగిందని, అదే విధంగా 8 వేల 992 మంది కౌలు రైతులకు 52.24 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. జగనన్నతోడు పథకంలో దరఖాస్తు చేసుకున్న చిరు వ్యాపారుల దరఖాస్తులను 10 రోజులలోగా పరిష్కరించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం. గోపాలకృష్ణ మూర్తి, ఆర్బీఐ ప్రతినిధి నాగ ప్రవీణ్, నాబార్డ్ డిడిఎమ్ టి.అనిల్ కాంత్, జిల్లా పంచాయతీ అధికారి, మత్స్య శాఖ ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ మల్లికార్జునరావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయరాజు, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వై.రామకృష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి ఏసుదాసు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎస్ఎస్ఏ.వెంకటేశ్వరరావు, వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు.

## ఇరగవరం మండలంలో నీటి ఎద్దడిని నివారించండి.



తణుకు - ప్రభాత వార్త :ఇరగవరం మండలం లో సాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లాఅధ్యక్షులు కే సుబ్బరాజు ఆవేదన వ్యక్తం చేశారు .ఇరగవరం మండలం లోపర్యటించిన సందర్భంలో ఆయన మాట్లాడారు. నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించి సమస్యని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్య ను మండల తహసిల్దార్ తో ఫోన్లో మాట్లాడగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం అని చెప్పారు. కౌలు రైతులు సుమారు ఎకరానికి 20 వేలు పైన పెట్టుబడి పెట్టారని వరి చేలు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయని, నీరు అత్యవసరం అని అధికారులు గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు చేస్తున్నాం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిమిత్తం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.ఝాన్సీరాణి శుక్రవారం విలేఖర్లకు తెలిపారు. పోలింగ్ నిమిత్తం అధికారులతో సమావేశం జరిగింది. జంగారెడ్డిగూడెం ఇన్‌ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ మాట్లాడుతూ ఈపోలింగ్ కేంద్రం పరిధిలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాలకు చెందిన పది మండలాలు ఉన్నాయని, 184మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉందన్నారు. ఒక ఎం.పీ, ఇద్దరు ఎమ్మెల్యేలు ఈ కేంద్రంలో జరిగే పోలింగ్‌లో పాల్గొంటారన్నారు. ఈ కేంద్రంలో జెడ్పీటీసీలు పది మంది, ఎమ్పీటీసీలు 142 మంది, జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు 29 మంది ఉన్నారన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేసి, 144వ సెక్షన్ విధించినట్లు తెలిపారు. 100 మీటర్లకు ముందు వాహనాలను పార్కింగ్ చేసుకోవలసి ఉంటుందన్నారు. బ్యాలెట్ ఓటింగ్‌లో ఓటు వేసే వారు సెల్‌ఫోన్ గాని, వాటర్ బాటిల్ గాని, ఇంకు బాటిల్ గాని తీసుకురావడాన్ని నిషేధించామన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతగా ఎన్నికలు నిర్వహించేందుకు 169 మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు, 16మంది ఎస్సైలు, ఏఎస్సైలు 13మంది, పీసీలు 69మందితో కలిపి మొత్తం 169మంది విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. ఈ బందోబస్తుకు పోలవరం డివిజన్ నుంచి కొంతమంది సిబ్బందిని తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో సీఐ బాలసురేష్‌బాబు, తహసీల్దార్ స్లీవ జోజి, మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూమిలోకి ప్రవేశిస్తే చర్యలు

## మైక్ ద్వారా గ్రామాల్లో ప్రచారం



టీ నర్సాపురం మార్చి 10 ప్రభాతవార్త మండలంలోని అల్లం చర్ల కొత్తగూడెం ఫారెస్ట్ లోకి ఎవరు అక్రమంగా ప్రవేశించినా వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఏలూరు రేంజ్ ఫారెస్ట్ అధికారి ఎస్ వి కె కుమార్ అన్నారు. వివరాలు ఇ లా ఉ న్నాయి . గురువారం అలంచర్ల అటవీ భూమిని కొందరు అక్రమంగా నరికి అడవిని కాల్చిన సంగతి పాటలకు విధితమే . ఈ సందర్భంగా శుక్రవారం ఏలూరు రేంజ్ ఫారెస్ట్ అధికారులఆధ్వర్యంలో అల్లం చర్ల కొత్తగూడెం గ్రామాలలో మైక్ ప్రచారం నిర్వహించారు . ఎవరైనా సరే అడవిలోకి ప్రవేశిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. అడవి నరికినా అడవిని కాల్చినాఅడవిలో అక్రమంగా ప్రవేశించినా అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామనిజిల్లా ఫారెస్ట్ అధికారి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు రెండు గ్రామాలలో మై క్ ప్రచారం నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారు. అల్లం చర్ల కొత్తగూడెం గ్రామాలోని సర్వేనెంబర్లు 223,224,225లలో. 3256 ఎకరాల ఫారెస్ట్ భూమి ఉందని 19 51 నుండి రెవిన్యూ ఫారెస్ట్ కు ఈ భూమిని అప్పగించిందని అప్పటినుండి ఫారెస్ట్ ఆధ్వర్యంలో ఉన్న ఈ భూమిని కొందరు అక్రమంగా అడవిని నరికి సాగుచేసుకోవాలని చూస్తున్నారని అటువంటి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. చింతలపూడి ఫారెస్ట్ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ అలంచర్ల కొత్తగూడెం గ్రామాల్లో అటవీ భూముల సమస్య పరిష్కారం అయ్యేవరకు అటవీ ప్రాంతంలోటెంట్ వేసుకుని నిఘా నిర్వహిస్తామని తెలిపారు. కొందరు కోర్టు ఆర్డర్ ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కోర్టులో భూ సమస్య పెండింగ్లో ఉందని అన్నారు. త్వరలో అటవీ భూమిని సర్వే చూపిస్తామన్నారు .ఈ సందర్భంగా అలంచర్ల సర్పంచ్ నార్ని వెంకటరావు మాట్లాడుతూ అల్లం చర్ల అటవీ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని సాగు చేసుకుంటున్నారని ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇకనైనా అధికారులు అక్రమంగా ప్రవేశించి అటవీ భూమిని సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని వారిని బయటికి పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఫారెస్ట్ అధికారులు సిబ్బంది వందమందికి పైగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టి.నరసాపురం ఎస్ఐ సతీష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు





# కదిలిన బియ్యపు తిప్ప హార్బర్ పనులు

**సబ్ కలెక్టర్ సూర్య తేజ ప్రజాభిప్రాయ సేకరణ - ఉద్యోగాలు స్థానికులు ఇవ్వాలని విజ్ఞప్తి - 60.7 హెక్టార్లలో హార్బర్ పనులు**




నరసాపురం రూరల్ ..వేముల దేవి.. ప్రభాతవార్త : మండలంలోని వేములదీవి వెస్ట్ వేముల దీవి ఈస్ట్ బియ్యపు తిప్ప ప్రజలతో సబ్ కలెక్టర్ సూర్య తేజ తాసిల్దార్ ఎస్ ఎం ఫాజిల్ హార్బర్ నిర్మాణ పనులు నిమిత్తం పర్యావరణ ప్రజా సేకరణ సేకరించారు. గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి సబ్ కలెక్టర్ సూర్య తేజ హార్బర్ యొక్క ప్రయోజనాలను ఈ ప్రాంతానికి జరిగే అభివృద్ధిని మత్స్యకారులకు వనగుడే సౌకర్యాలను తద్వారా జరిగే మత్స్య సంపద లభించే అంతర్జాతీయ నిధిని వివరించారు. కోట్లాది రూపాయలతో నిర్మించే హార్బర్ వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం యొక్క రూపురేఖలు మారుతాయని తీర ప్రాంతం ఎంతో ముందడుగు సాదిస్తుందని అన్నారు. హార్బర్ నిర్మాణం పట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల ప్రజలు అంగీకారం తెలిపారు ముఖ్యంగా హార్బర్ లో మత్స్యకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని మరియు రోడ్లు వైద్యం ప్రజలకు అందేలా చూడాలని కోరారు మత్స్యకారుల అభివృద్ధి అలాగే గ్రామాభివృద్ధి చేయాలని ప్రజలంతా కూడా ముక్తకంఠంతో సబ్ కలెక్టర్ సూర్య తేజకు వివరించారు అన్ని విషయాలు సానుకూలంగా విన్న సబ్ కలెక్టర్ సూర్య తేజ ప్రజల అభిప్రాయాలను పై అధికారులకు పంపుతామని ప్రజల కోరికలను నెరవేరేలా కృషి చేస్తానని సూర్యతేజ అన్నారు. వివిధ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు .ప్రజా సేకరణ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాజీ ఆప్కాబ్చైర్మన్ అంద్రాజు చల్లారావు జే సి ఎస్ మండల అధ్యక్షులు తిరుమని కృష్ణంరాజు వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు మండల అధ్యక్షుడు దొంగ మురళి మండల యువ నాయకుడు తిరుమని నాగరాజు ఆత్మ కమిటీ అధ్యక్షులు కదలి రాంబాబు మరియు మూడు గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 18వ తేదీన ఉమ్మడి పశ్చిమ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

**ప్రభాతవార్త-ఏలూరు :**జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఈ నెల 18వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా కుటుంబ వివాదాల కేసులు, వినియోగదారుల కేసులు మరియు ఐపిఈ వివాదాలను పరిష్కరించడం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వస్తున్నట్లుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి తెలిపారు.శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవ సదనంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో అన్ని రకాల కుటుంబ వివాదాలను పరిష్కరించడం జరుగుతుందని అలాగే ఏలూరు, నరసాపురంలో ఉన్న వినియోగదారుల ఫొరం సంబంధించిన కేసులను రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ రోజు వరకు జిల్లా వ్యాప్తంగా 371 కుటుంబ విధా కేసులను రాజీయోగ్యమైనవిగా గుర్తించడం జరిగిందని ఇవే కాక మిగిలిన కేసుల్లో కూడా ఇరు పార్టీలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను కానీ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మండల లీగల్ సర్వీసెస్ కమిటీలను కానీ సంప్రదించి రాజీ చేసుకోవచ్చని సూచించారు.




## ఉద్యాన విశ్వ విద్యాలయంలో కొనసాగుతున్న అంతర్జాతీయ శిక్షణ

తాడేపల్లిగూడెం,మార్చి10,ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలో గల డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయంలో జరుగుతున్న అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమం శుక్రవారం మూడో రోజు కొనసాగింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు, ఆ దేశానికి చెందిన మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గంటున్నారు. ఈ శిక్షణలో భాగంగా జపాన్ సాంప్రదాయ కళ ఇక్కబాన ని పరిచయం చేసారు. రకరకాల పువ్వులు, కొమ్మలు, రెమ్మలు, ఆకులు, మొగ్గలు తదితర వాటిని ఒక శాస్త్రీయ దృక్పథంలో, అందమైన పూల ఆకృతులు, బొకేలు, వివిధ పరిమాణాలలో పూల అలంకరణ చేయడం ఇక్క బాన కళ. ఈ పద్ధతులలో రూపొందించిన పూల ఆకృతి ఎక్కువ రోజులు వాడిపోకుండా, సహజత్వం ఉట్టిపడుతూ ఉంటాయి. దీంతో నేడు గృహాలలు, కార్పొరేట్ కార్యాలయాలలో, ఇంటీరియర్ డెకరేషన్, వివిధ పర్యాటక ప్రదేశాలలో జ్ఞాపికలు, ఖరీదైన వేడుకలలో అలంకరణ, బొకేలు వంటివి ఇక్క బాన విధానంలో పూల అలంకరణ చేయడం ఇప్పుడు ఎక్కువయింది. . ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రణాళిక ఉప కార్యదర్శి ఫిరోజ్ అల్ మామూన్, అధ్యాపక శాస్త్రవేత్తలు డాక్టర్ టి.సుశీల, డాక్టర్ ఎ.వి.డి.దొరాజిరావు, డాక్టర్ సి. హెచ్.శర్వాణి, డాక్టర్ పి.ప్రణుతి, విద్యార్థులు పాల్గన్నారు.



# ఫొటోగ్రఫీలోనూ ముందంజ



వేలాదిమందిని స్మైల్ ప్లీజ్ అంటూ తన కెమెరాలో బంధించి క్లిక్‌మనిపించే ఈమె జీవితంలో పెను విషాదాలే ఎక్కువ. కెమెరా గురించి చాలామందికి అవగాహనలేని కాలంలోనే ఈమె కెమెరా చేత పట్టి పిల్లలను చదివించారు. కష్టాలెన్నెదురైనా ధైర్యంగా నిలబడి, మూడు దశాబ్దాలుగా ఫొటో స్టూడియో నిర్వహిస్తున్న నవనీతం స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం..

మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చారు నవనీతం. నర్సింగ్ చదివి సేవలందించాలని ఆమె కల. కుటుంబనేపథ్యంతో తన కల నెరవేరలేదు. రైల్వే పరీక్షల్లో ర్యాంకు సాధించినా సంప్రదాయమంటూ ఇంట్లోవాళ్లు బయటికి అడుగువేయనివ్వ లేదు. తమిళనాడులోని పెరంబూర్‌కు చెందిన నవనీతానికి పెళ్లై ఇద్దరు మగపిల్లలు, కూతురు పుట్టారు. భర్త సంపాదనకు తోడుగా నిలవాలని అనుకునేవారీమె. అంతలోనే అనారోగ్యంతో భర్త చనిపోయాడు. దాంతో ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. ముగ్గురు పిల్లలు చదువు కళ్ల ముందు కనిపించేది. దాంతో సోదరుడివద్ద ఫొటోస్టూడియోలో శిక్షణ తీసుకోవడం ప్రారంభించారీమె. సందేహాలను పెద్ద కొడుకువద్ద అడిగి తెలుసుకునేవారు. ఫొటోలు తీయడం, డెవలప్ చేయడం నేర్చుకొని, పెరంబూరులో 1991లో రెయిన్‌బో స్టూడియో ప్రారంభించారు. అప్పటికి పెద్దోడు డిగ్రీ రెండో ఏడాది చదువుతూ, వివాహాది శుభకార్యాలను షూట్ చేసి వచ్చే వాడు. అయితే అనుకోని సంఘటన ఆమె జీవితంలో మరోసారి పెను విషాదాన్ని నింపింది. స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన కొడుకు ఓ నదిలో ప్రమాదవశాత్తూ మునిగి ప్రాణాలు కోల్పోయాడు. భర్త చనిపోయిన కొన్నాళ్లకే పెద్ద కొడుకు మరణం ఆమెను కుంగదీసింది. కొడుకు సాయం లేకపోయేసరికి ఇంటి అద్దె కట్టడానికీ ఇబ్బందులు మొదలయ్యాయి. ఎలాగైనా కష్టాలను దాటి, మిగతా ఇద్దరినైనా చదివించాలనే లక్ష్యం ఆమెను తిరిగి స్టూడియో కొనసాగించేలా చేసింది.

**సాంకేతికత నేర్చుకొని....** టెక్నాలజీ కొత్త పోకడలనూ ఎప్పటికప్పుడూ అందిపుచ్చుకుంటున్నారు నవనీతం. ' నా చిన్నకొడుకు కొత్తగా వచ్చే టెక్నిక్స్‌ను నేర్పాడు. ఎప్పటికప్పుడు నన్ను నేను అప్‌డేట్ చేసుకొంటూ. గతంలో రోల్ కెమెరాలో ఫొటోలు తీసినప్పుడు మొదట కడిగి ఆ తర్వాత ప్రింట్ తీయాలి. ఇప్పుడు డిజిటల్ కెమెరాతో తీసే ఫొటో ప్రింట్ చేసేముందు ఎడిట్ చేయాలి. కొత్తగా పెళ్లైనవారు వస్తే కొత్త కొత్త ఐడియాలతో ఫొటోలు తీస్తుంటా. అవి వారికి చాలా నచ్చుతాయి. 32 ఏళ్లుగా ఫొటోగ్రాఫర్‌గా ఉంటూ చెన్నైలోనే ద ఓల్డెస్ట్ కెమెరా వుమెన్‌గా పేరు తెచ్చుకున్నా. నా వయసువారందరూ గుడి, గోపురం అంటూ పర్యటిస్తుంటారు. తెలిసినవారు కొందరు నన్ను దీంట్లోంచి బయటకు రావొచ్చు కదా అంటారు. ఈ స్టూడియో నాకు ఆలయంలాంటిది. ఉదయం 9.30కు తెరిస్తే రాత్రి 10 గంటల వరకు పని చేస్తుంటా. అత్యవసరానికి ఫొటో కావాలంటే రెయిన్‌బో స్టూడియో నిత్య తెరిచే ఉంటుందనే నమ్మకం విని యోగదారులకుంటుంది. అలా అందరూ ప్రశంసిస్తుంటే సంతోషం అనిపిస్తుంది. నావద్ద ఫొటోలు తీసుకున్నవారు పెళ్లైన తర్వాత, పిల్లలతో కలిసి మా స్టూడియోకు వస్తుంటారు. అలా దక్షిణ భారతదేశంలోని కేరళ, బెంగళూరు వంటి పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చినప్పుడల్లా నావద్ద కొచ్చి ఫొటోలు తీయించు కుంటారు. ఇప్పటివరకు వేలాదిమందిని ఫొటోలు తీశా. కొత్తగా వచ్చినవారు స్టూడియోలో నన్ను చూసి మీరు ఫొటో తీయగలరా అని అనుమానంగా అడుగుతారు. తీసిన తర్వాత ఫొటో చూసి ప్రశంసించి మరీ వెళతారు' అని అంటున్న 66 ఏళ్ల నవనీతం నేటి తరానికి, 'కష్టాలెన్నెదురైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకొనే వరకు వెనకడుగేయొద్దు. ధైర్యంగా ముందడుగు వేయాల'ని సలహానిస్తారు. యువతతో పోటీ పడుతోన్న నవనీతం కథ అందరికీ స్ఫూర్తిదాయకం కదూ..



# బాధ్యతలను పంచేద్దాం ..

**ఇంటి పనులంటూ ఉదయం లేచిన దగ్గర్నుంచీ సతమతమైపోతాం. ఆఫీసుకెళ్లే సమయానికి అందరికీ అన్నీ సమకూర్చాలంటే ఎంత హడావుడి. కొంత ముందస్తు సన్నద్ధత చేసుకోండిలా.. మీ పనికి సులువే..**



**ప్రణాళిక వేసుకుందాం..** ఉదయాన్నే చేయాల్సిన వంట, ఇంటి పనుల గురించి ముందు రోజే ఓ ప్రణాళిక సిద్ధం చేసు కుంటే సరి. రోజూ చేయాల్సిన వాటిని, తరచూ మర్చిపోయే వాటిని ఓ పుస్తకంలో రాసి పెట్టుకుంటే మరీ మంచిది. సమయానికి చేయాల్సిన పనులు మర్చిపోకుండా ఉంటాం. రోజూ చేసే పనులతో విసుగు అని పించినప్పుడు నచ్చిన పాటలు పెట్టుకొని పనిని ఆస్వాదిస్తూ చేయండి పనీ అయిపోతుంది. రోజంతా ఉల్లాసంగా కూడా ఉంటుంది.

**ముందురోజూ రాత్రే..** ఉదయాన్నే హడావుడిగా కూరగాయలు తరగటం వల్ల ఎన్ని సార్లు చేతులు కట్ చేసుకుంటాం? పనీ ఆలస్యమవుతుంది. అలాకాకుండా కూరగాయల్ని ముందు రోజు రాత్రే తరిగి మూత బిగుతుగా ఉన్న డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో పెట్టండి. సెలవు రోజుల్లో వారానికి సరిపడా టిఫిన్‌కి పిండి రుబ్బి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే మిగిలిన రోజుల్లో కంగారు ఉండదు. రోజూ వేసే ఇడ్లీ, దోశ బోర్ అనిపించినా రాగి లేదా గోధుమపిండిలో కాస్త పెరుగు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి క్యారెట్ తరుగు వేసి దోశలు వేస్తే పనీ తేలిక అవుతుంది. పిల్లలూ ఇష్టంగా తింటారు. రాగి పిండితో ఇడ్లీ వేయడం తేలిక, ఆరోగ్యానికి కూడా మంచిది. ఆఫీసుకి వెళ్లేముందు హ్యాండ్‌బ్యాగు సర్దుతూ కూర్చుంటే సమయం వృథా అవుతుంది. ముందు రోజు రాత్రే కావల్సినవన్నీ బ్యాగులో సరుకోవడం, ఉయానికి కావల్సిన దుస్తులూ పక్కన పెట్టుకోవడం చేస్తే కంగారుండదు.

**పంచేద్దాం...** అన్ని పనులూ మన నెత్తిన వేసుకోవటం వల్లే హడావుడి, శారీరక శ్రమ కూడా. ఇంట్లో మిగిలిన వారు చేయగలిగిన పనులు.. ఉతికిన దుస్తులు ఆరబెట్టడం, మడత పెట్టడం, మొక్కలకి నీళ్ల పోయటం లాంటి చిన్న చిన్న పనులు కుటుంబ సభ్యులకు చెప్పండి. పని సులువవుతుంది. పిల్లలకైతే ఇంటిని అందంగా తీర్చిదిద్దేందుకు కొన్ని సలహాలు ఇచ్చి దగ్గరుండి వారితో చేయించే ప్రయత్నం చేసి చూడండి. ఉదాహరణకు ఫ్లవర్‌వాజుల్లో పూలు మార్చడం లాంటివి.

వారి లంచ్ బాక్సులు, వాటర్ బాటిల్స్ వారితోనే సర్దించండి. ఉత్సాహంగా చేస్తారు. అదనంగా కుటుంబంతో అనుబంధం కూడా పెరుగుతుంది. ❑

# వెన్నంటే కళ.. హైనెక్ బ్లౌజ్ డిజైన్స్

ఇంట్లో నిత్యం మన కళ్ల ముందు కనిపించే వస్తువులను పెయింటింగ్ రూపంలో చూసే ఉంటారు. అదే ఎంబ్రాయిడరీ వర్క్‌తో ఎలా ఉంటాయో ఈ బ్లౌజ్ డిజైన్స్ చూస్తే తెలిసిపోతుంది. క్యాలెండర్, కుట్టుమిషన్, రేడియో, కుండల దొంతర.. ఇలా మన కళ్ల ముందు కనిపించే వస్తువులనే కుట్టుపనితో అందమైన డిజైన్లుగా రూపుకట్టవచ్చు చీర కట్టుకు ప్రత్యేక కళ తీసుకురావచ్చు.


















## చెలి చిట్కా

చెత్తబుట్టలో బ్యాక్టీరియా చేరి దుర్వాసన రాకుండా ఉండా లంటే బుట్ట అడుగు భాగం లో కొంచెం బొరాక్స్ పొడి వేయాలి. ❑

## ఆరోగ్య భాగ్యం

# ఎడిహెచ్‌డి లేదా ఎడిడి



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

దీన్నే సచేతన ఏకగ్రతా లోపం అంటారు. ఇది పిల్లల్లో కన్పించే న్యూరో డెవలప్‌మెంటల్ డిస్ ఆర్డర్ అని చెప్పవచ్చు. ఇది పిల్లల్లో 3-7 సంవత్సరాల మధ్య కన్పించి యుక్తవయస్సు వరకు, ఒక్కోసారి పెద్దయ్యే వరకు కన్పిస్తుంది. ప్రతి పదిమందిలో ఒక్కరికి కన్పిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 11% మంది పిల్లల్లో, యుఎన్‌లో 8.4% పిల్లల్లో, 2.4% పెద్దల్లో కన్పిస్తుంది. అబ్బాయిల్లో రెండు రెట్లు ఎక్కువగా కన్పిస్తుంది. మెదడు యొక్క సాధారణ అభివృద్ధిలో క్రమరహిత్యం కావడమే దీనికి కారణం దీనివల్ల పిల్లల్లో ఏకగ్రతాలోపం, నిలకడలేమి ఉంటుంది.

**కారణాలు :** చాలా కారణాలు దీనికి దోహదం చేస్తున్నాయి. జెనిటిక్ ప్రాబ్లమ్స్ ఉన్నప్పుడు, వంశంలో ఎవరికైనా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలో కలిగే ఇబ్బందులు, తల్లి గర్భిణీగా ఉన్నప్పుడు ఆల్కహాల్, సిగరెట్స్ త్రాగడం, డ్రగ్స్ వాడడం వల్ల పుట్టుబోయే పిల్లల్లో ఎడిహెచ్‌డి లక్షణాలు కన్పిస్తాయి. మెదడు దెబ్బతినడం, మెదడులోని ఫ్రాంటల్ లోబ్‌కు రక్త ప్రసరణ తక్కువ కావడం, నెలలు నిండకుండా పుట్టే పిల్లలు, బరువు తక్కువగా ఉండే పిల్లలు, మెదడులోని నార్‌ఎడ్రి నలిన్ వంటి న్యూరోట్రాన్స్‌మీటర్స్‌లో మార్పులు రావడం, కాన్పు కష్టం, కావడం, గర్భిణీల్లో అధిక రక్తపోటు, డయాబెటిస్ వంటి వ్యాధులున్నప్పుడు మెదడుకు గాయాలుకావడం ఎడిహెచ్‌డి కల్గడానికి గల కారణాలపై ఇప్పటికి పరిశోధనలు జరుగుతున్నాయి. వ్యాధి తీవ్రతను, లక్షణాల్ని బట్టి మైల్డ్, మెండరేట్ సివియర్ అని 3 రకాలుగా విభజించవచ్చు. హైపర్ ఆక్టివిటీ రెండు సంవత్సరాల లోపు పిల్లల్లో సహజం, అదే 4-5 సంవత్సరాల వయస్సు పిల్లల్లో అయితగే కొంత అసహజం, పిల్లల్లో ఏకగ్రతా లోపం 'అటెన్షన్ డిఫిసిట్ ) నిలకడలేమి (హైపర్ ఆక్టివిటీ) దుడుకు స్వభావం (ఇంపల్సిలిటీ) అని 3 రకాలుగా విభజించి వ్యాధిలక్షణాల్ని గుర్తించడమైనది.

**రకాలు :** ఏకగ్రతా లోపం : ఏ పని యందు ఆటపాటల యందు శ్రద్ధ ఉండదు. వీరు చేసే పనిలో తప్పులు కన్పిస్తాయి. ఓపిక ఉండదు. ఏ పని చేసినా సగమే చేస్తారు. స్కూల్‌కి సరిగా పోరు, హోంవర్క్ చేయరు. ఏకాగ్రత కోల్పోతారు.

**నిలకడ లేమి:** కుదురుగా ఒకచోట కూర్చోలేరు. నిలబడలేరు. ఎప్పుడూ హడావిడిగా ఉంటారు. మౌనంగా ఉండరు. అసహజంగా, అసహనంగా ఉంటారు.

**దుడుకు స్వభావం :** ఆగలేకపోవడం, పనుల్లో తొందర, తనకు సంబంధం లేని, విషయాల్లో తలదూర్చడం అల్లరి, చదువులో వెనుకబడి ఉండడం వంటివి ఉంటాయి. 20-25% మంది పిల్లల్లో మాత్రమే పెద్దవారైన తర్వాత కూడా ఇది కొనసాగితే దాన్ని ఆడల్ట్ ఎడిహెచ్‌డి అంటారు. ❑



# అటుకులు, ఎగ్ పోహా



**కావాల్సినవి..**

గుడ్లు -2, అటుకులు-1 కప్పు (ముందుగా నీళ్లలో కిడిగి, తొట్టె లో వేసుకుని వడకట్టు కోవాలి) నూనె-సరిపడా, కరివేపాకు రెమ్మలు-2, ఉల్లిపాయ ముక్కలు, టొమాటో ముక్కలు, క్యాప్సికమ్ ముక్కలు 1 టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు-మిరియాల పొడి-కొద్దికొద్దిగా ఉప్పు -తగినంత , కొత్తిమీర తరుగు -గార్నిష్ కోసం

**ఎగ్ పోహా తయారీ విధానం ...**

ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని కళాయిలో 2 లేదా 3 టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని వేడి చేసుకోవాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు వేసుకుని బాగా వేగిన తర్వాత టొమాటో ముక్కలు, క్యాప్సికం ముక్కలు వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. అవన్నీ బాగా వేగిన తర్వాత.. కళాయి మధ్యలో ఖాళీ చేసిగుడ్లు పగలగొట్టి వేసుకుని.. పసుపు సొనను బాగా కలపాలి. ఆమ్లెట్‌లా 2 నిమిషాలు చిన్న మంట మీద ఉడికించి.. తర్వాత గరిటెతో అటూ ఇటూ కదిలిస్తూ.. ఇప్పుడు క్యాప్సికం మిశ్రమంతో కలిపి వేయించాలి. అనంతరం కారం, పసుపు, మిరియాల పొడి వేసుకుని తిప్పాలి. తర్వాత అటుకుల్ని వేసుకుని మరోసారి తిప్పి కొత్తిమీర, సరిపడా ఉప్పు వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. ఆ కళాయిపై మూతపెట్టి 5 నిమిషాల పాటు చిన్న మట మీద ఉడికిం చాలి. అనంతరం వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకుంటే సరిపో తుంది. ❑

# స్వామివారి మేల్కొలుపు

సుప్రభాత సేవను విశ్వరూప సేవ అని కూడా అంటారు. తెల్లవారు జామున సుప్రభాత సేవ జరగడానికి ముందు గొల్ల మిరాశిదారుడు వెళ్లి అర్చకులను, జీయంగార్లను దివిటీల వెలుగులో ఆలయం వద్దకు తీసుకురావడం సంప్రదాయం. అదే సమయంలో ఆలయ అధికారులు కూడా వస్తారు. ఆలయ అధికారులు, భద్రతా సిబ్బంది వారి స్థానాలలో చేరిన తరువాత భక్తులను ఆలయంలోకి అనుమతిస్తారు. అదే సమయంలో వేదపండితులు, అర్చకులు, జీయంగార్లు, అన్నమయ్య వారసులు బంగారు వాకిలి వద్దకు చేరుకుంటారు. అందరి సమక్షంలో గొల్ల మిరాశిదారుడు రాత్రి వేసిన సీళ్లను తొలగించి, తాళాలతో ఆలయం తలుపులు తీసి అర్చకులు, జీయంగార్లను తీసుకుని ఆలయంలోపలికి వెళ్తారు. పూర్వకాలంలో భక్తులను కూడా లోపలకి అనుమతించేవారట. అన్నమయ్య వంశస్థులు పాటలు పాడుతూ వుంటే భక్తులు నృత్యం చేసేవారు. రుత్విజులు వేదం చదువుతూ వుంటే స్వామివారికి మేల్కొలుపు జరిపేవారట. అటు తరువాత ఈ సంప్రదాయంలో మార్పు వచ్చింది. బంగారు వాకిలి తలుపులు తీసి గొల్ల మిరాశిదారుడు అర్చకులు, జీయంగార్లను లోపలికి తీసుకువెళ్లాక తలుపులు వేసేస్తారు. బంగారు వాకిలి ముందు నుంచే వేదపండితులు సుప్రభాతం పఠిస్తే, అన్నమయ్య వంశీకుల గానం చేస్తారు. ఇలో సమయంలో లోపల అర్చకులు, జీయంగార్లు గర్భాలయంలో దీపాలు సరిచేసి, కొత్తగా దీపాలు వెలిగించి స్వామివారి దోమతెరను తొలగింఇ ఉయ్యాలపై పవళించిన స్వామివారిని మేల్కొలిపి భోగ శ్రీనిఆసమూర్తిని స్నపన మండపం నుంచి గర్భగృహంలోకి జీవస్థానానికి చేరుస్తారు. స్వామివారు పవళించిన పరుపు, మచాలను గొల్ల బయటకు తీసుకువచ్చి సబేరా గదికి తరలిస్తారు. స్వామివారికి ఆవు పాలు, వెన్న నైవేద్యంగా సమర్పించి కర్పూర హారతిని ఇవ్వడంతో బంగారు వాకిలి తలుపులు తెరుస్తారు. అప్పటికి సుప్రభాత పఠనం పూర్తవుతుంది. ఆ సమయంలో జరిగేవి రెండు సేవలు, ఒకటి మేలుకొలుపు సేవ అఇయతే రెండవది భక్తులకు స్వామివారి విశ్వరూప దర్శనం. ❑

ఆధ్యాత్మికం

# నీ కోసం. నువ్వు !

ప్రత్యేకమైన రోజుల్లో కొంతమంది ఒంటరిగా ఉన్న ఏవో ఆలోచిస్తూ ఉంటారు. మనసు లోని ప్రేమను వ్యక్తం చేయడం కదా! నా మీద నాకెంత ప్రేమ' అని ఆలోచించుకోండి. స్వీయ ప్రేమ వ్యక్తీకరించుకుంటూ.. కాస్త దృష్టి పెట్టేయండిలా..

- ఎవరికోసమో కాకపోయినా ఎన్నో సందర్భాల్లో అందంగా కనిపించాలని తెగ ప్రయత్నించేస్తుంటాం కదా! అదే చేయండి. కాకపోతే చర్మ సంరక్షణకి ప్రాధాన్యమివ్వాలి. రోజూలా హడావుడిగా కాకుండా కాస్త సమయం తీసుకొని మృదువుగా ముఖాన్ని శుభ్రం చేయండి. నచ్చిన దాంతో స్క్రబ్ చేసి, షీట్ మాస్క్ లేదంటే అందుబాటులో ఉన్న పండ్లతో మాస్క్ వేసేయండి. కడిగేశాక ప్రేమగా మాయిశ్చరైజర్ మసాజ్ చేస్తున్నట్టుగా రాయండి. అద్దంలో చూసుకుంటే మనసులో 'ఎంత అందంగా ఉన్నా' అనిపించిందా ఫర్లేదు.. వినిపించేలా బయటికి అనేసేయండి.
- చాక్లెట్లు ఇష్టమా? కొనుక్కోండి. బరువు, డైట్ అన్న ఆలోచనలు వచ్చేస్తాయేమో! డార్క్ చాక్లెట్. హెర్బల్ టీ, ఆరోగ్యకరమైన స్నాక్స్ వంటివి తెచ్చేసుకోండి. ఆరోగ్యం గురించి పట్టించుకోవడమూ ప్రేమను వ్యక్తం చేయడమే.
- మనసుకి ఎంతో నచ్చినవీ.. ఖర్చు ఎక్కువ అని భారంగా పక్కన పడేసిన సందర్భాలు బోలెడు కదూ! ఆ అసంతృప్తికి ఈసారికి చెక్ పెట్టేయండి. కావాలంటే నెలవారీ బడ్జెట్‌లో మిగతా వాటిని తగ్గించుకోవాలి. నచ్చింది దక్కిందన్న ఆనందంలో ఆ మాత్రం సర్దుకోలేమా ఏంటి.
- 'నాలో నాకు నచ్చినవి) అని ఓ మూడు అంశాలను కాగితం మీద పెట్టేయండి. వ్యక్తిత్వం, సృజనాత్మకత ఏదైనా కావొచ్చు. ఓటిచ్చేయండి. ఇటీవల మీకు మీరే శభాష్ అనిపించిన సంఘటనేదో గుర్తుచేసుకోండి. లేదూ సాధించాలి అనుకుంటున్న దాన్ని రాసేయండి. మీ బలం బయటపడుతుంది లేదూ లక్ష్యం ఏర్పడుతుంది.
- నచ్చింది చేసేయాలి అని నియమం పెట్టుకోండి. మంచి సినిమా, నచ్చిన పుస్తకం చదవడం, మెచ్చిన దుస్తులు వేసుకోవడం, స్నేహితులతో గడపడం.. ఏది చేయాలనిపిస్తే అది చేసేయండి. మనసు ఎంత ఉల్లాసంగా మారుతుందో! అయితే ఈ రోజుకే మాత్రం పరిమితం చేయొద్దు. ఇక నుంచీ ప్రతినెలా ఓ నియమంలా కొనసాగించాలి మరి.



# ముగిసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్



## 480 పరుగులకు ఆలౌట్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టుమ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఉస్మాన్ ఖవాజా 180 పరుగులతో చెలరేగాడు. కామెరూన్‌గ్రీన్ 114 పరుగులతో ఇద్దరూ సెంచరీలు బాదారు. భారత్ ఇక తన తొలి ఇన్నింగ్స్ ప్రారంభించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 480 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా రెండోరోజు ఆటముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 36 పరుగులుచేసింది క్రీజులో రోహిత్‌శర్మ 17, శుభమన్‌గిల్ 18 పరుగులతో ఉన్నారు. దీనితో ఆసీస్ కంటే 444 పరుగులు వెనకబడింది. మూడోరోజు పూర్తిగా బ్యాటింగ్‌చేస్తేనే భారత్‌కు ఎలాంటి ఇబ్బందిరాదు. ఆసీస్‌మాదిరిగా టీమిండియా బ్యాటర్లు రాణించాలి. ఉస్మాన్‌తోపాటు గ్రీన్‌కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీలు బాదారు. బ్యాటింగ్‌కు పిచ్ అనుకూలంగా మారడంతో ఆసీస్ బ్యాటర్లు చెలరేగారు. ఓవర్‌నైట్ స్కోరు 255/4తో కలిపి రెండోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లో ఒక్క వికెట్ కూడా ఇవ్వలేదు. ఈ క్రమంలోగ్రీన్‌కూడా టెస్టుల్లో తొలిసెంచరీని పూర్తిచేసాడు. ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు ఏకంగా 208 పరుగులుజోడించారు. రవిచంద్రన్ అశ్విన్ 91/6 విజృంభించి వికెట్లు తీసాడు. కామెరూన్ గ్రీన్‌తో పాటు విలియమ్ క్యారీకూడా వెనువెంటనే పెవిలియన్‌కు చేరాడు. తర్వాత వచ్చిన స్టార్క్ కాసేపు అడ్డుగా నిలిచినా అశ్విన్ దెబ్బకు క్రీజును వీడాడు. తొలి ఓవర్‌నుంచి ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించిన ఉస్మాన్ ఖవాజా ఎట్టకేలకు అక్షర్‌పటేల్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. డిఆర్ఎస్‌కువెళ్లిమరీ టీమిండియా ఫలితం రాబట్టింది. దీనితో 208 పరుగులకు ఎనిమిది వికెట్లను ఆసీస్‌కోల్పోయింది. మరో రెండు వికెట్లు తీసి ఆసీస్ జట్టును సత్వరమే ఆలౌట్‌చేద్దామని భావించిన భారత్‌కు టాడ్ మర్ఫీ 41, లయన్ 34 పరుగులతో అంతుబట్టనివిధంగా చెలరేగారు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 70 పరుగులుజోడించారు. అశ్విన్ బౌలింగ్‌లో మర్ఫీ వికెట్లముందు చిక్కాడు. చివరిలో లయన్‌కూడా అశ్విన్ బౌలింగ్‌లోనే విరాట్‌కోహ్లీ చేతికి క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లలో అశ్విన్ ఆరు, షమీ, జడేజా, అక్షర్ చెరో వికెట్‌తీసారు.




## ముంబయి ఇండియన్స్‌కు కొత్త జెర్సీ

**ముంబయి:** ఐపిఎల్ మాజీ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ వచ్చే ఐపిఎల్‌నుంచి కొత్త అవతారంలో దర్శనమిస్తున్నది. ఈ ఏడాది మరికొన్ని రోజుల్లో ఐపిఎల్ 2023 ప్రారంభం కానున్న తరుణంలో ఈక్యాష్‌రిచ్‌లీగ్ 16వ సీజన్‌కు ముందు ముంబై జట్టు తమ జెర్సీని మార్చేయాలని నిర్ణయించింది. అధికారిక ట్వీట్‌చేస్తూ తమ కొత్త జెర్సీ డిజైన్‌ను కూడా షేర్‌చేసింది. పాత బ్లూ, గోల్డ్ డిజైన్‌నుంచి మరీ డీవియేట్ కాకుండా ముంబయి ఫ్రాంఛైజీ కొత్తజెర్సీని డిజైన్‌చేసింది. జెర్సీపై డార్క్, లైట్‌బ్లూ కలయికపైగోల్డ్ కలర్‌గీతలు కనిపిస్తున్నాయి. కొత్త జెర్సీతో అయినా తమ అదృష్టం మారుతుందని ముంబయి భావిస్తోంది. గత ఏడాది ఆడిన 14 మ్యాచ్‌ల్లోనే ముంబయి ఇండియన్స్ కేవలం నాలుగు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. పాయింట్లపట్టికలో అట్టడుగు భాగాన నిలిచింది. ఇప్పటివరకూ ఐదు ఐపిఎల్ ట్రోఫీల్లో నెగ్గిన ముంబయి ఫ్రాంచైజీ ఈ సారి బలంగానే కనిపిస్తోంది. దానికితోడు రోహిత్, సూర్యకుమార్‌యాదవ్ తదితరులు మంచి ఫామ్‌లో ఉన్నారు. దీనితో తమ ఆరోట్రోఫీ ఖాయం అన్న ధీమాతో జట్టు ఉంది. జట్టులో పేసర్‌బుమ్రా ఈ ఏడాది ఐపిఎల్‌కు రాలేకపోతున్నాడు. వెన్నునొప్పికి శస్త్రచికిత్స చేసారు. ఆరునెలలపాటు ఆటకు దూరం అవుతున్న బుమ్రాతోపాటు రిచర్డ్సన్‌కూడా గాయంతో ఈసీజన్‌కు దూరం అయినట్లు ఆసీస్‌క్రికెట్‌బోర్డు తెలిపింది. కనీసం ఆరువారాలపాటు ఆటకు దూరంగా ఉంటాడని సమాచారం. తొలిమ్యాచ్‌లో ఆర్సీబీని ఢీకొట్టనున్న ముంబయి ఇండియన్స్ కొత్త జెర్సీతో హడావిడిచేయనున్నది.

## ఆసీస్ కెప్టెన్‌కు మాతృవియోగం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆతని తల్లి మరియా కమిన్స్ కన్నుమూసారు. భారత్‌లో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఓడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌ల తర్వాత మూడో టెస్టులో కమిన్స్ ఆడలేదు. తల్లికి అనారోగ్యంతో స్వదేశం వెళ్లాడు. ఆమెపరిస్థితి విషమించడంతో నాలుగోటెస్టుకు కూడా తిరిగి రాలేదు. ఈసమయంలోనే కమిన్స్ తల్లి మరణించింది. ఈక్రమంలోనే నాలుగో టెస్టు రెండోరోజున ఆసీస్ ఆటగాళ్లందరూ చేతికి నల్లటి ఆర్మ్‌బ్యాండ్ ధరించి ఆడతారని ఆసీస్ క్రికెట్‌బోర్డు వెల్లడించింది. మరియాకమిన్స్ మరణవార్త తెలిసి మేం చాలా బాధపడుతున్నాం. ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టుతరపున ప్యాట్‌కమిన్స్, ఆతని కుటుంబం, స్నేహితులకు మా సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించింది. బిసిసిఐ కూడా మరియా మరణవార్తపై స్పందించింది. భారత క్రికెట్ తరపున మరియా మరణంపై చాలా బాధపడుతున్నాం. ఈ కష్టకాలంలో ప్యాట్ ఆతని కుటుంబానికి మా సానుభూతి అని ట్వీట్‌చేసింది. కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో మరియా బాధపడుతున్నది. ఇటీవలి కాలంలో పరిస్థితి మరింత దిగజారడంతో ఆమె ఆసుపత్రి పాలయింది. ఈ క్రమంలోనే భారత్‌లోజరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీనుంచి అర్థాంతరంగా ప్యాట్‌కమిన్స్ స్వదేశానికి వెళ్లాడు. ఇపుడు నాకుటుంబంతో ఉండటమే ముఖ్యం అనుకుంటున్నా. అస్ట్రేలియా క్రికెట్‌బోర్డు, జట్టునుంచి నాకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు నాపరిస్థితిని అర్థంచేసుకున్నందుకు ధన్యవాదాలు అన్ని కొన్నిరోజులక్రితం ప్యాట్‌కమిన్స్ తెలిపాడు.

## క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆసీస్ స్టార్ ఓపెనర్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ షాన్ మార్ష్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్, అంతర్జాతీయ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై ఆతడు కేవలం టి20 క్రికెట్‌లో మాత్రమే కొనసాగనున్నాడు. 39 ఏళ్ల మార్ష్ 2001లో వెస్టన్ ఆస్ట్రేలియా తరపున ఫస్ట్‌క్లాస్ అరంగేట్రం చేసాడు. 2022లోప్రతిష్టాత్మక షెఫీల్డ్ ట్రోఫీని సారథిగా వెస్టన్ ఆస్ట్రేలియాకు మార్ష్ అందించాడు. లిస్ట్ ఎ కెరీర్‌లో 177 మ్యాచ్‌లు ఆడిన మార్ష్ 44.45 సగటుతో 7158 పరుగులుచేసాడు.

26 ఏళ్ల ఫస్ట్‌క్లాస్‌కెరీర్‌లో వెస్టన్ ఆసీస్‌కు ఎన్నో విజయాలను షాన్ అందించాడు. ఇక షాన్ అంతర్జాతీయ కెరీర్‌పరంగాచూస్తే ఆస్ట్రేలియా తరపున 38 టెస్టులు, 73 వన్డేలు,15టి20ల్లో పాల్గొన్నాడు. 2019లోనే టెస్టుక్రికెట్‌కు మార్ష్ గుడ్‌బై చెప్పాడు. టెస్టుల్లో ఆతడు 32.32 సగటుతో 2265 పరుగులు సాధించాడు. ఆతడి టెస్టు కెరీర్‌లో ఆరుసెంచరీలు పది అర్థశతకాలు ఉన్నాయి. అదేవిధంగా వన్డేల్లో 2773 పరుగులు, టి20ల్లో కేవలం 255 పరుగులు మాత్రమే మార్ష్‌చేసాడు. కాగా షాన్ మార్ష్‌సోదరుడు మిచెల్‌మార్ష్ ప్రస్తుత ఆస్ట్రేలియా జట్టులో కీలక సభ్యుడుగా కొనసాగుతున్నాడు.


## కొత్తజెర్సీతో గుజరాత్ టైటాన్స్




**అహ్మదాబాద్:** ఐపిఎల్ గత సీజన్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌కూడా ఈసారి కొత్త జెర్సీతో సిద్ధం అవుతోంది. తమ కొత్తజెర్సీని కూడా సోషల్‌మీడియాలో ప్రకటించింది. టీమిండియా స్టార్‌క్రికెటర్ హార్దిక్ పాండ్యా అద్భుత కెప్టెన్సీతో ఐపిఎల్ 2022లో గుజరాత్ అద్భుతంగా రాణించింది. ఫైనల్‌లో సంజూశాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్‌తో తలపడి ట్రోఫీ నెగ్గింది. అదేజోరులో ఈ ఏడాదికూడా సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త జెర్సీని విడుదలచేసింది. తమ పాత బ్లూజెర్సీకే చిన్నచిన్న మార్పులుమాత్రమే చేసి విడుదలచేసింది. మా జెర్సీలో స్టార్‌పెట్టుకున్నందుకు గర్వంగా ఉంది. అందరూ ప్రేమించే జెర్సీ మా గెలిచే స్వభావాన్ని ప్రతిబింబించేలా ఉందని ఈ జెర్సీ విడుదలను చూడండి అంటూ గుజరాత్ టైటాన్స్ ఒక విడియోను సోషల్‌మీడియాలో షేర్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో సూపర్‌గా రాణించిన గుజరాత్ వరుస విజయాలతో మొదటిగా నాకౌట్స్‌లోకి వచ్చింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. తర్వాత తొలి క్వాలిఫయర్‌లో రాజస్థాన్‌ను ఓడించి ఫైనల్‌చేసింది. ఫైనల్‌లో మరోసారి రాజస్థాన్‌తో తలపడింది. ఈ మ్యా చ్‌లోట్రోఫీ గెలిచి తమ తొలిసీజన్‌లోనే ట్రోఫీ నెగ్గి చరిత్రసృష్టించింది. ఈ సీజన్తర్వాత భారత జట్టులోకూడా హార్ధిక్ పాండ్యాకు కెప్టెన్‌గా గుర్తింపు లభించింది. ఈ క్రమంలోనే భారత జట్టులో రోహిత్ లేనపుడు టి20 కెప్టెన్‌గాకూడాకొనసాగాడు.

## 8యేళ్ల తర్వాత భారత్‌లో పెరిగిన బాండ్ల రాబడులు

**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రపంచవ్యాప్తంగా అదుపులోకి రాని ద్రవ్యోల్బణం కారణంగా దేశాలకు ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంగా సెంట్రల్ బ్యాంకులు చేపడుతున్న చర్యలు పూర్తిస్థాయిలో అనుకున్న ఫలితాలను ఇవ్వటం లేదు. ఇప్పటికే ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఆర్థిక మాంద్యం సుడిగుండంలో చిక్కుకున్నాయి. కొన్ని చిన్న దేశాలు కూడా ఇరుకున్నాయి. ప్రస్తుతం పరిస్థితులను చూస్తుంటే ఇండియా కూడా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. దీనికి సంబంధించిన సంకేతాలు మనకు అదే విషయాన్ని చెబుతున్నాయి. మే 2015 తర్వాత మొదటిసారిగా భారత్ బాండ్ ఈల్డ్ కర్వ ఇన్వర్ట్ కావడం ఇదే విషయాన్ని సూచిస్తోంది. 364 రోజుల ట్రెజరీ బిల్లు కటాఫ్ ఈల్డ్ క్లుప్తంగా బెంచ్‌మార్క్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువ పెరగడం ఇప్పుడు ఆర్థికవేత్తలను ఆందోళనలోకి నెడుతోంది.




ఇది ఆర్థిక మాంద్యం రావడానికి ముందు కనిపించే ఒక కీలక సంకేతం. మే 2015లో యేడాది కాల పరిమితి బాండ్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువగా ట్రేడ్ అయింది. తాజాగా ఆర్‌బిఐ 364 రోజుల నోట్లను 7.48 శాతం వడ్డీ రేటుకు విక్రయించింది. అయితే 10 సంవత్సరాల బెంచ్‌మార్క్ బాండ్ రాబడి 7.26 శాతంగా ఉంది. 2032 బాండ్ ఈల్డ్ గరిష్టంగా 7.4728 శాతానికి చేరి 7.4547 శాతం రేటు వద్ద ముగిసింది. అక్టోబరు 2018 నుంచి ఇది అత్యధిక రేటు కావడం మార్కెట్‌లో ఆందోళనలకు కారణంగా మారింది. తక్కువ కాలం బాండ్లపై వడ్డీ రాబటి దీర్ఘకాలిక బాండ్ల కంటే ఎక్కువగా ఉన్నట్లయితే దానిని బాండ్ ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ అని అన్నారు. ప్రస్తుతం హెచ్చరికలను చూస్తుంటే భారతదేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అని చాలా మంది సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే ట్రెజరీ బిల్లుల అమ్మకాలపై ఊహించిన దానికంటే ఎక్కువ కట్ ఆఫ్‌ల కారణంగా భారతదేశంలో ఇన్వెర్షన్ జరిగింది. ఇది బ్యాంకింగ్‌వ్యవస్థలో లిక్విడిటీ లోటు కారనంగా ప్రేరేపించబడిందని తెలుస్తోంది. లిక్విడిటీలో ఈ క్షీణత కారణంగా ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ ధోరణి మరికొంతకాలం కొనసాగే అవకాశం నిపుణుల అంచనా.

## హెచ్‌సిఎల్‌కి ప్రపంచ స్థాయి గుర్తింపు

**ముంబై, మార్చి 10:** దేశీయ టెక్ కంపెనీలు అభివృద్ధిలో దూసుకు పోతున్నాయి. అంతర్జాతీయ శ్రేణిలో సత్తా చాటుతున్నాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్‌లు అగ్ర సంస్థలుగా వెలుగొందుతుండగా, తాజాగా హెచ్‌సిఎల్ కూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినట్లు సిఇఒ విజయ కుమార్ వెల్లడించారు. క్లయింట్లు, వినియోగదారులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేందుకు తాము అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ, సామాజిక, పాలనలో బలమైన పనితీరు కనబరుస్తూ హెచ్‌సిఎల్ రికార్డు సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పరిశోధన, రేటింగ్ ఏజెన్సీలచే మంచి గుర్తింపు పొందింది. ఎక్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా ఈ మేరకు కంపెనీ ప్రకటించింది. కార్పొరేట్ సుస్థిరతను అమలు చేయడంలో సాధించిన గణనీయమైన పురోగతికి ఇది నిదర్శనమని పేర్కొంది. సాఫ్ట్‌వేర్, సేవల విభాగంలో హెచ్‌సిఎల్‌టెక్‌ని సిఎస్‌జి లీడర్‌గా ఎంఎస్‌సిఐ రేటింగ్ ఇచ్చింది. 8,500 కంపెనీలు పరిశ్రమ ఇఎస్‌సికి అనుగుణంగా ఉన్నాయా అని పరిశోధించి, రిస్క్‌లను బహిర్గతం చేసింది.




నష్టాల నిర్వహణ సామర్థ్యాన్ని అంచనా వేసింది. లీడర్, యావరేజ్, లాగార్డ్‌గా రేటింగ్‌లను విభజించింది. కాగా ఈ యేడాది ఎఎ రేటింగ్‌తో హెచ్‌సిఎల్ అగ్రగామి సంస్థగా గుర్తించబడింది. గతేడాది ఎతో పోలిస్తే గణనీయమైన వృద్ధి సాధించినట్లు వెల్లడించింది. హెచ్‌సిఎల్ టెక్‌ని ఇండస్ట్రీ మూవర్‌గా ఎస్‌అండ్‌పి గ్లోబల్ సస్టైనబిలిటీ ఇయర్‌బుక్ 2023 గుర్తించింది. స్థిరమైన వ్యాపార పద్ధతులను ప్రదర్శించిన ప్రముఖ కంపెనీల జాబితాను ఈ సంస్థ నివేదిస్తుంది. 2023 ఎడిషన్ కోసం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 61 పరిశ్రమల్లోని 7,800 సంస్థలను ఎస్‌అండ్‌పి విశ్లేషించింది. కఠినమైన కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌పై దాని రేటింగ్ ఆధారపడి ఉంటుంది.

## రికార్డులు సృష్టిస్తున్న వాల్‌మార్ట్

**న్యూఢిల్లీ, మార్చి 10:** అమెరికాకు చెందిన రిటైల్ వ్యాపార దిగ్గజం వాల్‌మార్ట్. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ సంస్థ తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌ను కొనుగోలు చేయడంతో భారీ విస్తరణ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది. అమెరికా బయట వాల్‌మార్ట్ అతిపెద్ద మార్కెట్‌గా చైనా ఉంది. అయితే ప్రస్తుతం దీనిని అధిగమించడానికి భారత్ సిద్ధంగా ఉందని వాల్‌మార్ట్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జాన్ డేవిడ్ రైనీ వెల్లడించారు. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే ఉత్తేజకర మైన అవకాశాలు దేశంలో పెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయని వెల్లడించారు. ఈ యేడాది చైనాను అధిగమించి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తుందని తాను నమ్మకంతో ఉన్నానని రైనీ వెల్లడించారు. ఇది భవిష్యత్తులో నిజంగా మంచి అవకాశమని ఆయన తెలిపారు.




రానున్న కాలంలో కంపెనీకి ఆదాయ వృద్ధి చాలా వరకు ఫ్లిప్‌కార్ట్ నుంచి వస్తుందని అన్నారు. ఫిబ్రవరిలో పోస్ట్-ఎర్నింగ్ కాల్‌లో ఎగ్జిక్యూటివ్ పేర్కొన్న తర్వాత రైనీ చేశారు. చైనా గతంలో వాల్‌మార్ట్‌కు అతిపెద్ద విదేశీ మార్కెట్‌గా ఉంది. కంపెనీ ఇక్కడ 365 రిటైల్ యూనిట్లను కలిగి ఉంది. అయితే బిసిజి-ఆర్ఎఐ నివేదిక ప్రకారం, భారతదేశ రిటైల్ పరిశ్రమ యేడాదికి 10శాతం చొప్పున వృద్ధి చెందుతోందని వెల్లడైంది. ఇది 2023 నాటికి ఏకంగా రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని వారు అంచనాలు వేశారు. కంపెనీ కేవలం భౌతిక స్టోర్లలో మాత్రమే కాకుండా ఆన్‌లైన్ స్టోర్‌లలో పురోగతి కనిపిస్తోంది. అయితే వాల్‌మార్ట్ నాల్గవ త్రైమాసికంలో నిర్వహణ ఆదాయం 72శాతం మేర తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోయింది.

## 18యేళ్ల తర్వాత ఐపిఓకు టాటా టెక్ !

### వాణిజ్యం

**ముంబై, మార్చి 10:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ టాటా టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. ఈ మేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. టాటా మోటార్స్ సహా మరో ఇద్దరు ఇన్వెస్టర్లు 23.6శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను పబ్లిక్ ఇష్యూకు తెచ్చిన టాటా గ్రూప్ 18 యేళ్ల తర్వాత మళ్లీ మరో సంస్థను ఐపిఒకు తీసుకొస్తోంది. ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కిందే జరగనుంది. టాటా మోటార్స్ 8,11,33,706 షేర్లు, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ 97,16,853 షేర్లు, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 48,58,425 షేర్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా ఎంత మొత్తం నిధులను సమీకరించాలనుకుంటున్నది మాత్రం తెలియరాలేదు. ఇటీవలి టాటా టెక్ బైబ్యాక్ ప్రకారం కంపెనీ విలువను రూ.16,080 కోట్లుగా అంచనా వేశారు. దాని ప్రకారం, తాజా ఐపిఒ పరిమాణం రూ.3,800 కోట్ల వరకు ఉండొచ్చునని సమాచారం. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్ ఒక ప్రొడక్ట్ ఇంజినీరింగ్, డిజిటల్





సేవల సంస్థ. సిఇఒ వారెన్ హ్యారిస్ నేతృత్వం వహిస్తున్న ఈ సంస్థలో 11వేల మంది పనిచేస్తున్నారు. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా గ్రూప్‌లోని ఇతర సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. టాటా టెక్నాలజీస్‌లో 2022 మార్చి 31 నాటికి టాటా మోటార్స్‌కు 72.48 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్‌లకు వరుసగా 8.96శాతం, 4.48శాతం చొప్పున వాటాలున్నాయి. టాటా మోటార్స్ ఫైనాన్స్, టాటా ఎంటర్‌ప్రైజెస్, ఓవర్సీస్, జెడ్రా కార్పొరేట్ సర్వీసెస్, ప్యాట్రిక్ రేమాన్ మెక్‌గోల్డ్‌రిక్ సంస్థలకు మిలిగిన వాటాలున్నాయి.

## భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టపోయాయి. ఉదయం భారీ నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. బ్యాంకింగ్, స్థిరాస్తి రంగాల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. మరోవైపు అధిక వెయిటేజీ ఉన్న హెచ్‌డిఎఫ్‌సి జంట షేర్లు, రిలయన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టపోవడమూ ప్రతికూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ చివరికి 671.15 పాయింట్లు నష్టపోయి 59,135.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 176.70 పాయింట్లు క్షీణించి 7,412.90 పాయింట్ల వద్ద ముగిసింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, టైటాన్, టెక్ మహీంద్రా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐబ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ గ్రూప్ షేర్లు శుక్రవారం మిశ్రమంగా ముగిసాయి. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ అప్పర్ సర్క్యూట్‌ని తాకాయి. అదానీ పవర్ 4.59 శాతం పెరిగాయి. ఎసిసి, అంబుజాసిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీవిల్మర్, ఎన్‌డిటివి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## రూ.10వేల నోట్లు ముద్రించి నిలిపివేసిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మార్చి 10:** మనం చిన్నప్పటి నుంచి ఐదుపైసల కాయిన్ నుంచి 10 రూపాయల కాయిన్ వరకు చూసే ఉంటాం. ఇక నోట్ల విషయానికి వస్తే, రూపాయి నోటు నుంచి రెండు వేల రూపాయల నోటు వరకు చూశాం. ఇప్పుడు అంతకన్నా పెద్ద నోటు అంటే 10వేల రూపాయల నోటు చూడబోతున్నాం. అయితే కొన్నేండ్ల క్రితం రూ.10వేల నోటుని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముద్రించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒకానొక సమయంలో ఈ నోటుని ముద్రించి మళ్లీ ఆపేసినట్లు తెలిసింది. అయినా రిజర్వ్ బ్యాంకు ఎందుకు ఆ నోటును ముద్రించింది, ఎందుకు రద్దు చేసింది, ఆ నోటు ఎప్పుడు ముద్రించారు అనే విషయాన్ని తెలుసుకుందాం. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1938 సంవత్సరంలో రూ.10వేల నోటను ముద్రించింది. ముద్రించిన ఎనిమిది సంవత్సరాలకే అంటే 1946 జనవరిలో డీమోనిటైజ్ చేశారు. మళ్లీ ఎనిమిది సంవత్సరాలకు అంటే 1954 సంవత్సరంలో రూ.10వేల నోట్లను ముద్రించడం ప్రారంభించింది. 24యేళ్ల పాటు చలామణిలో ఉన్న పదివేల రూపాయల నోట్లని చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు ముద్రించిన తర్వాత చిల్లర సమస్యలు, ఇతర ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిసి ప్రభుత్వం డీమెనిటైజ్ చేసి ముద్రణను నిలిపివేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. చాలా మంది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కేవలం రెండు వేల రూపాయల నోటు వరకు మాత్రమే ముద్రిస్తుందని అనుకుంటారు. కానీ 1934, సెక్షన్ 24 ప్రకారం, కేవలం రూ.2, 5, 10,20,50, 100, 200, 500, 2000, 10వేల నోట్లను ముద్రించవచ్చు. అయితే ముద్రించే హక్కు ఉంది కదా అని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విచ్చలవిడిగా నోట్లను ముద్రించదు. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో నిబంధనలను అనుసరిస్తూ కరెన్సీని ముద్రిస్తుంది.



అయితే కేంద్ర ప్రభుత్వం కూడా తుదినిర్ణయం తీసుకోవడానికి ముందు ఆర్‌బిఐతో చర్చిస్తుంది. ఆర్థిక లోటు, వృద్ధిరేటు, జిడిపి ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, ఆర్‌బిఐ ఎంత కరెన్సీ ముదించాలో నిర్ణయించుకుంటారు. ఎంత పెద్ద బ్యాంకు అయినా నోట్లు ముద్రించే విషయంలో తుది నిర్ణయం తీసుకునేది మాత్రం కేంద్ర ప్రభుత్వమే. ఇక కరెన్సీని ఎక్కువగా ముద్రిస్తే ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుంది. ద్రవ్యోల్బణం రేటు గణనీయంగా పెరుగుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.